సూర్య
నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర
ఆదివారం 02-02-2025 పేజీలు 12
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



# వాల్తేర్ డివిజన్‌కి 6 ఉత్తమ సమర్థత షీల్డ్‌లు

## 69వ రైల్వే వీక్‌లో పురస్కారాలు అందుకున్న డీఆర్ఎం మనోజ్ కుమార్ సాహూ




**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్**

తూర్పు కోస్తా రైల్వేలోని వాల్తేర్ డివిజన్ ఆరు ఉత్తమ సమర్థత షీల్డులను సొంతం చేసుకుంది. భువనేశ్వర్‌లోని రైల్వే ఆడిటోరియంలో శనివారం విశిష్ట రైలు సేవా పురస్కారాలను తూర్పు కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ ప్రతిభ చూపిన ఉద్యోగులను ఘనంగా మెడల్స్ అందించి సన్మానించారు. వాల్టెయిర్ డివిజన్‌లోని 16 మంది రైల్వే అధికారులు అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు విశిష్ట రైలు సేవా పురస్కారాన్ని అందుకున్నారు. జోనల్ స్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన 49 మంది రైల్వే ఉద్యోగులను సత్కరించడంతో పాటు వారి ప్రతిభ కనబరిచినందుకు జోన్‌లోని డివిజన్లు, స్టేషన్‌లలోని వివిధ విభాగాలకు ఉత్తమ సామర్థ్య షీల్డ్‌లను అందజేశారు. నిరంతర అంకితభావం కృషికి గుర్తింపుగా, 49 మంది రైల్వే ఉద్యోగులు ప్రతిష్టాత్మకమైన విశిష్ట్ రైల్ సేవా పురస్కార్-2024ను అందుకున్నారు. ఈ ప్రత్యేక అవార్డు సంస్థ లక్ష్యాలు, ఉన్నత లక్ష్యాలను చేరుకోవడంలో వారి అవిశ్రాంత ప్రయత్నాలను అభినందించారు. రైల్వేలోని వివిధ విభాగాల అత్యుత్తమ పనితీరు కోసం వాల్టెయిర్ డివిజన్ 6 బెస్ట్ ఎఫిషియెన్సీ షీల్డ్స్‌ను కైవసం చేసుకుంది. వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ మనోజ్ కుమార్ సాహూ వివిధ విభాగాల అధికారులతో కలిసి షీల్డ్‌లను అందుకున్నారు. సెంట్రల్ హాస్పిటల్ భువనేశ్వర్‌తో పాటు కమర్షియల్ బ్రాంచ్, సివిల్ ఇంజినీరింగ్ మిగతా 2లో

# ఏపీకి ఆరకొర కేటాయింపులు!

## పోలవరం, విశాఖ ఉక్కుకు ప్రాధాన్యత.. విశాఖ పోర్టుకు కూడా..

## వివిధ ప్రాజెక్టులకు కేటాయింపులు పెద్దగా జరగలేనట్లే!

## మధ్య తరగతి వర్గాలకు కాస్త ఊరట!

## బడ్జెట్‌పై పలువురు భిన్నాభిప్రాయాలు



**(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)**

పార్లమెంటులో రూ.50,65,345 కోట్లతో 2025-26 కేంద్ర బడ్జెట్‌ను శనివారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభలో ప్రసంగించిన మంత్రి పన్ను అనే పదాన్ని ఏకంగా 87 సార్లు పలికారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగంలో అత్యధిక సార్లు వినిపించిన పదం ఇదే! వేతన జీవులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బడ్జెట్ (2025) రానే వచ్చింది. ఏకంగా 12 లక్షల ఆదాయం ఉన్నా ఎటువంటి పన్నూ చెల్లించ నక్కర్లేదని ఆర్థిక మంత్రి నేటి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా మధ్యతరగతి వర్గాలకు భారీ ఊరట కల్పించారు. దీంతో, వేతన జీవులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 8వ బడ్జెట్. కాగా, ఏపీ విషయానికి వస్తే ఆరకొర కేటాయింపులే జరిగినట్టు తెలుస్తోంది. అత్యధిక కేటాయింపులు మాత్రం బీహార్‌కు కేటాయించినట్టు తెలుస్తోంది. ఈ బడ్జెట్ కేటాయింపులపై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు.

**పోలవరం, విశాఖ ఉక్కుకు కాస్త ప్రాధాన్యత**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 కేంద్ర బడ్జెట్ (2025-26)ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ పోర్టుకు నిధులు కేటాయించారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కేటాయింపుల వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు. పోలవరం నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు. రాష్ట్రంలోని ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.162 కోట్లు. రాష్ట్రంలో జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు రూ.186 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆపరేషన్‌కు మద్దతుగా రూ.375 కోట్లు, రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్టు రెండో దశకు రూ.242.50 కోట్లు కేటాయిస్తున్నట్టు బడ్జెట్‌లో కేంద్ర మంత్రి ప్రకటించారు.

# విశాఖలో రూ.178 కోట్ల క్రికెట్ బెట్టింగ్ లావాదేవీలు

## క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ప్రధాన అనుమానితుడు అరెస్టు

## - రూ. 45 లక్షలు ఫ్రీజ్...చాకచక్యంగా పట్టుకున్న విశాఖ సిటీ పోలీస్

## - బెట్టింగ్ నిర్వహిస్తున్న జూదగాళ్లను త్వరలోనే అరెస్టు చేస్తామన్న పోలీసులు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్**

ఆన్‌లైన్‌లో భారీ ఎత్తున క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని శనివారం పోలీసులు ప్రకటించారు. అరెస్టు అయిన వ్యక్తి నుంచి రూ. 45 లక్షలు ఫ్రీజ్ చేసినట్టు వెల్లడించారు. అలాగే ఆ వ్యక్తి బ్యాంకు ఖాతాలను పరిశీలించగా దాదాపు రూ.178 కోట్ల లావాదేవీలు చేసినట్టు గుర్తించారు. ఇంకా పలు బ్యాంకుల ఖాతాలకు చెందిన వివరాలు రావాల్సి వుందని పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీనికి సంబంధించి పోలీసులు ప్రకటించిన వివరాలు ఇలా ఉన్నాయి. క్రికెట్ బెట్టింగ్ ముఠా కార్యకలాపాలు వైజాగ్ సిటీలో నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో సిటీ టాస్క్ ఫోర్స్, సైబర్ మిగతా 2లో

# ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిలుపుదల

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్**

జిల్లాలో శాసన మండలి సభ్యుల ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) నిలుపుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఫిబ్రవరి 27వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఓట్ల లెక్కింపు కార్యక్రమం మార్చి, 3వ తేదీన జరుగుతుందని, ఎన్నికల ప్రక్రియ మార్చి 8వ తేదీన ముగుస్తుందన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. జిల్లాలో శాసన మండలి మిగతా 2లో

# అరకు చలి ఉత్సవాల్లో రెండో రోజు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**అరకులోయ, ఫిబ్రవరి1, మేజర్‌న్యూస్**

అరకు చలి ఉత్సవాలు రెండో రోజైన శనివా ఈరం ప్రధాన వేదిక వద్ద జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆశాంతం అలరించాయి. విజయనగరం చెక్క భజన బృందం, ఆరకు, చొంపి గిరిజనుల ధింసా నృత్యాలు, శ్రీకాకుళం తప్పెట గుడ్లు, పార్వతిపురం మన్యం జిల్లా కందికొట్ల ప్రదర్శిన, డుంబ్రిగుడ సాగరవలసకు చెందిన యువకుల అరకు బ్యాండ్,ప్రకాశం జిల్లా సుగాలి డ్యాన్స్,సూఫీ డ్యాన్స్, జబర్దస్త్ బృందం గెడ్డం నవీన్,హరిత, డా.రాజమౌళి స్వీట్లు వీక్షులను ఉర్రూతలూగించాయి.అనంతరం వందేమాతరం శ్రీనివాస్, సినీ గజల్ గేయాలను ఆలపించారు. ఈ సభావేదిక జిల్లా కలెక్టర్, పీఓ,జెసి క్యాట్ వాక్ చేస్తూ డ్యాన్స్ చేస్తూ అందరినీ ఆకర్షించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జెసి డా.ఎం.జే.అభిషేక్ గౌడ, రంప చోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ, పాడేరు ఐ టి డి ఎ పీ. ఓ వై.అభిషేక్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ దంపతులు, విశాఖ జిల్లా జడ్జి ఎం.గిరిధర్ దంపతులు, రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ ఆర్ ఐ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దంపతులు కార్యక్రమాలను వీక్షించారు.




# దేవస్థానం, పంచ గ్రామాల, రైతు భూ సమస్యల పరిష్కారానికి మార్గం

## దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




**విశాఖపట్నం ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్**

ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న దేవస్థానం, పంచ గ్రామాల, రైతు భూ సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్గం చూపించారని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం సీతంపేటలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ తన నియోజకవర్గంలో దేవస్థానానికి చెందిన రెండు ఎకరాల భూమి ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలకు అండగా ఉన్నాయని, రెండు లక్షల కోట్లు రాష్ట్రానికి మోడీ కేటాయించడం అభినందనీ యమన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయ గలుగుతున్నామని, ప్రతి పక్ష పార్టీకి చెందిన పేపరు ఛానల్ తనపై తప్పుడు కథనాలు రాస్తున్నాయని ఆయన మండిపడ్డారు. తనకు రాజకీయాలంటే అంత ఆసక్తి ఉండేది కాదని, ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవి వల్ల రాజకీయాల్లోకి రావడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. పదే పదే జగన్ పార్టీలోకి రమ్మని రాజకీయంగా ఆహ్వానించారని, వైసీపీ వలన తన రాజకీయ భవిష్యత్ అగమ్య గోచరంగా తయారైందని చెప్పారు. జనసేనతో రాజకీయ వైభవం వచ్చిందన్నారు. ఆరు స్థలాలను, 60 ఎకరాల భూమిని రాజకీయ లలోకి వచ్చిన తర్వాత అమ్ముకున్నానని తెలిపారు. తనపై ఆరోప ణలు నిరూపించండి నిజమైతే, లిక్కర్ కు తనకు సంబంధం ఎంటీ అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీ పేపర్ కు ఆనాడు కోట్ల రూపాయల యాడ్స్ ఇచ్చిన విషయం మర్చి పోయారా, అప్పుడు మంచి వాడని రాసిన విషయం మర్చిపోయారా అని నిలదీశారు. ఆస్తులు అమ్ముకుని ప్రస్తుతం తాను కేవలం సాగిస్తున్నానని, తప్పుడు వార్తలు రాయడానికి సిగ్గు ఉండాలన్నారు. చట్ట పరంగా తనపై వచ్చిన ఆరోపణలను ఎదుర్కొంటానని తెలిపారు. రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురు కావద్దని తెలిపారు. అదే విధంగా గాజువాక ఇనాం భూముల సమస్యలు కూడా పరిష్కరిస్తామని, కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు.

# రూ. లక్షల కోట్ల బడ్జెట్‌లో ఏపీకి గుండు సున్నా

## - అంకెల గారడీ బడ్జెట్ తప్పా ఏమీ లేదు - రాష్ట్ర ప్రజలను వంచనకు గురి చేస్తున్న బీజేపీ - కేంద్రాన్ని ప్రశ్నించడంలో విఫలమైన టీడీపీ జనసేన - రైల్వే స్టేషన్ వద్ద బడ్జెట్ పై సీపీఐ నిరసన




**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:**

పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 8వ సారి ప్రవేశపెట్టిన రూ. 50 లక్షల 65 వేల 345 కోట్లు రూపాయల బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరొకసారి గుండు సున్న పెట్టారని, ఇది కేవలం అంకెల గారడీ బడ్జెట్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు ఆరోపించారు. కేంద్రబడ్జెట్లో రాష్ట్రానికి, ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జరిగిన అన్యాయానికి నిరసనగా శనివారం సాయంత్రం విశాఖ రైల్వేస్టేషన్ ఎదురుగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకుడు పైడిరాజు మాట్లాడుతూ విశాఖ పర్యటనలో దేశ ప్రధాన మంత్రి అభ్యర్థిగా నరేంద్రమోదీ విశాఖ కేంద్రంగా దక్షణ కోస్తా రైల్వే జోన్ ప్రకటన చేశారని మిగతా 2లో

# 5న వైసీపీ ఫీజు పోరు

## పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి గుడివాడ, మేయర్ హరివెంకట కుమారి

**విశాఖపట్నం ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్**

ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజులు కూడా ప్రభుత్వం ఇవ్వలేని దయనీయమైన స్థితిలో ఉందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ శాసనసభ్యులు కర్ణం ధర్మశ్రీ, అన్నంరెడ్డి అదీపురాజ్ లతో కలిసి ఈనెల 5వ తేదీన నిర్వహించే ఫీజు పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, కనీసం చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజును కూడా చెల్లించడం లేదని అందుకు రాష్ట్ర వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పిలుపుమేరకు ఈనెల 5వ తేదీన ఫీజు పోరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిగతా 2లో



సూర్య www.suryaa.com


# వాల్తేర్ డివిజన్‌కి 6 ఉత్తమ సమర్థత షీల్డ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

డిపార్ట్‌మెంట్, సెక్యూరిటీ బ్రాంచ్, స్టోర్స్ డిపో, ట్రాక్ మెషిన్ డిపో మరియు వాల్టెయిర్ డివిజన్‌లోని మెడికల్ బ్రాంచ్ కోసం బెస్ట్ ఎఫిషియెన్సీ షీల్డ్‌లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కవితా ఫంక్వాల్, అడిషనల్ జనరల్ మేనేజర్ మోహెస్ కుమార్ బెహెరా, ఇతర ప్రిన్సిపల్ హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ , సీనియర్ అధికారులతో పాటు సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి.కె. మిశ్రా అతిథులకు స్వాగతం పలికి, అవార్డుల ప్రాముఖ్యతను తెలియజేసారు.

# 5న వైసీపీ ఫీజు పోరు

(మొదటి పేజీ తరువాయి)

శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకు కరణం ధర్మశ్రీ, మాజీ శాసన సభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, తైనాల విజయకుమార్, నియోజకవర్గ సమన్వయకర్తలు తిప్పల దేవన్ రెడ్డి, పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగం అధ్యక్షులు పేర్ల విజయ చందర్, జాన్ వెస్లీ, కార్పొరేట్లు బిపిన్ కుమార్, పి.వి.సురేష్, చెన్న జానికి రామ, జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు దొడ్డి కిరణ్, పెడాడ రమణి కుమారి, బోని శివ రామ కృష్ణ, శనపల రవింద్ర భరత్, పిలా ప్రేమ కిరణ్ జగదీష్, పులగమ కొండ రెడ్డి, కో ఆప్షన ఎం.డి షరీఫ్, పార్టీ ముఖ్య నాయుకులు ఉదా రవి, జహీర్ హమ్మాద్, మొల్లి అప్పారావు, ద్రోణంరాజు శ్రీ వత్సవ, అల్లంపల్లి రాజ బాబు, పి.వి నారాయణ, గణేష్ గౌడ్ , బయవరపు రాధా , మల్లేశ్వరి, దేవర కొండ మర్కడేయులు, జగపల్లి నరేష్ , రాము బంగారు భవాని శంకర్ , పులగమ శ్రీనివాస్ రెడ్డి, పులగమ సూర్యనారాయణ రెడ్డి, పితల వాసు తదితరలు పాల్గొన్నారు.

# రూ. లక్షల కోట్ల బడ్జెట్‌లో ఏపీకి గుండు సున్నా

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవలే జనవరి 8 న జోనల్ కార్యాలయం కోసం శంకుస్థాపన చేశారని, కానీ బడ్జెట్లో తగిన నిధులు కేటాయించలేదని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, విభజన సమయంలో చేసిన వాగ్దానాల అమలుకు నిధుల కేటాయింపు చేయకపోవడం మరోసారి రాష్ట్ర ప్రజానీకాన్ని వంచనకు గురిచేయడమేనని పేర్కొన్నారు. ఎన్ డి ఎ ప్రభుత్వంలో కూటమి భాగస్వామిగా ఉన్న టీడీపీ, జనసేన నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడంలో విఫలం అయ్యారని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని కనీసం ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని ప్రకటన గాని, సెయిల్ విలీనం ప్రకటన గాని చెయ్యలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సామాన్యులకు నష్టం చేస్తూ కార్పొరేట్ వర్గాలకు అనుకూల బడ్జెట్ అని అన్నారు. ఇది కేవలం త్వరలో బీహార్ శాసనసభ ఎన్నికలు జరుగురున్న దృశ్య వారికి ఊరట కలిగించే విదంగా ఉన్నది తప్పితే దేశంలో ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలుకు నష్టంగాను, కార్పొరేట్లకు ఉపయోగం చేసే విదంగా ఉన్న బడ్జెట్ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, ఎస్ కె రెహమాన్, పి చంద్రశేఖర్, ఎం మన్మధరావు, ఆర్ శ్రీనివాసరావు, నాయకులు జి కాసుల రెడ్డి, బి పుష్ప, కె రాధ, ఎ దేవుడమ్మ, ఎ ఆదినారాయణ తదితరులతో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు..

(మొదటి పేజీ తరువాయి)

సభ్యుల ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మండల కార్యాలయంలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) నిలుపుదల చేయడం జరిగిందని, దీనిని ప్రజలు గమనించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

# విశాఖలో రూ. 178 కోట్ల క్రికెట్ బెట్టింగ్ లావాదేవీలు

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ పోలీసులు సమిష్టిగా పెదవాల్తేరులోని డాక్టర్స్ కాలనీలో ఉన్న గాయత్రీ టవర్స్ వద్ద ఒక ఇంటిపై ఇటీవల దాడులు నిర్వహించారు. అక్కడ ఆన్లైన్ , ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఒక నిందితున్ని పట్టుకున్నారు. అతని వద్ద నుండి ఒక లాప్‌టాప్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నారు. వాటిని పరిశీలించి బెట్టింగ్ కోసం ఉపయోగిస్తున్న దాదాపు 80 బ్యాంకు ఎకౌంటులను గుర్తించారు. వాటిలో ఉన్నటువంటి సుమారు రూ. 45 లక్షలు ఫ్రీజ్ చేశారు. అందులో బ్యాంకు నుంచి సమాచారం అందుకున్న కొన్ని అకౌంట్లను పరిశీలించగా సుమారు 178 కోట్లు ట్రాన్సాక్షన్ జరిగినట్లు గుర్తించారు. కొన్ని అకౌంట్‌ల యొక్క సమాచారం రావలసి ఉంది. ఈ అక్కౌంట్స్లో చాలా వరకు అనుమానాస్పద అక్కౌంట్స్ ఉన్నట్టు గుర్తించారు. ఈ ముద్దాయి పలు ఫర్మ్స్ పేరు మీద అనేక బ్యాంకు కరెంటు అకౌంట్స్‌ను అతనికి తెలిసిన వ్యక్తిల పేర్ల మీద ఓపెన్ చేసి వాటిని బెట్టింగ్ నిమితం వాడుతువుంటాడని పోలీసులు గుర్తించారు. ఈ ముద్దాయి ద్వారా మరి కొంత మంది బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకీల సమాచారం వెలుగులోకి వచ్చింది, వారిని మరియు బెట్టింగ్ ఆడుతున్నటువంటి జూదగాలను ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీసులు ప్రకటించారు.

# రెండో రోజు ఉత్సాహంగా చలి పండుగ



అరకులోయ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:

అరకులోయలో చలి పేరిట నిర్వహిస్తున్న ఉత్సవాలు రెండో రోజు శనివారం ఉత్సాహంగా కొనసాగింది.అట్టహాసంగా శుక్రవారం ప్రారంభమైన అరకు చలి పండుగ కార్యకలాపాల్లో వేలాదిమంది పాల్గొంటున్నారు.ఊహించిన దానికంటే రెట్టింపుగా వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న ప్రజలతో ఉత్సవ్ వేదిక సందడిగా ఉంటోంది.వివిధ రాష్ట్రాల నుంచి అరకులోయకు వచ్చిన ఆదివాసులు, పర్యాటకులు,వ్యాపారులు, విద్యార్థులు పగలు ప్రకృతి అందాలను తిలకిస్తూ, రాత్రుళ్ళు గిరిజన కళాకారుల నృత్య ప్రదర్శనలు,సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బై పోతున్నారు.పద్మాపురం ఉద్యానవన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫ్లవర్ షో,ఉత్సవ్ వేదికలోని ఎగ్జిబిషన్, పలు రకాల వినోద భరితమైన కార్యక్రమాలు వీక్షకులను అల్లరిస్తున్నాయి.సినీ పరిశ్రమకు చెందిన కళాకారులతోపాటు ఆదివాసి కళాకారుల కార్యకలాపాలు చూపర్లను కట్టిపడేస్తున్నాయి. రెండో రోజు గిరిజన కళాకారుల నృత్య ప్రదర్శనలను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్, అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్,పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ కుటుంబ సభ్యులు, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తిలకించి ఆనందించారు.

# కూటమి ప్రభుత్వంలోనే పంచాయతీల అభివృద్ధి..

## - జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్




నరసన్నపేట ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :

అధికారం చేపట్టిన నాటి నుండి పంచాయతీ వ్యవస్థలో సమూల ప్రక్షాళన చేపట్టి, గ్రామ స్వరాజ్యాన్ని సాధించే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలోని పంచాయతీరాజ్ శాఖ, రూ. 104.25 కోట్ల వ్యయంతో కొత్తగా 417 గ్రామ పంచాయతీ కార్యాలయాలను, కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటుతో నిర్మాణం చేసేందుకు నిర్ణయం తీసుకుంది. వీటిలో 200 పంచాయతీలు ఇప్పటివరకు పంచాయతీ కార్యాలయాలు లేని షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారు. అలాగే పంచాయతీలలో వేగంగా గ్రామాల్లో సేవలు అందించేలా 1,422 నూతన కంప్యూటర్ల కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ. 46.137 కోట్ల నిధులు విడుదల చేసిన పంచాయతీరాజ్ శాఖ. మిగతా 60% నిధులు ప్రధాని నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గ్రామపంచాయతీల పరిపుష్టతకు కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల పట్ల నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# పంచాయతీ కార్యదర్శి కి ఉత్తమ సేవా పురస్కారం



సారవకోట, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:

సారవకోట మండలం బద్రి పంచాయితీ కార్యదర్శి జి మురళి సేవలను గుర్తించి ఐటిడిఏ సీతంపేట పిఓ యశ్వంత్ కుమార్ రెడ్డి చేతులమీదుగా గణతంత్ర దినోత్సవం దినమున ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు ఈ ఈ సందర్భంగా ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ ఈఓపిఆర్డి ప్రభాకర్ రావు తోటి పంచాయతీ కార్యదర్శులు స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేశారు చేసిన సేవలు గుర్తింపునిస్తాయన్నారు.

## రెల్లివలస పీహెచ్సీ ని ఆకస్మికంగా పరిశీలించిన

# డిఎం అండ్ హెచ్ ఓ



పూసపాటిరేగ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:

మండలంలోని రెల్లివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ ఓ రమణ కుమారి శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఐ ఎల్ ఆర్, డీప్ ఫ్రీజర్ వంటి శీతలీకరణ పరికరాలను పరిశీలించి వాటి వినియోగాన్ని వైద్యాధికారులు భాగ్యరేఖ, రాజ్ కుమార్ లను అడిగి తెలుసుకున్నారు. అతిసారం కేసులపై ఆరా తీశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను శత శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పీహెచ్సి వైద్య అధికారులకు దిశ నిర్దేశం చేశారు. తస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## చిన్నారులకు పౌష్టికాహారాన్ని

# క్రమం తప్పకుండా అందించాలి

### అగనంపూడి కె.ఎస్.ఎన్.రెడ్డి నగర్లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, ఫిబ్రవరి ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్

చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గాజువాక మండలం అగనంపూడి కె.ఎస్.ఎన్. రెడ్డి నగర్ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం ఉదయం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహార ప్యాకెట్లు, పాలు, గుడ్లను పరిశీలించారు. పిల్లల హాజరు శాతాన్ని, ఉద్యోగుల హాజరు పట్టీలను పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. క్రమం తప్పకుండా చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ అక్కడి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కుశల ప్రశ్నలు వేశారు. ఆయన వెంట స్థానిక జడ్పీ, ప్రశాంతినగర్ సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ప్రపంచ మూడో ఆర్థిక శక్తిగా భారత్

## - అవతరించేందుకు ఊతమిస్తోన్న కేంద్ర బడ్జెట్!

## - సిఐఐ ఏపీ శాఖ అధ్యక్షుడు మురళీ కృష్ణ




విశాఖపట్నం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్ :

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా భారత్ అవతరించేందుకు చాలా దోహదం చేస్తుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ) అభిప్రాయ పడింది. ఈ మేరకు శనివారం నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న సిఐఐ ఏపీ శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ వూన్న మురళీ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక పరిస్థితులను సమూలంగా మార్చి వేసి బాగా అభివృద్ధి చేయగల దన్నారు. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలపై ఆదాయపు పన్ను భారాన్ని గతంలో ఎప్పుడూ లేని విధంగా 12లక్షల రూపాయల వార్షిక ఆదాయం వరకు పన్ను మినహాయింపు నివ్వడం ఆహ్వానించదగ్గ పరిణామ మన్నారు. దీని వల్ల దేశంలో ఎక్కువగా ఉన్న మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో పాటుగా మార్కెట్లో నిధుల లభ్యత బాగా పెరుగుతుం దన్నారు. ఇది పారిశ్రామికీకరణకు అత్యంత అనుకూల మన్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే 36 రకాల ఖరీదయిన ప్రాణ రక్షక ఔషధాలపై పన్ను మినహాయింపు నివ్వడం అత్యంత మానవీయ నిర్ణయ మన్నారు. ఆరు రకాల ప్రధాన ఔషధాల మీద ట్యాక్స్ స్లాబ్స్ సవరించడం వల్ల చాలా మంది దీర్ఘకాల రోగుల వైద్య ఖర్చులపై గణనీయమైన తగ్గుదల ఉంటుం దన్నారు. ముఖ్యంగా దేశంలో ఆరోగ్య పరంగా వెనుక పడ్డ 100 జిల్లాలను గుర్తించి వారికి పౌష్టికాహారం సరఫరా చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించడం చాలా మంచిదన్నారు. 500 కోట్ల రూపాయల ఖర్చుతో వైద్య రంగంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి దేశంలోని నలుమూలలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను తీసుకు వెళ్తామని ప్రతిపాదించా రన్నారు. ఈ బడ్జెట్ వికషిత్ భారత్ లక్ష్యం దిశగా మంచి ముందడు గన్నారు. సీఐఐ ఏపీ శాఖ తాజా మాజీ ప్రెసిడెంట్ నీరజ్ సర్దా మాట్లాడుతూ ఈ బడ్జెట్లో మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్ (ఎంఎస్ఎంఈ) ల అభివృద్ధికి పలు సంస్కరణలు ప్రతిపాదించడం వల్ల వాటికి చాలా మేలు జరుగుతుం దన్నారు. స్టార్ట్ అప్ కంపెనీల పురోగతికి చేసిన ప్రతిపాదనలు వాటి అభివృద్ధికి ఇతోధికంగా దోహదం చేస్తాయన్నారు. మన దేశ జీడిపి పెరిగే విధంగా పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశ ర్యాంకింగ్ మెరుగు పరుస్తుం దన్నారు. ఆక్వా అండ్ ఫార్మా రంగాలకు పెద్ద పీట వేశారన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ స్టార్ట్ అప్ కంపెనీల ప్యానల్ మెంబర్ ఫణీంద్ర, సీఐఐ మెంబర్ శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ పథకాలన్నీ జూన్‌లోపే అమలవుతాయి..

## వికలాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్




విశాఖపట్నం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్ :

ప్రజలంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలన్నీ వచ్చే జూన్ మాసం నుంచీ అమలయ్యే అవకాశాలున్నాయని ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ అన్నారు. శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిర్మల్ హృదయ్ వికలాంగులు సంక్షేమ సంఘం 21వ వార్షికోత్సవం సంఘం వ్యవస్థాపక సభ్యుడు, కేంద్ర ఉపాధ్యక్షుడు తొత్తరమూడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ప్రభుత్వం మీ కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచిందని, వచ్చే జూన్ లోపు ఉచిత బస్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి అన్ని పథకాలు అమలవుతాయన్నారు. త్వరలోనే 5లక్షల ఉద్యోగాలు ఉత్తరాంధ్ర నిరుద్యోగులకే వస్తాయని అందుకు కూటమి ప్రభుత్వం సంప్రదింపులు చేస్తోందన్నారు. వికలాంగుల మనస్సు మాకు తెలుసునని వారి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. చెప్పిన వాగ్దానాలన్నీ త్వరలోనే అమలవుతాయని, అయితే ఈ కూటమి ప్రభుత్వంలో దోపిడీ మాత్రం కచ్చితంగా జరుగదని హామీనిస్తున్నానన్నారు. సభాధ్యక్షత వహించిన తొత్తరమూడి శ్రీనివాస్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమమే ధ్యేయంగా ఈ సంఘం 20 ఏళ్లు పని చేసిందని గుర్తు చేశారు. ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుంటూ ఈ సంఘం సంక్షేమాన్ని వికలాంగులకు అందించడం ఓ చరిత్రగా అభివర్ణించారు. పెద్దలు ఎంతో మంది ఈ సంఘ అభివృద్ధికి కృషి చేశారని, భవిష్యత్తులోనూ ఈ సంఘం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ విప్లవాత్మకమైన సంక్షేమ ఫలాలు వికలాంగులకు చేరువ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖలో వికలాంగులు ఎం టెక్, ఎంబీఏ పూర్తి చేసిన వారు చాలా మంది వున్నారని అలాంటి వారికి ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఇళ్ళు అందరికీ లేవని...ప్రభుత్వ గృహాల్లో కింది ఇళ్లను కేటాయించాలని అభ్యర్థించారు. టీడీపీ విశాఖ జనరల్ సెక్రటరీ అబ్దుల్ మన్నన్ మాట్లాడుతూ వికలాంగుల అందరినే ఓ చోట చేర్చడం తొత్తరమూడికే చెల్లిందన్నారు. వారి కోసం వైద్య, నేత్ర, దంత వైద్య శిబిరాలను ఒకే చోట నిర్వహించడం, వికలాంగులు రక్తదానం చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. జనసేన జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ భీసెట్టి వసంత లక్ష్మీ మాట్లాడుతూ వికలాంగులు వేసే ప్రతి అడుగులో తాము కూడా చేయూత అందిస్తామన్నారు. జీకే ఫౌండేషన్ అధినేత గోపి కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కట్టుబడి పనిచేశామని, ఈ సంఘం 21వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పీ ఎస్ జిల్లా అధ్యక్షులు అంజూరి దీపక్, నిర్మల హృదయ్ వికలాంగుల సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక సభ్యుడు మారెడుపూడి రమేష్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అక్కిరెడ్డి అప్పారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. పైడిశెట్టి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సాలాపు మల్లీశ్వరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తుల డేవిడ్ రాజు, ముఖ్య సలహాదారు మల్లిపూడి సత్యన్నారాయణ, జేపీ సింగ్, కడితి సాధూరావు, అంజూరి దీపక్, సవరపు జయకుమార్, వందే భారత్ బ్లడ్ బ్యాంక్ అధినేత వినోద్ బాలు, మంగళగిరి హెూసన్నా, వరహాలు తదితరులు పాల్గొని వికలాంగుల సేవలను కొనియాడారు.

# పగడ్బందీగా పింఛన్లు పంపిణీ చేయాలి: కలెక్టర్

అరకులోయ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:

జిల్లాలో పగడ్బందీగా పింఛన్లు పంపిణీ చేయాలని అధికారులను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు.అరకులోయ మండలం,పెదలబుడు మేజర్ పంచాయతీ,ఆర్.డుంబ్రిగుడ గ్రామంలో జిల్లా కలెక్టర్ స్వయంగా గిరిజన లబ్ధిదారులకు శనివారం పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వృద్ధులు, వితంతువులు,వికలాంగులకు ఇంటి వద్దనే పింఛన్లు అందజేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఒకటో తేదీ శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయం కల్లా 78% పింఛన్లు పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,23,361 మంది పింఛన్ల లబ్ధిదారులు ఉన్నారని,వీరికి ప్రభుత్వం పింఛన్ల కింద 51 కోట్ల 74 లక్షల2,500 విడుదల చేసిందని ఆయన వివరించారు.ఇప్పటివరకు లక్ష 15 వేల 342 మంది లబ్ధిదారులకు 48 కోట్ల 25 లక్షల 58వేల రూపాయలు పింఛన్ల కింద పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకుకుటుంబంలో పెద్దదిక్కుగా ఉండే భర్త చనిపోతే ఆ పింఛన్లను మృతుడి భార్యకు అందజేసి ఆదుకునే కార్యక్రమం చేపడుతున్నట్టు ఆయన చెప్పారు.కొన్ని కారణాల వల్ల పింఛన్లు అందుకోలేకపోయిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు మూడో నెలలో పింఛన్లు అందజేస్తామని, లబ్ధిదారులు ఈ విషయంపై చింతించాల్సిన అవసరం లేదని కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ద్రోణంరాజు సేవలు వెలకట్టలేనివి

**- 64వ జయంతి వేడుకల్లో నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి**



**మేజర్ న్యూస్:** రాజకీయ దురంధరుడు, మృదు స్వభావి, అజాతశత్రువు దివంగత నేత వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు సేవలు వెలకట్టలేనివని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. వన్ టౌన్ శ్రీ వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ లో జరిగిన ద్రోణం రాజు శ్రీనివాసరావు 84వ జయంతి కార్యక్రమంలో వాసుపల్లి పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. అలాగే కంటి వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ద్రోణం రాజు సత్యనారాయణ నివాసం ఒక రాజకీయ విశ్వవిద్యాలయం అని, ఆయన వారసుడిగా ద్రోణం రాజు శ్రీనివాస్ ఎన్నో పదవులు అధిరోహించి ప్రజలకు చేరువుగా విలువైన సేవలు అందించి వారి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తాను వేరే పార్టీలో ఉన్నప్పటికీ ఎప్పుడూ నవ్వుతూ పలకరించే వారన్నారు. రాజకీయాలకతీతంగా అందరితో కలిసి ఉండేవారన్నారు. ప్రస్తుతం ఆయన వారసుడిగా శ్రీ వాత్సవ్ వారసత్వ రాజకీయాన్ని కాకుండా, వారి మంచితనం, సేవలు ముందుకు తీసుకు వెళ్తూ అందరి మన్నలు పొందుతున్నాడని కొనియాడారు. భవిష్యత్తులో శ్రీ వాత్సవ్ ఉన్నత పదవులో ఉంటారని వాసుపల్లి గణేష్ కుమార్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దక్షణ వైసీపీ నాయకులు కొండా రాజీవ్ గాంధీ, 39 వ వార్డు అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, కార్పొరేటర్ బిపిన్ జైన్, దిలీప్, , కోన శంకర్, లండ రమణ, చిన్ని, శ్రీను, ఆకుల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ సౌత్ జోన్ కి ఎంపికైన విశాఖ పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులు.



**మద్రిపాలెం, మేజర్ న్యూస్:** విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు జనవరి 2,3,4,5 వ తేదీలలో కంచరపాలెం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలోనిర్వహించిన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్ వాలీబాల్ లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు అర్హత సాధించారు. అదేవిధంగా జనవరి 28,29,30 వ తేదీలలో అదే కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో ప్రథమ స్థానం సాధించి సౌత్ జోన్ పోటీలకు అర్హత సాధించారు. అర్హత సాధించిన విద్యార్థులలో ఎస్.సులోమణి, ఎన్.భాగ్యలక్ష్మి, ఎన్.దేవి సౌత్ జోన్ కి ఎంపికైయ్యారు. ఈ ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ జి. సత్యనారాయణ,ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా,, జి.వి ప్రదీప్ వర్మ, పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ పి. ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ. భవిష్యత్తులో మరింత మందిని క్రీడాకారులను తయారు చేయాలని సూచిస్తూ పాలిటెక్నికల్ ప్రిన్సిపల్ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎస్. కుశరాజు, ఎస్. రూపా ను ఆయన అభినందించారు. ఈ ఎంపిక పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విద్యార్థుల విజయంలో కీలకపాత్ర పోషించిన పి.రాజకుమార్, సతీష్ లను పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ పి. ప్రసాద్ అభినందించారు.

# ఇంటిపన్ను బకాయి వసూళ్ళు వేగవంతం చేయాలి

**-సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి**

**-పింఛన్లు పంపిణీ పరిశీలించిన ఎంపీడీవో జి పైడితల్లి**

**-రాయి దొరవలసలో సచివాలయం పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి**

**గరుగుబిల్లి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీలో ఇంటి పన్ను బకాయి వసూళ్ళు





వేగవంతం చేయాల్సి ఉందని మండల పరిషత్తు అభివృద్ధి అధికారిని జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిధిలోని రాయి%శీ%దొరవలస గ్రామ సచివాల యంను మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావుతో కలిసి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామ సచివాలయంకు సంబంధించి న పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా గ్రామపంచాయతీలో చేపడుతున్న పింఛన్లు పంపిణీ కార్య క్రమమును పరిశీలించారు. అనంత రం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడు తూ గ్రామపంచాయతీలో ఇంటి పన్ను బకాయిలు వసూళ్లు శత శాతం చేపట్టాల్సి ఉందని ఈసంద ర్భంగా పంచాయతీ కార్యదర్శి దత్తి సురేష్ కుమార్ కు సూచించారు. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించడంతో పాటు ప్రజల కు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. సచివాలయం పరిశీ లించిన అనంతరం గ్రామంలో చేప డుతున్న పింఛన్లు పంపిణీ కార్యక్రమ మును ఎంపీడీవో పైడితల్లి పరిశీలిం చారు. ఈపరిశీలనలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, పంచా యతీ కార్యదర్శి దత్తి సురేష్ కుమా ర్ , తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**-మండల తహసిల్దార్ పి బాల వెల్లడి**

**-ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పిజిఆర్ఎస్ రద్దు**

**-ప్రజా సమస్యల పరిష్కార వేదిక కోసం రావద్దని విజ్ఞప్తి... తహసిల్దార్ పి బాల**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల ఎన్నికల కోడ్ సందర్భంగా మండల తహసి ల్దార్ కార్యాలయంలో ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని మండల తహసిల్దార్ పి బాల వెల్లడించారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సంఘం ఆదే శాల మేరకు మార్చి 8వ తేదీ వరకు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అంతవరకు ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమంలో నిర్వహిం చబడదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు గమనించి వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రావద్దని తహసిల్దార్ పి బాల విజ్ఞప్తి చేశారు.

# పి డి ఎఫ్ అభ్యర్థి విజయగౌరి ని గెలిపించండి



**సీతానగరం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్** :ఫిబ్రవరి 27నజరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న శ్రీమతి కోరెడ్ల విజయ గౌరీ గారిని గెలిపించాలని కోరుతూ యుటిఎఫ్ మండల శాఖ ఈరోజు ప్రచారం నిర్వహించింది. మండలంలోని గాదెల వలస, ఆర్. వెంకంపేట, సీతానగరం, బూర్జ, నిడగల్లు, మరిపి వలస ఉన్నత పాఠశాలల మరియు కేజీబీవీ, ప్రతిభా పాఠశాల జోగంపేటలలో ప్రచారం నిర్వహించి ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయుల ను కోరారు.ఉపాధ్యాయ, విద్యా సమస్యల పట్ల సుధీర్ఘ పోరాటం చేస్తున్న విజయగౌరి ని శాసనమండలికి పంపించడం ద్వారా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పి. శ్రీనివాసరావు, బి. ప్రసాదరావు ఉపాధ్యక్షులు ఏ. పోలినాయుడు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎమ్. గోవిందరావు, టి. అప్పల నాయుడు, బి. ఆదినారాయణ,కె. మురళి మండల కౌన్సిల్ సభ్యులు సి.ఎచ్. గణపతి, జి. దాలయ్య,జె. సింహాచలం, బి. కొండలరావు పాల్గొన్నారు.

# పంచాయితీలు సంపద కేంద్రాల నుండి ఆదాయం సమకూర్చుకోవాలి

**-సంతోషపురం, రాయి%శీ%దొరవలసలో ఎస్ డబ్ల్యూ పి సి లను పరిశీలించిన ఎంపీడీవో జి పైడితల్లి..**

**-సర్పంచ్ లు అంబటి తవిటి నాయుడు (రాంబాబు), బేత వెంకటనాయుడు...**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల్లో నిర్మాణం చేపట్టిన చెత్తనుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయ మును సమకూర్చుకోవాలని మండ ల పరిషత్తు అభివృద్ధి అధికారిని జి పైడితల్లి అన్నారు. మండల పరిధి లోని సంతోషపురం, రాయిందొర వలస గ్రామ పంచాయతీల్లో శని వారం చెత్త నుండి సంపద తయారీ కేంద్ర%శీ%ను ఎంపీడీవో పైడితల్లి తోపాటు, సర్పంచ్ లు అంబటి తవిటినాయుడు (రాంబాబు), బేత వెంకటనాయుడులు పరిశీలించారు. ఈసందర్భంగా ఎం పి డి ఓ పైడితల్లి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్టడం జరిగిందన్నా రు. గ్రామపంచాయతీల్లో సేకరించిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు. మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు మాట్లా డుతూ గ్రామ పంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి దత్తి సురేష్ కుమార్, తదితర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

.

# దళితులు, గిరిజనులు జోలికి వస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే





**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్):** అధికార మదంతో ఎవరైనా అమాయక దళిత గిరిజనుల జోలికొచ్చి వారిపై దాడులు చేయడం వారి భూములను లాక్కోవడం వంటి చర్యలకు ఉపక్రమిస్తే సహించేది లేదని కూటమి పాలనలో ఇటువంటి వాటికి ఆస్కారం ఉండదని ఎమ్మెల్యే విజయ్ చంద్ర స్పష్టం చేశారు.దళితులు, గిరిజనుల జోలికి ఎవరొచ్చినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు.మండలం పెదబోండపల్లి, ఎమ్మానగర్ గ్రామంలో దళిత భూముల ఆక్రమణ విషయంపై తీవ్రంగా శనివారం స్పందించారు. 1980లో గ్రామానికి చెందిన కొంతమంది దళితులకు ప్రభుత్వం ఎకరా చొప్పున భూమి ఇచ్చిందని ,ఆ భూమిలో వాళ్ళు మామిడి, జీడి వంటి తదితర పంటలు సాగు చేస్తూ జీవన ఉపాధి పొందేవారని పేర్కొన్నారు. 2019 ఏడాది వరకు అభములు ఆయా లబ్ధిదారుల చేతుల్లోనే ఉండేవని, రాష్ట్రంలో ఎప్పుడైతే సైకో వైయస్సార్ పాలన వచ్చిందో అప్పటినుంచి అక్రమాలకు తెర తీశారని ఆరోపించారు. వైయస్సార్సిపి అండదండలతో మాజీ ఎమ్మెల్యే జోగారావు సహకారంతో చుక్క శ్రీదేవి దళితుల భూముల్లో రోడ్లు వేయడం హద్దులు వేయడం చేశారని ఇది ఏమాత్రం సమంజసం కాదని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. వైఎస్ఆర్సిపి పాలనలో ఎన్నో భూ అక్రమాలు చోటుచేసుకున్నాయని వాటికి చరమగీతం పాడతామన్నారు. అప్పటి ఎమ్మెల్యే జోగారావు దళితుడై ఉండి దళితులకు అన్యాయం తలపెట్టడం సరైనది కాదని హితో పలికారు.ఈ విషయంలో తీవ్రంగా స్పందిస్తున్నామని దళితులకు అన్యాయం చేస్తే సహించేది లేదని తక్షణమే శ్రీదేవి పై పోలీసులు , రెవెన్యూ అధికారులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి అన్నారు. దశాబ్దాలుగా భూమిని నమ్ముకున్న దళితులకు అన్యాయం చేసే వారిని చూస్తూ ఊరుకోమని తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయ్ చంద్ర హెచ్చరించారు. ఆక్రమణకు గురైన భూములను స్వయంగా అయినా నడుచుకుంటూ వెళ్లి పరిశీలించారు అక్కడే లబ్ధిదారులతో మాట్లాడి తన వంతుగా న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు.

# మార్చ్ 8 న జాతీయ లోక్ అదాలత్



**పార్వతీపురం,జనవరి 31, మేజర్ న్యూస్ :** మార్చ్ 8వ తేది రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కోర్టు ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ అధ్యక్షులు ఎస్.దామోదరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులు,సివిల్ కేసులు, రాజీ చేయదగిన క్రిమినల్ కేసులు, మోటారు ప్రమాద పరిహార కేసులు పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో కేసులు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. రాజీ మార్గం ద్వారా పరిష్కరించిన కేసులలొ కక్షిదారులు కోర్ట్ కి చెల్లించిన ఫీజును కోర్ట్ ద్వారా తిరిగి కక్షిదారునికి చెల్లిస్తామని తెలిపారు. లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం వల్ల శారీరక శ్రమ,అధిక ఖర్చు, కాలయాపన లేకుండా తీర్పును పొందవచ్చునని పేర్కొన్నారు. ప్రజలు,కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ ద్వారా తమ కేసులను సత్వరముగా పరిష్కరించుకోవాలన్నారు. జాతీయ లోక్ అదాలత్ సేవలు పూర్తి ఉచితంగా పొందవచ్చునని ఆ ప్రకటనలో తెలిపారు.

# కేసుల రాజీ మార్గంలో చర్యలు చేపట్టాలి



**పార్వతీపురం, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ :** కోర్ట్ లో పెండింగ్ కేసులను రాజీ చేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ, బార్ అసోసియేషన్ సభ్యులను, లాయర్లకు రెండవ అదనపు జిల్లా జడ్జీ మరియు మండల లీగల్ సర్వీసెస్ అధ్యక్షులు ఎస్.దామోదరరావు సూచించారు. మార్చ్ 8వ తేదిన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి తీసుకునే చర్యలపై జిల్లా కోర్ట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రెండవ అదనపు జిల్లా జడ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమంలొ సివిల్, క్రిమినల్ కేసులు, మోటారు ప్రమాద పరిహార కేసులు అధిక మొత్తంలో రాజీ కుదిర్చేలా కృషి చేయాలని తెలిపారు. కోర్టులో ఎక్కువ కేసులు పెండింగ్ లో ఉండటం వల్ల కక్షిదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అందువల్ల సాధ్యమైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జడ్జి అన్నారు. రాజీ చేయడం ద్వారా కక్షిదారులకు శ్రమ, ఖర్చుల నుండి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జే. సౌమ్య జాస్ఫిన్, పార్వతీపురం పట్టణ పోలీస్ ఇన్ స్పెక్టర్ గోవింద, రూరల్ ఇన్స్పెక్టర్ సంతోషి కుమారి, గరుగుబిల్లి ఇన్స్పెక్టర్ రమేష్ నాయుడు, ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, హెడ్ కానిస్టేబుల్స్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాసరావు, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొర్లె వెంకటరావు, లాయర్ ఎం.వెంకటరావు, ఎన్.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుళ్ళ ఆట వస్తువులతో వ్యక్తి అరెస్ట్



**పరవాడ ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్** వ ం డ ల ం ల లో గలనాయిడుపాలెం జంక్షన్‌లో డైస్ ఆటపై దాడి నిర్వహించి, రూ. 4200 నగదు, డైస్, గేమింగ్ మాట్ మరియు బౌల్‌ను స్వాధీనం చేసుకున్నాం అని సీఐ మల్లికార్జున రావు శనివారం రాత్రి తెలిపారు. ఇందులో ఆర్గనైజర్ బొందు కోటేశ్వర రావు తో పాటు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసామన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా దూతల నిర్వహణ కోడిపందాలు జూదాలు నిర్వహిస్తున్నట్లయితే అవి చట్ట విరుద్ధం అయినందున తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరుతున్నామని అన్నారు.

# మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలు గోడ పత్రిక విడుదల

## -నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ :**

పార్వతీపురంలో మార్చి 23వ తేదీన నిర్వహించనున్న మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలు గోడపత్రికలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. యువత శారీరక దారుణ్యం, ఆరోగ్యం కోసం జిమ్ములో సాధన చేయడం మంచి అలవాటుని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని ఎమ్మెల్యే సూచించారు పోటీలు విజయవంతం అయ్యేందుకు అంతా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు పోటీలకు తన వంతు పూర్తి సహకారం ఉంటుందిని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు, యువత పాల్గొన్నారు

# కొత్తవి మంజూరు సరే.... పాత వాటిని పూర్తి చేయడం మరిచారా

**--ఉపాధి హామీ అధికారుల తీరు వేరయా! -నాలుగేళ్లు పూర్తయినా పూర్తిచేయనికాంపౌండ్ వాల్స్**





**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్).**

గుమ్మలక్ష్మీపురం మండలంలో ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది తీరు పట్ల మండల ప్రజలకు ఏమీ అర్థం కావడం లేదు. పాత కాంపౌండ్ వాల్సు నిర్మాణంలో తగిన శ్రద్ధ చూపక పోవడంతో పూర్తికాని కాంపౌండ్ వాల్స్ మొండి గోడలతో చూపర్లకు దర్శనం ఇస్తున్నాయి. నాలుగేళ్లు పూర్తయినప్పటికీ పూర్తికాని కాంపౌండ్ వాల్ నిర్మాణంతో ప్రజలకు, విద్యార్థులకు ఆయా కాంపౌండ్ వాల్ నిర్మాణాలు వింతగా అనిపిస్తున్నాయి అని చెప్పడంలో ఆశ్చర్యం లేదు. వివరాల్లోకి వెళ్తే..... గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో గత నాలుగేళ్ల క్రితం పలు పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ నిర్మాణాలు ఉపాధి హామీ పథకంలో భాగంగా జరిగాయి. అయితే ఒక్కో పాఠశాలకు వాటి చుట్టూ కొలతలు బట్టి ఉపాధి హామీ నిధులు మంజూరు చేయబడ్డాయి. సుమారుగా ఒక్కో పాఠశాలకు 7 లక్షల నుండి 10, 11 లక్షల వరకు కాంపౌండ్ వాల్స్ నిర్మాణాలు చేపట్టబడ్డాయి. అయితే ఒక్కో కాంపౌండ్ వాళ్ళు నిర్మాణానికి నిధులు మాత్రం పూర్తిగా మంజూరు కాకపోవడంతో వాటికి పెయింటింగ్స్, గేట్లు, గేట్లు దగ్గర రాంప్స్ నిర్మాణాలు మాత్రం నేటికీ నోచుకోవడం లేదు. సంబంధిత ఉపాధి హామీ సిబ్బందికి అడిగితే వాటికి మాత్రం నిధులు మంజూరు కాలేదని చెబుతున్నారు. కానీ ప్రస్తుతం మరో కొన్ని పాఠశాలలకు మాత్రం నూతనంగా కాంపౌండ్ వాల్సు నిర్మాణానికి ఉపాధి హామీ సిబ్బంది పనులు చేపడుతున్నారు. ఇప్పటికైనా సరే సంబంధిత ఉపాధి హామీ సిబ్బంది స్పందించి గతంలో నిర్మాణాలు చేపట్టిన పాఠశాలల కాంపౌండ్ వాల్ నిర్మాణాలను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తారని సంబంధిత సర్పంచులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అంతర పంటలతో అదనపు భూసార

## -జట్టు ట్రస్ట్ కో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.నూకమ్ నాయుడు.



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్).**

మండలంలోని రైతులు అంతర పంటలతో అదనపు పూసరాన్ని పొందవచ్చుని జట్టు ట్రస్టు కో ఎగ్జిక్యూటివ్ నూకం నాయుడు తెలిపారు. శనివారం మండలంలోని రాయగడ జమ్ము గ్రామంలో పువ్వుల ఆశమ్మ మామిడి తోటలో అంతర పంటలను( క్యారెట్, ముల్లంగి ,పాలకూర, గోంగూర,మెంతి కూర, చిక్కుడు,టమాట, వంగ ,మిరప, క్యాబేజీ మొదలగు పంటలు) పరిశీలించే తగు సూచనలు చేశారు. నాబార్డ్ ఆర్థిక సహకారంతో, జట్టు సంస్థ పర్యవేక్షణలో మండలంలోని 12 గ్రామాల్లో, 150 మంది రైతులుతో వారి యొక్క పూర్తి విస్తీర్ణంలో పండ్ల తోటల్లోఅంతర పంటలు, పలు పంటలు, దేశి వరి విస్తీర్ణం పెంచడం, కిచెన్ గార్డెన్లు, ఏడాది పొడవునా పంటలు పండించే విధానం మరియు వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు నిర్వహించడం వలన రైతులు ఆర్థిక అభివృద్ధి చెందడంతో పాటు పర్యావరణ పరిరక్షించిన వారు అవుతారని అన్నారు. అంతేకాకుండా రాబోయే తరాలకు మన%శీ% సారవంతమైన భూమిని, కాలుష్యం లేని వాతావరణాన్ని బహుమానంగా ఇవ్వగలిగినప్పుడే సంతృప్తి కలుగుతుందని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు కూడా ఇప్పటినుంచే ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో రైతులకు తమకున్న పూర్తిస్తాయి విస్తీర్ణంలో పంటల పండించుకుని ఆదాయ అభివృద్ధి మార్గాలు అన్వేషించుకుని కుటుంబ ఆహార భద్రత సాధించేలా ఉండాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం ఆనందదాయకం, రైతు సేవా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పండ్ల తోటల్లో అంతర పంటలు వేసుకోవడం వల్ల నేలకు అదనపు భూసారంతో పాటు అదనపు ఆదాయం పొందగలరని అన్నారు.వీటితో పాటు మామిడి, జీడితోటల ద్వారా ఫల సాయం కూడా ఆశాజనకంగా వస్తుందని అన్నారు. జీవామృతాలు పంట కాలంలో నాలుగు సార్లు వేయడం జరుగుతుందని, ఈ విధానం చూసి మిగతా రైతులు కూడా ఈ విధంగా వేయడానికి ముందుకు రావడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జీవ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.ప్రబోధ్, జి. మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మలమ్మది ప్రజల బడ్జెట్

## -జనసేన నేత గురాన అయ్యలు

**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి 1 , మేజర్ న్యూస్ :**



ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొన్నారు.కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి సముచిత స్థానం కల్పించారన్నారు.వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. జాతీయ సౌభాగ్యానికి ఈ బడ్జెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారు.మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్ ఈ బడ్జెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఉద్యోగ వర్గాలకు రూ. 12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని... ఇది చరిత్రాత్మక నిర్ణయమన్నారు. జలజీవన్ మిషన్ పథకాన్ని పొడిగించి ఏపీకి ప్రయోజనం కల్పించిందన్నారు.

# ఎన్నికల కోడ్ అమలుకు నోడల్ అధికారులు

## -జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**విజయనగరం, ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ :**



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణలో భాగంగా, ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలుకు నోడల్ అధికారులకు నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పకడ్బంధీగా, సజావుగా పూర్తి చేసేందుకు, కట్టుధిట్టంగా కోడ్‌ను అమలు చేసేందుకు ఈ ఆదేశాలను జారీ చేశారు. ఎంసిసి అమలుకు జిల్లా స్థాయి నోడల్ అధికారిగా జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ నియమితులయ్యారు. ఆయన జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును పర్యవేక్షిస్తారు.ఫిర్యాదులను స్వీకరించి చర్యలు చేపడతారు. ఎంపిడిఓల ద్వారా మండలస్థాయిలో మోడల్ కోడ్‌ను అమలు చేస్తారు. మున్సిపాల్టీల్లో మోడల్ కోడ్ అమలు, పర్యవేక్షణకు అక్కడి మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించారు. ఈ బృందంలో మున్సిపల్ కమిషనర్‌తో బాటు ఒక వీడియో గ్రాఫర్ కూడా ఉంటారు. ఈ మేరకు విజయనగరంలో కమిషనర్ పి.నల్లనయ్య, బొబ్బిలిలో కమిషనర్ ఎల్.రామలక్ష్మి, రాజాంలో కమిషనర్ జె.రామప్పలనాయుడు, నెల్లిమర్లలో కమిషనర్ కె.అప్పలరాజు, వీడియో గ్రాఫర్లు నియమితులయ్యారు. జిల్లాలో ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు చేయడానికి, కోడ్ పర్యవేక్షణకు మండల స్థాయిలో ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్‌లను జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు. ప్రతీ మండలంలో ఆయా మండల తాహసీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్(పోలీసు అధికారి), ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు, వీడియో గ్రాఫర్‌తో ఈ బృందాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# విద్యార్థులతో తలిదండ్రుల వలె మెలాగాలి.

## - రాష్ట్ర కేజీబీవీ సెక్రటరీ దేవానంద రెడ్డి.

**అనకాపల్లి, జనవరి 31 మేజర్ న్యూస్:**



రాష్ట్ర కేజీబీవీ సెక్రటరీ దేవానంద రెడ్డి అనకాపల్లి జిల్లాలో గల 20 టైప్ 3 కేజీబీవీలు ప్రిన్సిపల్స్ తో అనకాపల్లి జిల్లా సమగ్రశిక్ష అదనపు పథక సమన్వయకర్త డా.ఆర్.జయప్రకాష్ అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారని జిల్లా విద్యాశాఖాధికారి, ఏ.పి సమగ్ర శిక్ష అనకాపల్లి జిల్లా ఎక్స్ అఫీషియో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.అప్పారావు నాయుడు అన్నారు. ఈ సమావేశంలో టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న ఈ తరుణంలో విద్యార్థుల అభ్యసన నైపుణ్యాల్ని పెంపొందించడానికి తీసుకోవాల్సిన ప్రత్యేక కార్యక్రమాల గురించి చర్చించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కేజీబీవీ సెక్రటరీ దేవానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతీ కస్తూరిబా బాలికా విద్యాలయానికి గూర్చిన అవసరాలన్నింటిని స్పెషల్ ఆఫీసర్/ప్రిన్సిపల్ వద్దనుండి అడిగి తెలుసుకున్నారు. బోధన, అభ్యసన ప్రక్రియల మధ్య అంతరాన్ని తగ్గించటానికి కృషి చేయవలసిందిగా కోరారు. పరీక్షల సమయంలో మాత్రమే కాకుండా విద్యా సంవత్సరం పొడుగునా ప్రత్యేక తరగతులు, పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులలో పరీక్ష భయాన్ని పోగొట్టి విధంగా చూడాలన్నారు. విద్యా విషయాలతో పాటు మానసిక వికాసాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ రెండు నెలల్లో 9 వ తరగతి విద్యార్థులకు రాబోయే 10వ తరగతి పాఠ్యాంశాలపై అవగాహన కల్పించే విధంగా ఇప్పటి నుంచే ముందుచూపు కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఇంగ్లీషు మీడియాయంలో చదువుచున్న విద్యార్థులకు ఇంగ్లీష్ లోనే బోధన జరగాలని, అందుకోసం ఇంటరాక్టివ్ ప్యానల్స్ ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులతో తలిదండ్రుల వలె మెలాగాలని సూచించారు. విద్యార్థులకు ప్రేరణతో కూడుకున్న సక్సస్ స్టోరీస్ ని చెప్పాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కేజీబీవీలలో భౌతిక వసతులు, మౌలిక సదుపాయాలు, అదనపు గదుల నిర్మాణం, పాఠశాలకు అవసరమైన వాస్తవ అవసరాల గురించి చర్చించి త్వరలో సదరు సదుపాయాలను కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు.

# ఎంసీసీలో కేసులు పరిష్కారం

**మునగపాక ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన మునగపాక తహసిల్దార్ కార్యాలయం నందు శనివారం మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో మూడు కేసులు పరిష్కారం అయ్యాయని స్పెషలాఫీసర్ ప్రసాదరావు అన్నారు, మండల తహసీల్దార్ ఎస్ ఆది మహేశ్వరరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి, పాల్గొని మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ కేసులు, ఇరువర్గాలను పిలిపించి, నచ్చజెప్పి, సమస్యను పరిష్కార దిశగా, చేయుటకు ఈ ఎం సి సి పరిష్కార వేదిక ఉపయోగపడుతుందని అన్నారు, సమస్యలను పరిష్కరించుకోలే తప్ప, కోర్టుల చుట్టూ, తిరిగి సమయం వృధా చేయకుండా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తారన్నారు, ఈ కార్యక్రమంలో రీ సర్వేడిటి పడాలు, డీటీ వీ శేషుబాబు, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, పోలీస్ అధికారులు, ఇరు వర్గాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు

# వైద్యం వికటించి వివాహిత మృతి..

**సీతానగరం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్..**

గర్భ సంచి ఆపరేషన్ కోసం వెళ్లిన మహిళ మృతి చెందిన సంఘటన రాజ్యంలో చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తే మన్యం జిల్లాలోని సీతానగరం మండలం బూర్జకు చెందిన ఎందవ దమయంతి గర్భసంచి ఆపరేషన్కు శుక్రవారం రాజాంలో ప్రైవేట్ హాస్పిటల్ కి చేరింది. చికిత్స అనంతరం శనివారం వేకువ జామున మహిమ మృతి చెందింది ఆపరేషన్ విఫలం కావడంతో మృతి చెందిందని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు

# కలెక్టరేట్ వద్ద3న జరుగు ధర్నాను జయప్రదం చేయండి.....ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు.

**సీతానగరం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్.**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో మూడవ తేదీన జరగనున్న కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో పాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు రెడ్డి లక్షుం నాయుడు కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విశాఖ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాల రైతులకు ఆవుపాలు ధరను 10 శాతం తగ్గించి తీసుకుంటున్నారని, డైరీ యాజమాన్యం పేరుగాని, హోదా గాని లేకుండా తగ్గింపు ధర సర్కులర్ ను చూపించి లీటరుకు తక్కువ ధర లెక్కకట్టి సిబ్బంది తమ చేతివాటం చూపి పాల రైతులను మోసం చేస్తున్నారు. డైరీ చైర్మన్,పాలకవర్గం డైరీ ఆస్తులను లాభాలను కాజేసి, అక్రమాల నుండి తమను తాము కాపాడుకోవడానికి రోజుకో పార్టీ మారుతూ, పాల రైతుల సంక్షేమాన్ని విస్మరించి, సేకరించిన పాలను మార్కెటింగ్ పై ముందస్తు ప్రణాళిక లేకుండా, మిగులు పాలు పేరుతో పాల సేకరణను, పాల ధరను తగ్గించిన డైరీ యాజమాన్య కుట్రలను త్రిప్పి కొట్టాలని, ఇప్పుడున్న పాలకవర్గం డైరీ అభివృద్ధి కోసం కాకుండా తమ సొంత అభివృద్ధి కోసం పని చేస్తున్నారని రైతులందరూ అప్రమత్తంగా ఉండి పాలకవర్గం నుంచి విశాఖ డైరీ ని కాపాడుకోవడానికి పాల రైతులు ఈ ధర్నాలో పాల్గొవాలని కోరారు.

# దళితులు, గిరిజనులు జోలికి ఎవరొచ్చినా సహించేది లేదు

## -నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ :**

దళితులు, గిరిజనుల జోలికి ఎవరొచ్చినా సహించేది లేదని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పార్వతీపురం మండలం పెదబోండపల్లి, ఎమ్మానగర్ గ్రామంలో దళిత భూముల ఆక్రమణ విషయంలో ఆయన తీవ్రంగా స్పందించారు. 1980లో గ్రామానికి చెందిన కొంతమంది దళితులకు ప్రభుత్వం ఎకరా చొప్పున భూమి ఇచ్చిందిన్నారు ఆ భూమిలో వాళ్లు మామిడి, జీడి వంటి తదితర పంటలు సాగు చేశారు అని వివరించారు. 2019 వరకు వారి సాగు బడిలోనే ఉన్నాయని వైయస్సార్ పాలనలో అక్రమాలకు తెర తీశారని ఆరోపించారు. వైయస్సార్సిపి అండదండలతో జోగారావు సహకారంతో చుక్క శ్రీదేవి దళితుల భూముల్లో రోడ్లు వేయడం హద్దులు వేయడం చేశారని ఇది ఏమాత్రం సమంజసం కాదని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు వైఎస్ఆర్సిపి పాలనలో ఎన్నో భూ అక్రమాలు చోటుచేసుకున్నాయని వాటికి చరమగీతం పాడతామన్నారు. అప్పటి ఎమ్మెల్యే జోగారావు దళితుడై ఉండి దళితులకు అన్యాయం తలపెట్టడం సరైనది కాదున్నారు. ఈ విషయంలో తీవ్రంగా స్పందిస్తున్నామని దళితులకు అన్యాయం చేస్తే సహించేది లేదని తక్షణమే శ్రీదేవి పై పోలీసులు , రెవెన్యూ అధికారులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి అన్నారు. దశాబ్దాలుగా భూమిని నమ్ముకున్న దళితులకు అన్యాయం చేసే వారిని చూస్తూ ఊరుకోమని తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయ్ చంద్ర హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఫ్లెక్సీలు తొలగింపు



**మునగపాక ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ జనవరి 29 నుంచి అమలు లోనికి వచ్చినందున, శనివారం నాటికి కూడా తొలగించకపోవడంతో దగ్గరుండి తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి, ఎస్సై పి ప్రసాదరావు, ఏఎస్ఐ దొర, రీ సర్వే డీటీ పడాల్, తమ సిబ్బందితో మండల కేంద్రమైన మునగపాకలో వైసిపి,కూటమ నాయకుల ఫ్లెక్సీలు దగ్గరుండి తొలగించారు, ఎమ్మార్వో ఆదిమహేశ్వరరావు,ఎంపీడీవో ఉషారాణి మాట్లాడుతూ, జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ఆదేశాల మేరకు జనవరి 29 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఎన్నికల కోడ్ కఠినంగా అమల్లో ఉంటుందని, ఎక్కడరాజకీయ సమావేశాలు, పబ్లిక్ మీటింగులు,శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు, పెట్టరాదని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ఎం సోమరాజు,వీఆర్వో సురేష్, పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు, ఆళ్ల వీరు నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# పరస మహోత్సవంలో పాల్గొన్న నగర మేయర్

విశాఖపట్నం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్.





శ్రీ నూకాంబిక పరస మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె 59 వ వార్డు పాత చెక్ పోస్ట్ వద్ద ఉన్న నూకాంబిక, కాశి విశ్వేశ్వర స్వామి, శ్రీ శిరిడి సాయి పరస మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పండుగలు తీర్థ మహోత్సవాలు మన సాంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తాయని అలాగే ప్రజల్లో భక్తి తో పాటు సహాయ సహకారాలు అందించుకునేందుకు ఉపయోగపడతాయని, ఇటువంటి పరస మహోత్సవంలో పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎదురు వెంకటరావు గౌరవ చైర్మన్ అప్పారావు, కన్వీనర్వ్ వెంకటరావు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలి

పాయకరావుపేట ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్.



కేంద్ర బడ్జెట్ లో భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని పాయకరావుపేట,తుని తాపీ పని వారుల సంఘం అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు డిమాండ్ చేశారు. ఈ వేరకు పాయకరావుపేట, తుని పట్టణాలలో భవన నిర్మాణ కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మజ్జూరి నారాయణరావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులను అన్ని విధాల ఆదుకున్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను విస్మరించిందని తెలిపారు.ఇసుక కొరత కారణంగా పనులు లేక కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.భవన నిర్మాణ కార్మికులకు రావలసిన కోట్లాది రూపాయల నిధులు పక్కదారి పట్టాయని ఆరోపించారు. కార్యక్రమంలో చందా శ్రీనివాసరావు,కూండ్రపు చంటి,పంపనబోయిన చంటి, మేకల సత్తిబాబు,ఎరకయ్య,పడాల నారాయణరావు, మేడిశెట్టి కృష్ణ,గౌరి,గంటా థామస్ తదితరులు పాల్గొన్నారు.

# గొండుపాలెం లో పింఛన్లు పంపిణీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.

కే కోటపాడు, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్)





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పింఛన్ల పంపిణీలో ప్రభుత్వ అధికారుల పనితీరు భేష్ అని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. శనివారం ఉదయం మండలంలో గొండుపాలెం, కె.సంతపాలెం గ్రామాలలో జిల్లా కలెక్టర్ తో డ్వామా, డిఆర్డిఏ పీడీలు పూర్ణమా దేవి, శచీదేవి, ఎంపీడీవో సాంబశివరావు పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకు వచ్చిన కలెక్టర్ తో పాటు అధికారులు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు చొరవ అభినందనీయమని తెల్లవారక ముందే ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ల పంపిణీ చేపట్టడం అందరికీ ఆనందదాయకమన్నారు. అధికారుల పనితీరును ఆమె ప్రశంసించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఎండిఓ, ఎమ్మార్వో కార్యాలయపు సిబ్బంది ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి 94 శాతం మండలంలో పింఛన్ల పంపిణీ జరిగిందని అధికారులు తెలిపారు.

# సరుగుడు తోట కాలిపోవడానికి కారణంపై పోలీసులు ఆరా

రావికమతం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :



మండలంలో కొత్తకోట గ్రామంలో శనివారం సరుగుడు తోట కాలిపోవడానికి కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ గ్రామంలోకి రాధాకృష్ణకు చెందిన ఒక ఎకరా సరుగుడు తోట శనివారం దగ్ధమైంది. సంఘటనా స్థలంలో కాళీ మద్యం సీసాలు, అగ్గిపెట్టెలు, కాల్చిన సిగరెట్ పీకలు ను పోలీసులు గుర్తించారు. ఆకతాయిలు కాల్చిపారేసిన సిగరెట్టు పీకల వలన ఈ ప్రమాదం చోటుచేసుకుందని ప్రాథమికంగా భావించి ఈ దిశగా ఆకతాయిల కోసం ఆరా తీస్తున్నారు.

# 2025-26 కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన జనసేన నాయకులు అవనాపు విక్రమ్

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:



మద్యతరగతి ప్రజలే దేశానికి వెన్నెముక అని ప్రస్తావిస్తూ, మద్యతరగతికి ఊరట కలిగే లా కేంద్ర బడ్జెట్ ఉందని విజయనగరం జనసేన నాయకులు అవనాపు విక్రమ్ అన్నారు. 12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయం పన్ను నుంచి మినహాయింపును ఇచ్చి వేతన జీవులకు, మద్యతరగతి వారికి ఊరట కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను తీసుకురావడం హర్షించ దగ్గ అంశమని ఆయన అన్నారు. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అని మహాకవి గురజాడ రాతలను, దేశ ఆర్థిక రాతలతో జతచేసి లోక్ సభ లో బడ్జెట్ ప్రవేశపెడుతున్న సమయంలో మహాకవి గురజాడ వెంకట అప్పారావు గారి కలం నుండి జాలువారిన పద్యాన్ని ప్రస్తావించిన ఆర్థిక మంత్రి నిర్మల సీతారమన్ కి జనసేన నాయకులు అవనాపు విక్రమ్ ధన్యవాదాలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు కు 5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంట్ గా మరో 12,157 కోట్లు , విశాఖ స్టీల్ ప్లాంట్ కు 3,295 కోట్లు, విశాఖ పోర్టుకు 730 కోట్ల రూపాయల నిధులు బడ్జెట్లో కేటాయించడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్య, వైద్య, కార్మిక, కర్షక ప్రాధాన్యతలతో పాటు పారిశ్రామిక, పర్యాటక రంగాల అభివృద్ధికి 2025-26 బడ్జెలో పెద్ద పీట వేయడం గొప్ప అంశమని విక్రమ్ అన్నారు. మొత్తంగా ఈ బడ్జెట్ అన్ని విధాలుగా, అన్ని వర్గాలను అలరించిన బడ్జెట్ గా అయన అభివర్ణించారు

# పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో ఎం ఉషారాణి

మునగపాక ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్



మండలంలో అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఎలా అమలు చేస్తున్నారని అని శనివారం ఉదయం నాలుగు గంటల నుంచి గ్రామాలలో ఎంపీడీవో ఏం ఉషారాణి పర్యటించారు, నాగులపల్లి గ్రామంలో ఉదయం ఐదు గంటలకి యాతపేట వద్ద పారుపల్లికి పెన్షన్ పంపిణీ చేశారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ, పెన్షన్ పంపిణీ త్వరగా పూర్తి చేయాలని, కొన్ని గ్రామాలలో సిగ్నల్ సర్వర్ ప్రాబ్లం వలన అంతరాయం లేకుండా పూర్తి చేయాలని ఉద్దేశంతో వేకువజాము నుంచే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని ఎంపీడీవో ఉషారాణి అన్నారు, ఈ కార్యక్రమంలో నాగులపల్లి-1, ఎం ఎల్ హెచ్ పి మౌనిక విక్టోరియా, సచివాలయ కార్యదర్శి నాగేశ్వరరావు, విఆర్ఓ నూక సూరి, ఏఎన్ఎం గుణ లక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ సింధు, అగ్రికల్చర్ అనూష, మహిళా పోలీస్ సరోజ, డిజిటల్ అసిస్టెంట్ శివరాం తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నియమావళికి దూరంగా చీపురుపల్లి

## -నిద్రావస్థలో అధికార యంత్రాంగం.

చీపురుపల్లి, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల సంఘం ప్రకటన జారీ



చేసి నాలుగురోజులు గడిచిన ఇప్పటికీ నియోజకవర్గ కేంద్రం అయిన చీపురుపల్లి పట్టణం ఎన్నికల నియమావళికి దూరంగా ఉంది. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులు నిద్రావస్థలో ఉన్నారంటూ పలువురు రాజకీయ విశ్లేషకులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన ఎన్నికల నియమావళి చీపురుపల్లి పట్టణానికి వర్తించదా అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ రాజకీయ పక్షాలు విచ్చలవిడిగా తమ ఫోటోలతో ఫ్లెక్సీలు ప్రధాన రహదారుల వద్ద ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుండే ఇటువంటి రాజకీయ ప్రచార ఫ్లెక్సీలు సమావేశాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. అయినప్పటికీ అధికారులు తూతూ మంత్రంగా చర్యల కారణంగా చీపురుపల్లి పట్టణంలోని అధికారుల కార్యాలయాలకు దగ్గరలోనే ప్రధాన రహదారికి ఆనుకొని విచ్చలవిడిగా ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. రాజకీయ వర్గాల పోటా పోటీగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలకు సంబంధిత అధికారులు కూడా వత్తాసు పలకడం విశేషం. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ ఏ ఒక్క ఫ్లెక్సీని తొలగించ లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. చిన్న చితక నాయకుల ప్రచారాల ఫ్లెక్సీలను తొలగించిన అధికారులు అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రచార ఫ్లెక్సీలను మాత్రం చూసి చూడనట్లు వదిలేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చీపురుపల్లి రెవిన్యూ డివిజన్ ప్రధాన కేంద్రంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి రాకపోకలు సాగించే రహదారిలో ఉన్న ఫ్లెక్సీలు సంబంధిత రెవెన్యూ అధికారులకు కనిపించక పోవడం విడ్డూరంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఎన్నికల నిబంధనలు కొంతమందికేనా అందరికీ వర్తించవా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చీపురుపల్లి పట్టణంలో వెలసిన రాజకీయ ఫ్లెక్సీలు పైన దృష్టిసారించి తొలగించాలని కోరుతున్నారు.

# నిడగల్లు అంగనవాడి కేంద్రాల్లో అమృత ఆహారం కిట్టు పంపిణీ



సీతానగరం. ఫిబ్రవరి 1, (మేజర్ న్యూస్).

గర్భిణీ స్త్రీలు, బాలింతల్లో రక్తహీనత నివారణ దిశగా అమృత ఆహారాన్ని నిడగల్లు అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడి సూపర్వైజర్ పద్మ శనివారం నాడు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. . శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రక్తహీనత నివారణ దిశగా అమృత ఆహారాన్ని పంపిణీ కిట్టు ను ప్రభుత్వం చేస్తుందని. గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు మునగ ఆకు బిస్కెట్లు, రాగి ముదురు మిల్లెట్ బిస్కెట్లును రస్తాకుంటుబాయి, పంపిణీ చేసామని . పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ సూచనలతో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసామని . బాలింతలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకుని బలవంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది జ్యోతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా చేసింది ఏమి లేదు.

డుంబ్రిగుడ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:-




వైసిపి చేపట్టిన అయిదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని టిడిపి మండల అధ్యక్షుడు టి సుబ్బారావు విమర్శించారు. శనివారం ఆయన ఆ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడ్లారు. పెదలబుడుకు దత్తత తీసుకుని అభివృద్ధి పరిచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతోందన్నారు. గిరిజన సంప్రదాయలను సగర్వంగా తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం చలి ఉత్సవాలను నిర్వహిస్తుంటే వైసిపి ప్రజా ప్రతినిధులు అడ్డుకోవడం సిగ్గు చేటన్నారు. అయిదేళ్లుగా నియోజకవర్గ గ్రామాల అభివృద్ధిని మరిచిన ప్రజా ప్రతినిధులు ఉత్సవాలపై రాజకీయం చేయడం సరికాదన్నారు. గిరిజన చట్టాలపై గత ప్రభుత్వంలో గిరిజన ఎమ్మెల్యేలు నోరు మెదపలేదన్నారు. జీఓనంబరు 3రద్దు ప్రక్రియను అడ్డుకోకుండా చేసిన ఘనత వైకాపా ప్రజా ప్రతినిధులకే దక్కిందన్నారు. ఆరు నెలల కూటమి ప్రభుత్వంలో రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యానికి నిధులు కేటాయించి పనుల పురోగతిని చేపడుతుంది. గిరిజన ఎమ్మెల్యేలుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. దీనిపై నోరు మెదపడంలేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రభుత్వంపై విమర్శలు మానుకుని అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీఎస్టీయూసీ అరకు పార్లమెంట్ కోశాధికారి స్వామి, కూటమి నాయకులు గంగాధర్, సింహాద్రి, చంటి, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం అర్బన్ రూరల్ నాయకులతో మాటా మంతీ కార్యక్రమం

## -మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ :







నియోజకవర్గ పార్టీ శ్రేణులలో ఉత్తేజం కలిగిస్తూ పార్టీ భవిష్యత్ ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే జోగారావు పార్వతీపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సారథ్యంలో పార్వతీపురం అర్బన్, రూరల్ మరియు జిల్లా, నియోజకవర్గాల పార్టీ ప్రతినిధులతో కలిసి క్యాంప్ కార్యాలయం వద్ద మాటా మంతీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ మన పార్టీ ఓటమి చెందిన విషయం అప్రస్తుతం అని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత మన అందరిపై అన్నది అని కావున అందుకు తగ్గట్టుగా మీరంతా కూడా సిద్ధం కావాలని ఆయన పిలుపు ఇవ్వడం జరిగింది.త్వరలోనే ప్రతీ గ్రామం, వార్డులలో సందర్శించి ప్రతి కార్యకర్త కుటుంబాన్ని కలుసుకోవడం జరుగుతుంది అని పార్టీని క్షేత్రస్థాయి నుంచి నియోజకవర్గం మరింత బలోపేతం చేసేందుకు సిద్ధమవడం జరుగుతుందని కావున పార్టీ శ్రేణులు అందరు కూడా నూతనతో యాక్టివ్ గా ఉండాలని ఎవరికి ఏ కష్టం వచ్చినా ఇలాంటి ఇబ్బంది వచ్చిందా మీ అందరికీ ఉండాలని మన పార్టీని మనం కాపాడుకుంటేనే భవిష్యత్తులో మళ్లీ మన అందరికీ మంచి రోజులు తప్పక తిరిగి వస్తాయని వాళ్లందరికీ తెలియజేస్తూ భవిష్యత్ కార్యక్రమాల సన్నద్ధత లో భాగంగా వచ్చే 5వ తేదీన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ గారు ఇచ్చిన పిలుపుమేరకు వైఎస్ఆర్సిపి ఫీజు ఫోర్ కార్యక్రమం జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం, వార్డు నుంచి తప్పకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొనేలా నాయకులందరూ చూడాలని పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు ప్రధాన కార్యదర్శి తప్పిట ప్రసాద్, మూడు మండలాల, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ%ఓ% బొంగు చిట్టి రాజు, బొమ్మి రమేష్ మరియు పాలవలస మురళీకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బోన్ గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఇండిపూరు గున్నేశ్వరరావు, వైస్ ఎంపీపీలు, జిల్లా పార్టీ ప్రతినిధులు మరియు నియోజకవర్గ స్థాయి వివిధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్రస్థాయి విభాగాల అధ్యక్షులు పార్వతీపురం మండలం మరియు అర్బన్ ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేకాట శిబిరం పై దాడి.

నక్కపల్లి, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 1:



మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామ శివారులో గుత్తి చప్పుడుగా పేకాట ఆడుతున్న ఒక శిబిరంపై సీఐ కె. కుమారస్వామి ఆధ్వర్యంలో దాడి చేశారు. శనివారం సాయంత్రం పేకాట శిబిరం జరిపిన దాడిలో నలుగురు వ్యక్తులను పట్టుకొనగా వారిపై కేసు నమోదు చేసి వారి వద్దనున్న 6340 రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై సన్నీ బాబు తెలిపారు. హెచ్ సి లు వెంకట్రావు ,కానిస్టేబుల్ సత్యనారాయణ, హెూంగార్డ్ రాజు ఉన్నారు.

## క్వారీ డ్రిల్లింగ్ కార్మికుల సమస్యలపై స్పందించాలి.





**అనకాపల్లి, జనవరి 31, మేజర్ న్యూస్:**

క్వారీ డ్రిల్లింగ్ కార్మికుల సమస్యలపై ఆర్డీవో, స్థానిక శాసన సభ్యులు స్పందించి క్వారీ యజమానులతో చర్చించాలని అనకాపల్లి జిల్లా క్వారీ, క్రషర్స్ కార్మిక సంఘం సభ్యులు కోరారు. అనకాపల్లి గుండాల జంక్షన్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు శనివారం బైక్ ర్యాలీ నిర్వహించి, ధర్నా చేసి కార్యాలయం ఏవో సుధాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు గణేష్ పండా, కోన మోహన్ రావు, క్వారీ కార్మిక సంఘం నాయకులు జి.సూర్యారావు, ఎస్ సూరిబాబు, సిహెచ్ రమేష్, సిహెచ్ చిన్నారావు, సిహెచ్ గంగరాజు, బవులవాడ, మామిడిపాలెం, మాకవరం, మార్టూరు, ఊడేరు గ్రామాల కార్మికులు పాల్గొన్నారు

## మాజీ శాసనసభ్యులు ఆలజంగి జోగారావు ని ఘనంగా సన్మానం

### -నియోజకవర్గ స్థాయి వివిధ విభాగాల అధ్యక్షులు







**పార్వతీపురం, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇటీవల పార్వతీపురం నియోజకవర్గంనకు చెందిన పలువురు వైసిపి నాయకులకు జిల్లా స్థాయి పార్టీ పదవులతో పాటు నియోజకవర్గ మరియు రాష్ట్ర స్థాయి వివిధ అనుబంధ సంఘాలకు అధ్యక్షులుగా నియమించిన సుభ సందర్భంగా వారందరూ కలిసి ఈరోజు మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ను పార్వతీపురం క్యాంపు కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా తెలుసుకొని తమకి పార్టీలో సముచిత గౌరవంతో పాటు పార్టీకి మరింత సేవ చేసే అవకాశం కల్పించినందుకు గాను వారంతా కలిసి ఆయన్ను ఘనంగా సత్కరించి సన్మానించి కృతజ్ఞతలు తెలుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర అనుబంధ విభాగాల సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సూపర్వైజర్ శకుంతల.




**దత్తిరాజేరు (మేజర్ న్యూస్):**

మండలంలో పెదమానాపురం లో అంగన్వాడి కేంద్రాలను సూపర్వైజర్ శకుంతల శనివారం పరిశీలించారు. మండలంలో ఇటీవల పనిచేసిన సూపర్వైజర్ శ్యామలత స్థానంలో ఈ మండలానికి రావడంతో పాటు తొలిసారి పెదమానాపురం కేంద్రాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీలు బాలింతలు, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పిల్లలతో కాసేపు ముచ్చటించి వారికి అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారకిట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రేణుక ,వాణి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు ప్రైవేటీకరణ పై కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలి



**గాజువాక ,ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్**

విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయబోమని కేంద్రం నుంచి స్పష్టమైన ప్రకటన రావాలని సిపిఐ జాతీయ కార్యవర్గం డిమాండ్ చేసింది. జనవరి 30,31 తేదీలలో విశాఖ నగరం లో సిపిఐ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ సిపిఐ జాతీయ కార్యవర్గం తీర్మానం చేయడం హర్శనీయమని సిపిఐ గాజువాక నియోజక సమితి సభ్యులు జి. ఆనంద్ అన్నారు . 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారం లో 14 వేల శాశ్వత ఉద్యోగులు ,మరో 15 వేల మంది ఒప్పంద కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల కార్మిక వర్గం ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

## పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో



**సీతానగరం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ .**

మండలంలో అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఎలా అమలు చేస్తున్నారని అని శనివారం ఉదయం నుంచి గ్రామాలలో ఎంపీడీవో పి త్రివిక్రమారావు పర్యటించారు, గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ, పెన్షన్ పంపిణీ త్వరగా పూర్తి చేయాలని, కొన్ని గ్రామాలలో సిగ్నల్ సర్వర్ ప్రాబ్లం వలన అంతరాయం లేకుండా పూర్తి చేయాలని ఉద్దేశంతో వేకువజాము నుంచే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని ఎంపీడీవో అన్నారు, ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో పంచాయతీ సెక్రెటరీ లు. సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే సైబర్ మోసాలను అరికట్టవచ్చు.

### - ఎస్ఐ. ఎం రాజేష్

**సీతానగరం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్:**

జిల్లా ఎస్పీ ఉత్తర్వులు ప్రకారం మత్తు పదార్థాలు, ఆన్లైన్ మోసాలు, సైబర్



నేరాలపై ప్రజలకు విరివిగా అవగాహన కల్పిస్తున్నామని ఎస్ ఐ ఎం .రాజేష్ అన్నారు. ఈ మేరకు స్థానిక సీతానగరం అజ్జాడ బస్ స్టాప్ వద్ద యువతను ఉద్దేశించి గంజాయి, డ్రగ్స్ కు బానిస అవుతున్నారనే దానిపైన, ఆన్లైన్లో జరిగే ఆర్థిక మోసాలు అనగా జాబ్ ఇప్పిస్తామని, లోన్లు ఇప్పిస్తామని, మనకు వచ్చిన ఫోన్ కాల్స్ ఓటిపి చెప్పమని ఈ విధంగా ఆన్లైన్లో డబ్బులు పోగొట్టుకున్న బాధితులు గురించి స్టేజ్ ప్రోగ్రామ్ పై ఎల్ఈడి స్క్రీన్ నందు గంజాయి బారిన పడిన యువత ఎలా చెడిపోతున్నారు దాని గురించి , ఆన్లైన్ / సైబర్ నేరాలు గురించి వీడియోలు ప్లే చేసామని అన్నారు. సదరు సైబర్ నేరాలు, గంజాయి మరియు డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని అలాగే మహిళలు విడిగా వెళ్ళేటప్పుడు. అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఈ సందర్భంగా వివరించారు ఎటువంటి అనుమానం వచ్చిన పోలీసులు హెల్ప్ లైన్ కు ఫోన్ చేయాలని ఆయన మహిళలకు సూచించారు . ఏఎస్ఐ లంక శ్రీనివాసరావు . హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావు. కానిస్టేబుల్ నరేష్. మహిళా కానిస్టేబుల్ పద్మ జయలక్ష్మి తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

### -ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు.

**పాయకరావుపేట ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్.**

పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7వ తేదీన చేపట్టిన లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నాంగి నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో సమావేశాలు పూర్తిచేసుకుని తిరిగి హైదరాబాద్ వెళుతున్న జాతీయ నాయకులు మున్నం గి నాగరాజును మాదిగ రక్షణ పోరాట సమితి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తుమ్మలపల్లి కుమార్, పాయకరావుపేట గ్రామ పంచాయితీ వార్డ్ మెంబర్ తుమ్మలపల్లి సతీష్, సీనియర్ నాయకులు గంపల బాబురావు, డప్పు కళాకారులు ద్రాక్షారపు రాజేష్, మార్త తేజ లు స్థానిక వై జంక్షన్ వద్ద ఆయనను స్వాగతిస్తూ సాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా టిఎల్ఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన డప్పులను జాతీయ నాయకులు నాగరాజు చేతుల మీదగా డప్పు కళాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మోర్త అబ్బులు, ఆరుగుల కృష్ణ,తుమ్మలపల్లి సురేష్,ఉల్లంపర్తి ప్రసాద్, చింటూ,ఎత్తుల మణి కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరుల శాశ్వతనిధికి 1,50,000/ విరాళం

### - పెంటకోట విజయ్, అజయ్



**మునగపాక ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయానికి ధూప, దీప, నైవేద్యములు నిమిత్తం( శాశ్వత నిధి) గౌరీ పరమేశ్వరుల వ్యవస్థాపకులు కీర్తిశేషులు పెంటకోట ఆదినారాయణ మనవళ్లు అయినా పెంటకోట ఆదినారాయణ కుమారులు పెంటకోట విజయ్ అజయ్ 1,00,116/ విరాళంగా అందజేశారు,మరియు అలాగే శ్రీ సీతారాములవారి ప్రతి యాట నిర్వహించబోయే శ్రీరామనవమి కళ్యాణ నిమిత్తం 50,116/విరాళంగా అందజేశారు, ఈ సందర్భంగా పెంటకోట విజయ్ అజయ్ మాట్లాడుతూ శ్రీ సీతారాములు, గౌరీ పరమేశ్వరులకు మా వంశపారపర్యంగా మా కుటుంబీకులు భగవంతునికి ధూప దీప నైవేద్యములతో సేవ చేసుకుంటూ,అందరూ బాగుండాలని, అందులో మా కుటుంబం ఉండాలని ఆశిస్తూ గ్రామస్తులు ప్రజలు సహాయ,సహకారాలతో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు బొడ్డేడ ప్రసాద్, పెంటకోట ఆదినారాయణ, ఆడారిఅప్పలనాయుడు, పొలిమేర కృష్ణ, పెంటకోట శ్రీనివాసరావు, ఆడారి సూర్యచంద్రరావు, ఆడారి అచ్చం నాయుడు, ఆడారి కాశి బాబు,పెంటకోట వెంకటి,పెంటకోట రేవంత్,పెంటకోట రికిల్, ఎస్ ఎస్ వి దేవి, మరియు గౌరీ యూత్ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు

## అతి మారు మూల ప్రాంతాలలో విద్యార్థుల కు గర్భిణీలకు వైద్య పరీక్షలు.





**కొయ్యూరు ఫిబ్రవరి 1మేజర్ న్యూస్ :**

యూ చీడిపాలెం పీహెచ్సీ పరిధిలోని అతి మారుమూల ప్రాంతాలైన ఎర్రగొండ,మర్రిపాకలు గ్రామాలలో శనివారం మెడికల్ క్యాంపులు నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపులో భాగంగా ఎర్రగొండ ఎంపీపీ పాఠశాలలో విద్యార్థుల రక్త నమూనాలను సేకరించి పలు పరిక్ష లు,హెచ్ బి స్క్రీనింగ్, జ్వరపరీక్షలు చేశారు. అనంతరం వారికి మందులు అందజేశారు.అలాగే గర్భిణీ స్త్రీలు బర్త్ వెయిటింగ్ హాల్లో ముందస్తు ప్రవేశం వల్ల మాతా శిశు మరణాలను అరికట్టవచ్చని యు,చీడి పాలెం పీహెచ్సీ డాక్టర్ జయప్రకాష్ తెలియజేసారు.

## సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలుకూర్చే బడ్జెట్.

### -మంత్రి కొండపల్లి శ్రీనివాస్.





దత్తిరాజేరు (మేజర్ న్యూస్):

సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు చేకూరేలా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ను ప్రవేశపెట్టారని రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం తన కార్యాలయంలో పత్రిక విడుదల చేశారు. కేంద్ర బడ్జెట్ లో ఏపీకి సముచిత స్థానం కల్పించారని, వికసిత్ భారత్ విజన్ ప్రతిబింబించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. ముఖ్యంగా ఎం ఎస్ ఎం ఈలు, చిన్న పరిశ్రమలకు అపన్నహస్తానని అందించిన బడ్జెట్ అన్నారు. జలజీవన్ మిషన్ పథకాన్ని పొడిగించి ఏపీకి ప్రయోజనం కల్పించడం జరిగిందన్నారు. అలాగే ఉద్యోగ వర్గాలకు 12.75 లక్షలు ఆదాయం వరకు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని ఇది చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. యువతర ఆలోచనను, స్టార్ట ప్ లను లబ్ధి చేకూరనుందని, ఎంఎస్ఎమ్ఈలకు ఇచ్చే రుణాలు ఐదు కోట్ల నుండి 10 కోట్లకు, స్టార్ట ప్ లకు 10 కోట్లు 20 కోట్లకు పెంచడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ కు లబ్ధి చేకూరనుందని ఆశా భావం వ్యక్తం చేశారు.

## ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### -భాగం గోపాలరావు

**భీమునిపట్నం, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ :**



వినియోగదారులను మోసం చేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలపై ప్రభుత్వం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మాలమహానాడు వ్యవస్థాపకులు భాగం గోపాలరావు అన్నారు. శనివారం తగరపువలస ప్రెస్ క్లబ్ లో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో ప్రజలకు కొనుగోలు శక్తి లేకపోయినా వస్తు వినియోగం పెరిగి పోవడం వలన దేశంలోని బడా కంపెనీలు వస్తువులు దిగుమతి చేస్తున్నాయని అన్నారు. ప్రతి సామాన్యుడు వాడే వాషింగ్ మిషన్, ఫ్రిడ్జ్, బైక్ వంటి ఇతరత్రా వస్తువులపై ఫైనాన్స్ కంపెనీలు సామాన్య ప్రజలకు రుణాలు మంజూరు చేయడం చేస్తుంటాయి అయితే సామాన్య ప్రజల యొక్క వీక్నెస్ తెలుసుకున్న ప్రైవేట్ సంస్థలు మోటార్ కంపెనీలు ఏకమయ్యి ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు వినియోగదారులతో దాదాపు 20 నుండి 30 పేపర్స్ పై సంతకాలు పెట్టించుకుని లోన్లు ఇస్తారని షోరూమ్స్ వాళ్లు వినియోగదారులతో కొంత సొమ్ము కట్టించుకొని మిగతా సొమ్మును నెల నెల వాయిదాలు కట్టవచ్చని చెబుతారు అయితే ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ వారు వినియోగదారుల నుండి డబ్బులు వసూలు చేయడానికి రికవరీ ఏజెంట్లు నియమించి ఆ ఏజెంట్ల ద్వారా నెలసరి వాయిదాలు తీసుకుంటారని ఒకవేళ ఒక నెల వాయిదా కట్టకపోతే బండి సీజ్ చేస్తారని అలాంటప్పుడు వినియోగదారుడు కట్టిన డౌన్ పేమెంట్ కూడా పోతుందని వినియోగదారుడు ఎక్కడో అప్పు చేసుకుని తెచ్చుకున్న డబ్బు పోయి అన్యాయం అవుతున్నాడని వినియోగదారుడు నెలసరి వాయిదాల డబ్బు పోతుందని కట్టిన కట్టిన డౌన్ పేమెంట్ పోయి అన్యాయం అవుతున్నాడని కనుక ప్రభుత్వం ఇలాంటి ప్రైవేట్ ఫైనాన్స్ నిఘా ఉంచాలని అలాగే ముత్తూట్ మరియు మనప్పురం వంటి ఫైనాన్స్ సంస్థలు మహిళలు నగలు తాకట్టు పెట్టుకొని అధిక వడ్డీ పేరుతో వినియోగదారుల నడ్డి విరుస్తున్నాయని ఇలాంటి ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో చాలామంది ఇలా మోసపోయారని ప్రైవేట్ సంస్థల్లో ఫైనాన్స్ తీసుకున్న వారంతా మధ్యతరగతి దిగువున్నవారేనని ఆరోగ్యం సరిగా లేక నో మరే ఇతరకారణం చేతను ఒకటి రెండు నెలలు కట్టకపోయినచో ఓవర్ డ్యూ పేరుతో అధిక వడ్డీ వేసి రెండు నెలలు దాటితే మోటార్ బైకులు కూడా సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పై సమస్యను రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడుతామని అన్నారు ఈ సమావేశంలో భీమిలి నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు బోని సన్నిబాబు, ఉత్తరాంధ్ర కన్వీనర్ మామిడి వెంకట శివ, విశాఖ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ కుమార్, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి సియాద్రి రాంబాబు, భీమునిపట్నం టౌన్ అధ్యక్షులు ఉప్పాడ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్: టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున



**చీపురుపల్లి, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్:**

కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్టు అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున అభిప్రాయపడ్డారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మహిళలు, పేదలు, మధ్య తరగతి, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం మధ్య తరగతి వర్గానికి, ఉద్యోగులకు చారిత్రాత్మక నిర్ణయమని కేంద్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ నిర్ణయం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆహ్వానించాల్సిందేనన్నారు. ప్రత్యేకించి రాష్ట్రానికి ఊపిరి పోసే విశాఖ స్టీల్ ప్లాంటుకు రూ. 3,255 కోట్లు నిధుల కేటాయింపుతో పాటు పోలవరం, విశాఖ పోర్టుకు నిధులు మంజూరు చేయడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణాలకు నిధులు ఇవ్వడం రాష్టంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రైతులకు మరింత భరోసానిచ్చేలా కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతూ కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి కుళాయి నీరు అందించే జలజీవన్ మిషన్ పనులకు 2028 వరకు పొడిగించడం వలన జిల్లాలో పూర్తి కాని పనులు పూర్తిస్థాయిలో చేయడానికి అవకాశం దక్కిందన్నారు. రాష్ట్రానికి నిధుల కేటాయింపులు జరిగేలా ఆది నుంచి చొరవ చూపించిన సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు అంతా రుణపడి ఉంటామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి మాటను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్న సంగతిని ఈ సందర్భంగా నాగార్జున గుర్తు చేశారు. కాగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు, బీజేపీ చీపురుపల్లి నియోజకవర్గ కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావులు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడంలో రికార్డు సృష్టించారన్నారు. పేద, మధ్యతరగతి, చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ఊరట నిచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్ ద్వారా అవకాశం కలిగిందని పేర్కొన్నారు. ఈ దఫా బడ్జెట్లో వేతన జీవులకు భారీ ఊరట లభించిందని అన్నారు.

# ఖాదర్ బాబాకు సిఎం చంద్రబాబు చాదర్ సమర్పణ



**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ :**

విశ్వశాంతి దూత హుజూర్ హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా వారి 66వ ఉరుసు మహోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పవిత్ర చాదర్ ను సమర్పించారు. విజయనగరం బాబామెట్ట ఖాదర్ దర్గా, దర్బార్ పుణ్య క్షేత్రంలో ఈనెల 8,9,10 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ ఉరుసు మహోత్సవాలు జరగనున్నాయి. దర్గా దర్బార్ షరీఫ్ సంప్రదాయం ప్రకారం ధర్మకర్త(ముతవల్లి) డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబు విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి ఉరుసు ఉత్సవాల ఆహ్వాన పత్రికను, ఖాదర్ బాబా దర్గా చిత్ర పటాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హజరత్ ఖాదర్ బాబాకు పవిత్ర చాదర్ ను సమర్పించి, దాన్ని ధర్మకర్త ఖలీల్ బాబు అందచేశారు. ఖాదర్ బాబా దర్బార్ లో జరుగుతున్న నిత్యాన్నదాన క్రతువుని, ఖలీల్ బాబు అందిస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవలను గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన్ని అభినందించారు. రాష్ట్ర ప్రజలు శాంతి సామరస్యతతో జీవించాలని ఆకాంక్షిస్తూ దర్గాలో ప్రార్థనలు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

# ఖాదర్ బాబా ఉరుసు ఉత్సవాలకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి ఆహ్వానం..





**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి1 , మేజర్ న్యూస్:**

విశ్వశాంతి దూత హుజూర్ హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా వారి 66వ ఉరుసు మహోత్సవాలకు రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ ను ఆహ్వానిస్తూ ఖాదర్ బాబా దర్గా దర్బార్ ముతవల్లి డాక్టర్ ఎండీ ఖలీల్ బాబు ఆహ్వాన పత్రికను అందచేశారు. విజయనగరం బాబామెట్ట ఖాదర్ దర్గా, దర్బార్ పుణ్య క్షేత్రంలో ఈనెల 8,9,10 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ ఉరుసు మహోత్సవాలు జరగనున్నాయి. దర్గా దర్బార్ షరీఫ్ సంప్రదాయం ప్రకారం ధర్మకర్త(ముతవల్లి) డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబు విజయవాడ తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఖలీల్ బాబు ఉరుసు మహోత్సవాల విశిష్టతను వివరించారు. బాబామెట్ట ఖాదర్ బాబా దర్గా దర్బార్ లో జరుగుతున్న నిత్యాన్నదాన క్రతువుని గూర్చి, ఎటికే వెలుగు సంస్థ ద్వారా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు గురించి తెలుసుకున్న మంత్రి లోకేష్ బాబు సామాజిక వేత్త ఖలీల్ బాబు సేవలను అభినందించారు. రాష్ట్ర ప్రజలు శాంతి సామరస్యతతో జీవించాలని ఆకాంక్షిస్తూ దర్గాలో ప్రార్థనలు చేయాలని మంత్రి లోకేష్ బాబు కోరారు.

# విద్యార్థిని లలిత కు అభినందనలు..

**నక్కపల్లి,ఫిబ్రవరి1, మేజర్ న్యూస్**



నక్కపల్లి,రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అక్కడ ఏర్పాటుచేసిన పెరేడ్లో భాగస్వామురాలైన నక్కపల్లి గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థిని లలిత ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా లలితను అభినందిస్తూ మెరిట్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ వేడుకల్లో రాష్ట్ర స్థాయిలో ఉన్న గురుకుల పాఠశాల విద్యార్థులు ఒక్కొక్క పాఠశాల నుంచి ఒక్కొక్కరు హాజరయ్యారని వారిలో లలితకు ప్రథమ స్థానం వచ్చిందని ప్రిన్సిపల్ సువర్ణ కుమారి అభినందిస్తూ చెప్పారు. ఇటువంటి గొప్ప అవకాశం మా పాఠశాల గ్రామం సంతోషంగా ఉందని ఆమె అన్నారు.

# గ్రామాలలో బెల్ట్ షాపులు పై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు.



**సీతానగరం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్.**

సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సీతానగరం . బలిజిపేట మండల పరిధిలోని గ్రామాలలో బెల్ట్ షాపులు పై దాడులు నిర్వహించగా గంగాడ గ్రామం లో ఏడు మద్యం సీసాలతో ఒక వ్యక్తిని . సీతానగరం మండలం లో బూర్జ గ్రామం పది మద్యం బాటిల్తో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ డి పద్మావతి తెలిపారు ఈ మేరకు ఆమె మాట్లాడుతూ కిందటి సంవత్సరం అక్టోబర్ 16వ తేదీ నుండి జనవరి ఒకటో తేదీ వరకు సీతానగరం మండలంలో 30 బెల్ట్ కేసులు 30 మంది ముద్దాయలు 401 మద్యం సీసాలు . బలిజిపేట మండలంలో 21 బెల్ట్ కేసులు 21 ముద్దాయిలు 294 మద్యం సీసాలు, గరుగుబిల్లి మండల లో 14 బెల్ట్ కేసులు 14 ముద్దాయిలు, 159 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని . ఎవరైనా గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్మకాలు, . నాటుసారాయి విక్రయాలు , . గంజాయి విక్రయాలు చేసినచో 14405 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు. ఈ దాడులలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై . సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రులే ఆది గురువులు





**తగరపువలస, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ :**

స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ షేక్ షర్మిల ఆధ్వర్యంలో పాఠశాల నిర్వహణ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ షేక్ షర్మిల మాట్లాడుతూ ఇప్పటివరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేసిన రెడ్డిపల్లి అప్పలరాజు ఇటీవల చిట్టివలస జి.వి.యం.సి అంబేద్కర్ ఉన్నత పాఠశాల కు స్కూల్ అసిస్టెంట్ తెలుగు కు పదోన్నతి పై వెళ్లారని తిరిగి ఇదే పాఠశాలలో వార్షిక సంవత్సరం చివరి రోజు వరకు పనిచేస్తారని, ఆయన తర్వాత సీనియర్ ఉపాధ్యాయుడు నరహరిశెట్టి రమేష్ ప్రధానోపాధ్యాయుడుగా బాధ్యతలు నిర్వర్తిస్తారని తెలియజేశారు. పాఠశాలను ఎంతో అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ పాఠశాల ఎన్రోల్మెంట్ పెంచి మంచి పేరు తీసుకొచ్చిన రెడ్డిపల్లి అప్పలరాజును ప్రతి ఒక్కరూ కొనియాడారు. తన సాయి-సంహిత ట్రస్ట్ ద్వారా ఎంతో మందిని ఆదుకున్నారని తెలియజేశారు. అజాతశత్రువుగా, పరోపకారిగా అందరికీ తలలో నాలుకగా ఉండేవారని పదోన్నతి పై వెళ్లడం సంతోషంగా ఉన్నప్పటికీని ఆయన చేసిన సేవలు మరిచిపోలేమని పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు తెలియజేశారు. నూతనంగా ప్రధానోపాధ్యాయుడుగా బాధ్యతలు స్వీకరించిన నరహరిశెట్టి రమేష్ అందరి సహకారంతో పాఠశాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని అభినందించారు. ఇటీవల ముగిసిన ఫార్మేటివ్ అసెస్మెంట్ 3 పరీక్ష ఫలితాల గురించి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించారు. రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులే ఆది గురువులని ఇంటిదగ్గర తమ పిల్లలను బాధ్యతతో ఉండేలా తీర్చిదిద్దాలని దానికి ఉపాధ్యాయులు తమ వంతు పూర్తి సహకారం అందిస్తారని ఇప్పటివరకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయులు బుగత మల్లిక, ఈగల సంజీవి పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పుణ్యవతి, శాంతి కుమారి, నిరూషారాణి, శ్రీదేవి, వరలక్ష్మి, ఆదిలక్ష్మి ఛాత్రోపాధ్యాయులు రాహేలు, కృష్ణవేణి, స్రవంతి తదితరులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫీజు పోరుపేరుతో జగన్ ధర్నాకు పిలుపునివ్వడం సిగ్గుచేటు



**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి 01 , మేజర్ న్యూస్:**

గత వైకాపా ప్రభుత్వంలో 2000 కోట్లు బకాయిలు పెండింగ్ పెట్టి, విద్యార్థుల భవిష్యత్ నాశనం చేసిన ఘనత జగన్ దే టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెవర భరత్ అన్నారు. శనివారం నాడు టిడిపి కార్యాలయం అశోక్ బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలలకే 788 కోట్లు విడుదల చేసి,9 లక్షల మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్ దే అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో విడుదలవారీగా తొమ్మిది లక్షల మందికే ఫీజు రీయింబర్స్మెంట్, ఫలితంగా అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. జగన్ ఉనికి కోసమే ఫీజు పోరు కార్యక్రమన్నారు. జగన్ ఫీజు పోరు రోడ్డుపై కొచ్చి దొంగ నాటకాలు ఆడితే విద్యార్థులు తరిమికొట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ గెదెల సతీష్, నాయకులు మైలపిల్లి వాసు, కోరాడ రామకృష్ణ, సుధీర్, విజయ్, మన్మథ్, ప్రసాద్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# అవంతిలో నేడు " ప్రగ్యాన్ 2కె25 " పోలీ ఫెస్ట్

**తగరపువలస, ఫిబ్రవరి 01,మేజర్ న్యూస్ :**

అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ( అటానమస్ ), తగరపువలస క్యాంపస్లో " ప్రగ్యాన్ 2కె25 " పోలీ ఫెస్ట్ సాంకేతికత కార్యక్రమమును నేడు అవంతి కళాశాలల చైర్మన్, మాజీ మంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు ప్రారంభిస్తారు . ఈ సాంకేతికత నైపుణ్య ప్రదర్శనలకు వివిధ కళాశాలలు నుండి విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రయోగాలపైన దిశా నిర్దేశం చేయనున్నారు, అలాగే మారుతున్న సమాజములో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు ఈ సాంకేతిక ఉత్సవములో ఉపదేశిస్తారు. ఈ సాంకేతిక ఉత్సవంలో ఓపెన్ హౌస్, ప్రాజెక్ట్ ఎక్స్పో మరియు మోడల్ పోలిసెట్ ఎగ్జామ్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఉన్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రములను అందచేయనున్నారు. గ్రామీణ ప్రాంతములో వున్న పేద విద్యార్థులు అందరూ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఆకాక్షించారు.

# నిర్మలమ్మ మాయా బడ్జెట్లో ఆంధ్రా ప్రజల చెవుల్లో కమలం పుష్పాలు.

## -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ విమర్శ

**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి 1 , మేజర్ న్యూస్ :**



పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ వార్షిక మాయా బడ్జెట్ లో దేశప్రజల ఆర్థిక ప్రయోజనాల ప్రాధాన్యత కంటే కార్పొరేట్ల ఆర్థిక ప్రయోజనాలకె అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజల చెవుల్లో కమలం పుష్పాలు పెట్టారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ విమర్శించారు. శనివారం పార్లిమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ పై సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ అమర్ భవన్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు కానీ, వ్యవసాయ రంగానికి ఆర్థిక సాయంలో నిబద్ధత లేదు కానీ 30 వేలు వరకు క్రెడిట్ కార్డులు అనే ప్రకటన హాస్యాస్పదం అన్నారు. పవన్ కళ్యాణ్ కి చేతిలో పదవి ఉంటే ఆంధ్రప్రదేశ్ కి కేంద్రం నుంచి అన్యాయం జరగనివ్వరు అని కళలుగన్న ఆంధ్ర ప్రజలు కళలు చెదిరిపోయాయినట్టే అని విమర్శించారు. ఈ బడ్జెట్ చూసి చంద్రబాబు పవన్ లు సిగ్గుపడాలన్నారు. ప్రశ్నించే అవకాశం కానీ మోడీ నీ అడిగే ధైర్యం బాబు, పవన్ లకు లేదు అని అన్నారు. ఆదాయం పన్ను రాయితీలు ఇచ్చామని గొప్పలు పోతున్నారు కానీ స్లాబులు విధించి పేద, మధ్య తరగతి ప్రజల రక్తమాంసాల కోసం పన్నుల వసూళ్లలో సరికొత్త మార్పులు చేశారు దానివలన పెరిగే ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు జేబులు ఖాళీ అవ్వడం ఖాయం అని అన్నారు. ఈ బడ్జెట్ కేవలం త్వరలో జరిగబోయే ఢిల్లీ, బీహార్ రాష్ట్రాల ఎన్నికల నేపథ్యం మాత్రమే అని విమర్శించారు. ఇప్పటికే దేశంలో వివిధ రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉపాధి లేక పట్టణాలకు వలసలు వెళుతున్నారని కనీసం ఉపాధి హామీ చట్టానికి నిధులు సరిగ్గా కేటాయించలేదు అని అన్నారు. ఈ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర జరుగుతుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ కు మొండి చెయ్యి చూపించారని రాజధానికి నిధులు లేవు, ప్రత్యేక హెూదా ఊసే లేదు కనీసం ఆంధ్ర ఎంపీలు ఉలుకు పలుకు లేదు, పవన్ కళ్యాణ్ జూలు విదిలింపు లేదు అని విమర్శించారు. వస్తు సేవల పన్ను పెట్రోల్, డీజిల్ రేట్లు, వంట గ్యాస్ ధరలు తగ్గించలేదు దీంతో సామాన్యుడికి పెను భారంగా మారుతుందన్నారు. మరొకసారి ఈ బడ్జెట్లో కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు నిర్మలమ్మ ఫుల్ మీల్స్ పెట్టారనీ అశోక్ ఘాటైన విమర్శలు చేశారు.

# స్నేహితుడే..కాల యముడయ్యాడు

## -అనుమానం తో కడతేర్చాడు.



**పలాస,ఫిబ్రవరి 01,మేజర్ న్యూస్.**

స్నేహితుడే కాల యముడు అయ్యాడు. అనుమానంతో ఓ నిండు ప్రాణాన్ని కడ తేర్చాడు.వారిద్దరూ స్నేహితులు.. పక్కపక్క జీడి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు. జీడి యాజమాన్యం కేటాయించిన ఇళ్లల్లో నివాసం ఉంటూ కలిసిమెలిసి తిరిగేవారు.ఒకడు అవివాహితుడు మరొకడు భార్య పిల్లలతో కాపురం చేస్తున్నాడు.ఈ క్రమం లో అవివాహితుడు స్నేహితుడు భార్యతో చనువుగా,సన్నిహితంగా ఉండడంతో వీరిద్దరికీ అక్రమ సంబంధం ఉందని అనుమానించాడు.స్నేహితుడితో మంచిగా ఉండి వాడిని ఏదో ఒక విధంగా హతమార్చాలని భావించాడు. అనుకునే విధంగా ఇద్దరూ కలిసి త్రాగేందుకు బయలుదేరారు.తిరుగు ప్రయాణంలో ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం ఇనుప రాడ్డు తో తలపై మోదీ స్నేహితుడిని హతమార్చాడు.ఎవరికి అనుమానం రాకుండా మృతదేహాన్ని తుప్పల్లో పడేసాడు. పోలీసులు రంగ ప్రవేశం తో దారుణాన్ని వివరించి చివరకు కటకటాలు లెక్కిస్తున్నాడు. ఈ సంఘటనపై శనివారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి కె. వెంకట అప్పారావు వివరాలను వెల్లడించారు.కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధి కోసంగి పురం ప్రాంతంలో ఒక యువకుడు అనుమానాస్పద స్థితిలో గాయాలతో మృతి చెందాడని సమాచారం రావడంతో ప్రాథమిక దర్యాప్తు చేయగా అది హత్యగా భావించి ఆ కోణంలో దర్యాప్తు చేయగా సాక్షాధారాలు లభించాయని తెలిపారు.మృతుడు పారిశ్రామిక వాడ ప్రాంతంలో జీడీ కార్మికునిగా పనిచేస్తున్న కామిటి శ్రీనివాస్ గా గుర్తించామన్నారు. కాశీబుగ్గ హరిజన వీధికి చెందిన శ్రీనివాస్ తల్లి నీలమ్మ తో కలిసి జీడి యజమాని కేటాయించిన ఇళ్లల్లో నివాసముంటున్నారు.మధ్యప్రదేశ్ జబల్పూర్ కు చెందినవారు జాన్ మందస మండలం డాల్ కాయ్ గ్రామానికి చెందిన రేవతిని పెళ్లి చేసుకుని ఇద్దరు పిల్లలతో పారిశ్రామిక వాడ ప్రాంతంలోనే నివాసం ఉంటున్నాడు. శ్రీనివాస్, జాన్ లు స్నేహితులు కావడంతో లోడింగ్ అన్ లోడింగ్ పనులకు వెళ్తుండేవారని ఒకరి ఇంటికి ఒకరు వెళ్తూ భోజనాలు కూడా కలిసిమెలిసి చేసుకునే సాన్నిహిత్యంతో ఉండేవారని డి.ఎస్.పి తెలిపారు.జాన్ భార్యతో శ్రీనివాస్ సన్నిహితంగా ఉండడంతో వీరిద్దరికి అక్రమ సంబంధం ఉందని జాన్ భావించాడని తెలిపారు.ఇది మనసులో ఉంచుకుని అవకాశం దొరికినప్పుడు శ్రీనివాస్ ను హత్య చేసేందుకు ప్రణాళిక రచించినట్లు తెలిపారు. గత నెల 24వ తేదీన ఇద్దరు స్నేహితుల కలిసి కోసంగిపురం వైపు వెళ్లి సారా తాగి తిరిగి వస్తున్న సమయంలో జగనన్న కాలనీ వద్ద వాటర్ పైప్ తీసుకుని శ్రీనివాస్ ను ఎలాగైనా చంపేయాలని ఉద్దేశంతో ఇద్దరు గొడవపడ్డారు. ఒకరిపై ఒకరు పిడిగుద్దులు వేసుకుంటూ అదును చూసి జాన్ చేతుల్లో ఉన్న రాడ్డుతో శ్రీనివాస్ ముఖం పైన భుజం పైన తీవ్రంగా గాయపరిచాడు. అప్పటికి మృతి చెందకపోతే కసి తీరా కొట్టడంతో శ్రీనివాస్ మృతి చెందాడు. దీన్ని నిర్ధారించుకున్న జాన్ మృతదేహాన్ని వదిలి పరారయ్యాడు.జరిగిన విషయాన్ని ఎవరికి తెలియజేయకుండా మరుసటి రోజు కూడా సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి నిర్ధారించుకున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృత దేహాన్ని పలాస ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారని తెలిపారు. శ్రీనివాస్ తల్లి నీలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. శనివారం కోసంగిపురం పంచాయతీ కార్యదర్శి వద్ద ముద్దాయి జాన్ లొంగిపోయి నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు.పంచాయతీ కార్యదర్శి జాన్ ను పోలీసులకు అప్పగించారని తెలిపారు. ఈ కేసును కాశీబుగ్గ సీఐ సూర్యనారాయణ దర్యాప్తు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో హెచ్ సి శ్రీను, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ పై 5 న వైసిపి నిరసన.

### -రూ.3900 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి.
### -పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ.

**అనకాపల్లి, జనవరి 31, మేజర్ న్యూస్:** విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక రింగ్ రోడ్ లోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షులు బూడి ముత్యాలయుడు, పార్లమెంట్ పరిశీలకులు కరణం ధర్మశ్రీ పాల్గొని సంయుక్తంగా బకాయిలు విడుదల చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడి పిలుపు మేరకు ఈ నెల 5 న వైసిపి రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. సుమారు 3900 కోట్ల రూపాయలు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ఫీజులు చెల్లించాల్సి ఉందన్నారు. కానీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. దీనివల్ల కాలేజీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై తీవ్రమైన ఒత్తిడి వస్తుందన్నారు. అనేకమంది ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడం వల్ల విద్య ఆపేసి పనుల్లోకి పోవలసిన దుస్థితి నెలకొందన్నారు. దీనిపై నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల ఐదున జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కార్యాలయాల వద్ద నిరసన తెలియజేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా వారికి వినతిపత్రం అందజేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం పాతాళంలోకి తొక్కుతుందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే జోక్యం చేసుకుని బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే దశలవారీగా ఆందోళన చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, యువ నాయకులు మలసాల కుమార్ రాజా, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, కశింకోట మండల నాయకులు మలసాల కిషోర్, జాజుల రమేష్, కేయం నాయుడు, బీశెట్టి జగన్, పీలా రాంబాబు, గైపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత.



**పరవాడ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును జనసేన పార్టీ మండల ఇన్చార్జ్ పంచకర్ల ప్రసాద్ బాధితునికి శనివారం ఉదయం అందజేశారు. పరవాడ గ్రామానికి చెందిన సబ్బవరపు పైడం నాయుడు అనారోగ్యం బారిన పడడంతో అతని కుటుంబ సభ్యులు ఖర్చుతో కూడిన వైద్యం చేయించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహకారం అందజేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును అభ్యర్థించారు. దీంతో బాధితుని దరఖాస్తు పరిశీలించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ "3,60,000 వేలు నగదును మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును పైడం నాయుడు దంపతులకు అందజేశారు. చెక్కు మంజూరు చేయడంలో సహకరించిన తనతోపాటు పదో తరగతి చదువుకున్న క్లాస్మేట్ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగుడి రామ గోవిందరావు, పైలా రాము, ఎమ్మెల్యే పంచకర్లకు, సహచర పూర్వ విద్యార్థులకు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడుకు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు తదితరులకు ఈ సందర్భంగా పైడం నాయుడు దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహచర పూర్వ విద్యార్థులు, తిరిగి లోకేష్ రెడ్డి గోపి స్థానిక ఉమ్మడి కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తోటి ప్రయాణికురాలు వద్ద నగదు కాజేసిన పాత నేరస్తురాలు అరెస్టు



**రావికమతం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :** ఆటోలో ప్రయాణిస్తున్న తోటి మహిళా బ్యాగు నుంచి నగదు కాజేసిన పాత నేరస్థురాలను అరెస్ట్ చేసామని కొత్తకోట ఎస్సై ఎం.శ్రీనివాస్ తెలిపారు దొండపూడి గ్రామానికి చెందిన గంపా సత్యవతి శనివారం లక్ష రూపాయలు నగదు బ్యాంకు నుంచి డ్రా చేసి నక్కపల్లి మండలం ఉద్దండపురం వెళ్లేందుకు దొడ్డపుడిలో ఆటో ఎక్కింది. రోలుగుంట మండలం నిండుగొండ గ్రామానికి ఆటో చేరుకునేసరికి అర్జెంటు పని ఉందని సత్యవతిని మధ్యలోనే నిండుగొండ వద్ద ఆటో డ్రైవర్ దింపేశారు. అనుమానంతో బాధితురాలు బ్యాగు చూసుకోగా నగదు మాయమైంది. దీంతో ఆమె లబోదిబోమంటూ కొత్తకోట ఎస్సై వద్ద గోడు వెళ్ళ బుచ్చుకుంది. తక్షణం రంగంలోకి దిగిన ఎస్సై ఎం శ్రీనివాస్ స్టేషన్ లో ఉన్న పాత నేరస్తుల ఫోటోలను బాధితరాలుకు చూపించారు. ఆటోలో మహిళ మాస్క్ వేసుకొని ఉందని తెలపడంతో సాంకేతిక పరిజ్ఞానంతో మాస్క్ ను ఎస్సై పాత నేరస్తులకు అమర్చారు . దీంతో బాధితురాలు తనతో ప్రయాణిస్తున్న ఒక మహిళ ఫోటోను గుర్తించారు. ఈ ఆధారంతో తన సిబ్బందితో సహా సంబంధిత మహిళ చిరునామాకు వి మాడుగుల కు తరలి వెళ్లి పోగొట్టుకున్న నగదు ను గుర్తించి నగదు స్వాధీనం చేసుకొని ఆమెను అదుపులోకి తీసుకున్నారు. పోగొట్టుకున్న సొమ్ము రెండు గంటల్లోగా రికవరీ చేసిన ఎస్సై ఎం శ్రీనివాస్ ను బాధిత కుటుంబంతోపాటు దొండపూడి కొత్తకోట గ్రామస్తులు కొనియాడారు.

## రోడ్డు పరిశీలిస్తున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

**పరవాడ,ఫిబ్రవరి1, మేజర్ న్యూస్**



మండలంలో గల పెదముషిడివాడ పంచాయతీ కార్యాలయం నుండి విజయరాంపురం వెళ్లే రోడ్డు మార్గంలో జరుగుతున్న రోడ్డు పనులను పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు దగ్గరుండి పరిశీలించారు. సుమారుగా 25 సంవత్సరాల నుంచి ఈ రోడ్డు వలన విజయరాంపురం గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు.ఎన్నికల సమయంలో ఈ రోడ్డు వేసే బాధ్యత నేను తీసుకుంటాను అని ఆ రోజు మాటిచ్చారు. ఇప్పుడు నిరూపించుకున్నారు. ఆ గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఈ భోనంగి సర్పంచ్ బొడ్డపు శ్రీనివాసరావు ,ఉమ్మడి ఎన్ డి ఎ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సమర్థవంతంగా పింఛన్లు పంపిణీ..





**నక్కపల్లి :మేజర్ న్యూస్ ,ఫిబ్రవరి 1:** మండలంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన సూచన మేరకు అన్ని గ్రామాల్లో పింఛన్దారులకు పింఛన్లు అందజేసేందుకు తెల్లవారుజామున 5:00కి అధికారులు వారి ఇళ్ల ముందు ప్రత్యక్షమయ్యారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మొట్టమొదటిగా ఉపమాక పంచాయతీ పరిధిలో వృద్ధులకు తెల్లవారుజామున ఐదు గంటలకే పింఛన్ అందజేశారు. అనంతరం అన్ని గ్రామాల్లో పింఛన్లు పంపిణీ ప్రారంభమైంది. ఇది ఇలా ఉండగా మండల పరిషత్ కార్యాలయం నుంచి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, లతోపాటు కార్యదర్శులు మూర్తి, పివిపి రాజశేఖర్, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ మూర్తి, తదితరులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పింఛన్లు పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అనేది ప్రత్యేకమైన సెల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. సాయంత్రానికి సుమారు 90 శాతం మొదటిరోజు పింఛన్లు పంపిణీ పూర్తి చేశారు. అన్ని గ్రామాల్లో అన్ని విభాగాలకు చెందిన అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది సంయుక్తంగా పింఛన్లు అందేటట్లు చొరవ చూపడం పట్ల ఎండిఓ దెందుకూరు సీతారామరాజు అభినందించారు. మిగతా వారికి మూడో తేదీ వరకు సమయం ఉండడం వలన అందజేస్తామని, ప్రధానంగా వారు అందుబాటులో లేకపోవడం వలన తప్ప లేకపోతే నూటికి నూరు శాతం పూర్తి చేసే వాళ్లమని చెప్పారు. ఆయనతోపాటు ఉప్మాక పంచాయతీ కార్యదర్శి ఉన్నారు

## రెట్టింపు పెన్షన్లు... రెట్టింపు సంక్షేమం

### -సారవకోట మండల టిడిపి అధ్యక్షుడు కత్తి'రి



**సారవకోట ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాలు మేరకు సారవకోట మండలంలో గుమ్మపాడు, అక్కివలస, గోపాలపురం, చీడిపూడి, భద్రి, లక్ష్మీపురం తదితర గ్రామల్లో 'ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ' కార్యక్రమంలో పాల్గొన్న సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ. పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టింది తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని ఆ విధానం ద్వారా భారీగా నగదు సహాయాన్ని లక్షలాది మందికి ఆర్థిక సహాయం చేయుటకు పెన్షన్ విధానాలను అనేక మార్పులు తెచరన్నారు మరియు గతంలో ప్రవేశపెట్టిన 'స్పాజ్ కేటగిరి' విధానాన్ని పునఃప్రారంభించడం ద్వారా పెన్షన్ లబ్ధిదారులు మరణించిన నెక్స్ మంత్ అర్హత ఉంటే వెంటనే వారి కుటంబం సభ్యలకు గత నెలలోనే ఆర్థిక భరోసా కల్పించడం అనేది ఎ రాష్ట్రంలో లేని విధానం మన రాష్ట్రంలో ఉందని ఆ ఘనత మన సీఎం నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని వివరించారు. కుటమిప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ధాన్యం కనుగొలు బకాయలు 1600 కోట్లు చెల్లించటంతో పాటు 24 గంటల్లో నిధులు జమ, 800 కోట్లు ఫీజు రాయితీ జమ, వాట్సప్ ద్వారా 161 సేవలు కల్పించటం జరుగుతుందని,సమర్థవంతమైన నాయకుడికి అధికారం ఇచ్చిన ప్రజల నమ్మకాన్ని వమ్మిచేయకుండా సంక్షేమంతో పాటు రహదారులు నిర్మాణం కి నిధులు మంజూరుతో పాటు అనేక రహదారులు ఇప్పటికే పూర్తిచేయటం జరిందని,ఇతర అభివృధి పనులుతోపాటు నవ్యాంధ్రప్రదేశ్ కు జీవనాడైన పోలవరం, ఇతర ప్రాజెక్టులను, రాజధాని అమరావతిని పరుగులు పెట్టించడమే కాకుండా, రాష్ట్రానికి 6.34 కోట్లు'తో పెట్టుబడులు తో 4,10,125 ఉద్యోగాలు కల్పనకూ అనేక కంపెనీలను నెలకొల్పడనికి 'దావోస్' వేదికగా పెట్టుబడులు వచ్చేయని రానున్న 5 ఏళ్లలో ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో 20 లక్షల ఉద్యోగాల కల్పించి నారా లోకేష్ కళలను నిజం చేయడానికి కృషి జరుగుతుందని, కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటి ప్రారంభం కావడం మిగతా వాటికి కూడా నిధులు సమీకరణ ద్వారా రూపకల్పనకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, గ్రామా/పట్టణాల్లో ఇల్లు స్థలం లేనివారికి 3/2 సెంట్లు స్థలంతో పాటు ఇల్లు నిర్మాణం'కి నిధులు మంజూరు చేయటం జరుగుతుందని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తి'రి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు

## మద్యతరగతికి ఊరట కలిగించే కేంద్ర బడ్జెట్ : అవనాపు విక్రమ్

**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి1, మేజర్ న్యూస్ :** మద్యతరగతి ప్రజలే దేశానికి వెన్నెముక అని ప్రస్తావిస్తూ, మద్యతరగతికి ఊరట కలిగే లా కేంధ్ర బడ్జెట్ ఉందని విజయనగరం జనసేన నాయకులు అవనాపు విక్రమ్ అన్నారు. 12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయం పన్ను నుంచి మినహాయింపును ఇచ్చి వేతన జీవులకు, మద్యతరగతి వారికి ఊరట కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను తీసుకురావడం హర్షించ దగ్గ అంశమని ఆయన అన్నారు. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అని మహాకవి గురజాడ రాతలను,




దేశ ఆర్థిక రాతలతో జతచేసి లోక్ సభ లో బడ్జెట్ ప్రవేశపెడుతున్న సమయంలో మహాకవి గురజాడ వెంకట అప్పారావు గారి కలం నుండి జాలువారిన పద్యాన్ని ప్రస్తావించిన ఆర్థిక మంత్రి నిర్మల సీతారమన్ కి జనసేన నాయకులు అవనాపు విక్రమ్ ధన్యవాదాలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు కు 5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంట్ గా మరో 12,157 కోట్లు , విశాఖ స్టీల్ ప్లాంట్ కు 3,295 కోట్లు, విశాఖ పోర్టుకు 730 కోట్ల రూపాయల నిధులు బడ్జెట్లో కేటాయించడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్య, వైద్య, కార్మిక, కర్షక ప్రాధాన్యతలతో పాటు పారిశ్రామిక, పర్యాటక రంగాల అభివృద్ధికి 2025-26 బడ్జెలో పెద్ద పీట వేయడం గొప్ప అంశమని విక్రమ్ అన్నారు. మొత్తంగా ఈ బడ్జెట్ అన్ని విధాలుగా, అన్ని వర్గాలను అలరించిన బడ్జెట్ గా ఆయన అభివర్ణించారు.

## ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిలుపుదల

### -జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లిప్రతినిధి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** జిల్లాలో శాసన మండలి సభ్యుల ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) నిలుపుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఫిబ్రవరి, 27వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఓట్ల లెక్కింపు కార్యక్రమం మార్చి, 3వ తేదీన జరుగుతుందని, ఎన్నికల ప్రక్రియ మార్చి




8వ తేదీన ముగుస్తుందన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. జిల్లాలో శాసన మండలి సభ్యుల ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మండల కార్యాలయంలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) నిలుపుదల చేయడం జరిగిందని, దీనిని ప్రజలు గమనించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## వికసిత్ భారత్ బడ్జెట్ పై స్పందించిన అనకాపల్లి ఎం.పీ సీఎం రమేష్

**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**



ఇది ప్రజల బడ్జెట్,140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్, నూటికి నూరు శాతం అభివృద్ధి బడ్జెట్ అని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అన్నారు శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి కేంద్రం వరాల జల్లు కురిపించిందని అన్నారు.డబుల్ ఇంజన్ సర్కార్ ఫలితాలు ఎలా ఉంటాయో నేడు ప్రజలు చూస్తున్నారని అన్నారు..2025-26 ఆర్థిక బడ్జెట్?లో కేటాయింపులు మధ్య తరగతి ప్రజల కు అనుకూలంగా జరిగాయని అన్నారు. 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్, నూటికి నూరు శాతం అభివృద్ధి బడ్జెట్ అని ప్రత్యేకంగా కొనియాడారు.12 లక్షల వరకు ఆదాయంపై పూర్తిగా పన్నుమినహాయింపు ప్రకటించడం ద్వారా మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట కల్పించిందని పేర్కొన్నారు.ఈరోజు ప్రకటించిన బడ్జెట్ కంటే ముందుగా గత ఏడు నెలల్లో కేంద్రం నుంచి ఏపీలో వివిధ ప్రాజెక్టులకు వచ్చిన నిధులు గురించి ప్రస్తావిస్తూ అమరావతికి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్?కి రూ.11,440 కోట్లు, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ కి రూ.14 వేల కోట్లు,వెనుకబడిన జిల్లాలకు రూ.1,750 కోట్లు,గ్రీన్ హైడ్రోజన్ హబ్?కు రూ.1.8 లక్షల కోట్లు,పోలవరం ప్రాజెక్టుకు రూ.2800 కోట్లు,పారిశ్రామిక కారిడార్లకు రూ.4936 కోట్లు మరియు బీపీసీఎల్ రిఫైనరీకి రూ.95 వేల కోట్లు కేటాయింపులకు గాను రాష్ట్ర ప్రజలు తరుపున ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజానీకం తరుపున కేంద్ర ప్రభుత్వంకు ధన్యవాదములు తెలియజేస్తునట్లు తెలిపారు.పోలవరం ప్రాజెక్టుకు,విశాఖ పోర్టుకు,జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్?కి నిధులు పెంపు మీద ఆనందం వ్యక్తం చేశారు అదేవిధంగా రాష్ట్ర ఆర్యోగ వ్యవస్థల బలోపేతానికి కొత్తగా కేటాయించండం మరియు పోలవరం ప్రాజెక్టుకు,విశాఖ స్టీల్?కు,విశాఖ పోర్టుకు, రోడ్లు, వంతెనల ప్రాజెక్టులకు ఇలా అత్యధిక కేటాయింపులు పట్ల కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి మరియు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా మొదలైన భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు





**భీమునిపట్నం,ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** భీమిలి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు శనివారం హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. వందేళ్ల చరిత్రకు గుర్తుగా నిర్మించిన పైలాన్ ఆవిష్కరణతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఉత్సవాలకు నాంది ప్రస్తావన చేశారు. అనంతరం జరిగిన సమావేశానికి ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు సహా స్కూల్ లో చదువుకున్న అనేకమంది దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చారు. జార?ండ్ రాష్ట్రంలో ఐజీగా పనిచేస్తున్న పూర్వ విద్యార్థి క్రాంతికుమార్ మాట్లాడుతూ ఏడవ తరగతిలో జిల్లాలో 3 వ ర్యాంకు వచ్చినా ప్రభుత్వ స్కూల్ వైపే మొగ్గు చూపించడానికి ఇదే స్కూల్లో టీచర్ గా పని చేసిన తన తండ్రే కారణమని చెప్పారు. స్వతంత్రంగా ఆలోచించడానికి, ఎదగడానికి ప్రభుత్వ స్కూల్లో విద్యాభ్యాసమే సరైన ఎంపికని అన్నారు. విద్యార్థులకు స్కూల్ అనేది రెండో ఇంటి లాంటిదని తెలిపారు. స్కూల్ అంటే చదువు ఒకటే కాదని, ప్రతి విద్యార్థిది స్కూల్ తో విడదీయలేని అనుబంధమని పేర్కొన్నారు. మరో పూర్వ విద్యార్థి, ఆదాయపు పన్ను శాఖ అదనపు కమిషనర్ మహీధర్ తాను చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు మాట్లాడుతూ భీమిలి హైస్కూల్ ను మోడల్ స్కూల్ గా ప్రకటించాలని, విద్యార్థుల కోసం భీమిలిలోని ఇండోర్ స్టేడియం, అవుట్ డోర్ స్టేడియంలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. శతాబ్ది ఉత్సవాల సావనీర్ ను గంటా శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు పట్నాల జగన్మోహన్ రావును, ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా గంటా సన్మానించారు. పూర్వ విద్యార్థుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మైలపల్లి లక్ష్మణరావు,ఎం. వి.పార్వతీశం, ఎం. షణ్ముఖరావు, పాపయ్యశెట్టి, కె.ఎస్.ఎన్. మూర్తి, కృష్ణమూర్తి, కాళిదాసు, గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రదర్శించిన కూచిపూడి నృత్యం, కోలాటం, తీన్మార్ పూర్వ విద్యార్థులకు ఆకట్టుకున్నాయి.

# ఘనంగా బాడంగి పోలమ్మ గ్రామ దేవత నూతన గుడి ప్రతిష్ట మహోత్సవం



**బాడంగి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**
బాడంగి మండలం ప్రజలు ముఖ్యంగా బాడంగి గ్రామ ప్రజలు ఇలవేల్పు కోరిన కోరికలు తీర్చే కల్ప వల్లి బాడంగి పోలమ్మ గ్రామ దేవత నూతన గుడి ప్రతిష్ట మహోత్సవమును గత నెల 31వ తేదీ నుండి ఈనెల రెండవ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అమ్మ వారి కమిటీ సభ్యులు శనివారం తెలిపారు నూతన బాడంగి పోలమ్మ అమ్మవారి విగ్రహమును శుక్రవారం ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించి శనివారం ఆ విగ్రహమునకు పాలు పెరుగు, గ్రంథం, పళ్ళ రసాలు, కొబ్బరి పానీయాలు, పుష్పాలు, పత్రాలతో పసుపు,కుంకుమ తదితర మధురాలతో పాలాభిషేకాలు చేసారు హెూమం నిర్వహించారు. చివరి రోజు ఆదివారం అమ్మవారిని ప్రతిష్టించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ సందర్భంగా మూడు రోజులు గ్రామ దేవత ఆలయం ఆవరణలో పలు సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# విద్యార్థినులు క్రమశిక్షణతో మెలగాలి

**- నిందితులను కఠినంగా శిక్షిస్తున్నాం - విద్యార్థినులు సంయమనం పాటించాలి - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్**
విద్యార్థినులు క్రమశిక్షణతో మెలగాలని, తమ లక్ష్యాలపై గురి పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జనవరి 30న జరిగిన విద్యార్థినిపై జరిగిన దాడిని గురించి ఎమ్మెల్యే శనివారం ఆరా తీశారు. ఈ సందర్భంగా వార్డెన్‌కు మద్దతుగా విద్యార్థినులు ర్యాలీకి సిద్ధమవుతుండడంతో ఇటువంటి చర్యలకు విద్యార్థినులు పాల్పడవద్దని, సంయమనం పాటించాలని హితవు పలికారు. విద్యార్థినులతో మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానమని, నిందితులపై కఠినచర్యలు తీసుకుంటామని వివరించారు. పోలీసు దర్యాప్తు కొనసాగుతోందని త్వరలోనే నిందితులను పట్టుకుంటారని చెప్పారు. కళాశాల మైదానంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం సరికాదని, నిర్వాహకులపై కూడా చర్యలు తీసుకుంటామని వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ సూర్యచంద్రరావుతో మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం జూనియర్ కళాశాలతో పాటు, ఆరు హాస్టల్స్‌ను పరిశీలించారు. విద్యార్థినులకు రక్షణ కల్పిస్తామని త్వరలోనే కేంద్ర, రాష్ట్ర మంత్రులతో, జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి హాస్టల్ లో ప్రహరీ గోడ నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, కళాశాల సిబ్బంది ఉన్నారు.



# బలహీనవర్గాల సాధికారతకు చంద్రబాబు కట్టుబడి ఉన్నారు

**బాడంగి,ఫిబ్రవరి 1,మేజర్ న్యూస్:**
మండలంలోని లక్ష్మీపురం మధుర గ్రామమైన ఎరుకులపాకుల గ్రామంలో శనివారం ఉదయాన్నే అర్హులైన లబ్ధిదారులందరికీ టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ, గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమాజంలోని బలహీన వర్గాల సాధికారతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారుసమాజంలోని బలహీన వర్గాలు, ముఖ్యంగా వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వితంతువులు, వికలాంగులు, మరియు ఇతరులు గౌరవంతో కూడిన జీవనాన్ని కలిగి ఉండేలా చేయడమే ఈ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం ఈ లక్ష్యాన్ని సాధించడానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను పెంచిందని అంతేకాకుండా యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్నిషాలు కష్టపడుతున్నారని ఆయన అన్నారుఈకార్యక్రమంలో ఆయనతోపాటు గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

**- నాణ్యమైన బంగారాన్ని అందజేయాలి**

**- జి ఎన్ వి జువెలర్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గొండు శంకర్, కింజరాపు వరప్రసాద రావు**

**- రథసప్తమి ఏర్పాట్లకు రూ. 50వేలు అందజేత**




**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్**
ప్రజలకు నాణ్యమైన బంగారాన్ని అందజేసి వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని జిటి రోడ్ లో జిఎన్ వి జ్యువెలర్స్ ను ఎమ్మెల్యే శంకర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలను మించి లోకల్ బ్రాండ్లు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. భవిష్యత్తులో బంగారం వ్యాపారం మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జి ఎన్ వి సంస్థ వ్యాపార రంగంలోనే కాక సేవలోనూ ముందు అందులో ఉందన్నారు. ఈ సందర్భంగా రథసప్తమి వేడుకల నిర్వహణకు 50 వేల రూపాయల చెక్కును జి ఎన్ వి జ్యువెలర్స్ యాజమాన్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జి ఎన్ వి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రథసప్తమి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం,ఫిబ్రవరి,1, మేజర్ న్యూస్:**
రథసప్తమి రాష్ట్ర వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. సూర్య నమస్కారాలు నిర్వహించబోయే 80 అడుగుల రోడ్డు వద్ద ఏర్పాట్లు, అక్కడే పార్కింగ్ ఏర్పాట్లు పై జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఎస్పీ సిహెచ్ వివేకానంద తో చర్చించారు. పలు సూచనలు జారీ చేశారు. నగరంలో మిల్లు జంక్షన్ వద్ద జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులు, పాలకొండ రోడ్డులో జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులను శనివారం పరిశీలించారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరుగనున్న సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లను పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లలో ముఖ్యులు, తదితరులు కూర్చునేందుకు సిటింగ్ ఏర్పాట్లు పై జెసి, ఆర్డీఓలతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో రెవెన్యూ డివిజనల్ అధికారులు కె. సాయి ప్రత్యూష, ఎం. కృష్ణమూర్తి, జిల్లా అధికారులు నగేష్, శ్రీనివాసరావు, త్రినాధ స్వామి, సంప్రదాయం డైరెక్టర్ స్వాతి సోమనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవి మంజూరు సరే..

**పాత వాటిని పూర్తి చేయడం మరిచారా!!?**

**ఉపాధి హామీ అధికారుల తీరు వేరయా!**

**నాలుగేళ్లు పూర్తయినా పూర్తిచేయని కాంపౌండ్ వాల్స్**

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్)**
గుమ్మలక్ష్మీపురం మండలంలో ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది తీరు పట్ల మండల ప్రజలకు ఏమీ అర్థం కావడం లేదు. పాత కాంపౌండ్ వాల్సు నిర్మాణంలో తగిన శ్రద్ధ చూపక పోవడంతో పూర్తికాని కాంపౌండ్ వాల్స్ మొండి గోడలతో చూపర్లకు దర్శనం ఇస్తున్నాయి. నాలుగేళ్లు పూర్తయినప్పటికీ పూర్తికాని కాంపౌండ్ వాల్ నిర్మాణంతో ప్రజలకు, విద్యార్థులకు ఆయా కాంపౌండ్ వాల్ నిర్మాణాలు వింతగా అనిపిస్తున్నాయి అని చెప్పడంలో ఆశ్చర్యం లేదు. వివరాల్లోకి వెళ్తే..... గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో గత నాలుగేళ్ల క్రితం పలు పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ నిర్మాణాలు ఉపాధి హామీ పథకంలో భాగంగా జరిగాయి. అయితే ఒక్కో పాఠశాలకు వాటి చుట్టూ కొలతలు బట్టి ఉపాధి హామీ నిధులు మంజూరు చేయబడ్డాయి. సుమారుగా ఒక్కో పాఠశాలకు 7 లక్షల నుండి 10, 11 లక్షల వరకు కాంపౌండ్ వాల్స్ నిర్మాణాలు చేపట్టబడ్డాయి. అయితే ఒక్కో కాంపౌండ్ వాళ్ళు నిర్మాణానికి నిధులు మాత్రం పూర్తిగా మంజూరు కాకపోవడంతో వాటికి పెయింటింగ్స్, గేట్లు, గేట్లు దగ్గర రాంప్స్ నిర్మాణాలు మాత్రం నేటికీ నోచుకోవడం లేదు. సంబంధిత ఉపాధి హామీ సిబ్బందికి అడిగితే వాటికి మాత్రం నిధులు మంజూరు కాలేదని చెబుతున్నారు. కానీ ప్రస్తుతం మరో కొన్ని పాఠశాలలకు మాత్రం నూతనంగా కాంపౌండ్ వాల్సు నిర్మాణానికి ఉపాధి హామీ సిబ్బంది పనులు చేపడుతున్నారు. ఇప్పటికైనా సరే సంబంధిత ఉపాధి హామీ సిబ్బంది స్పందించి గతంలో నిర్మాణాలు చేపట్టిన పాఠశాలల కాంపౌండ్ వాల్ నిర్మాణాలను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తారని సంబంధిత సర్పంచులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కేంద్ర బడ్జెట్ తో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

**- వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్**

**నరసన్నపేట ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :**
కేంద్ర బడ్జెట్ లో ఎక్కడా ఆంధ్రప్రదేశ్ ప్రస్తావన లేకపోవడం రాష్ట్ర ప్రజలను వంచనకు గురి చేసినట్లేనని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన వేళ శనివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రాల వారీగా విడుదల చేసిన జాబితాలోనూ ఏపీ పేరు ఉందా? అంటే అదీ లేదు. కొత్త ప్రాజెక్టులేవీ ప్రకటించలేదు. సరికదా.. అమరావతి, మెట్రో రైల్.. లాంటి కీలకాంశాల గురించి ప్రస్తావించలేదు. వెనుకబడిన జిల్లాలైన శ్రీకాకుళం లాంటి ప్రాంతాలకు ఈ బడ్జెట్ తో ఒరిగిందేమీ లేదు.. అంటూ విమర్శించారు. టీడీపీకి ప్రస్తుతం 21 మంది ఎంపీలు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం.. చంద్రబాబు మీదే ఆధారపడి నడుస్తోందంటూ టీడీపీ గొప్పలు డప్పులు కొట్టుకుంటోంది. ఇప్పుడు చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? అంటూ కృష్ణ దాస్ ప్రశ్నించారు.



# రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలి




**టెక్కలి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**
విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని టెక్కలి ఎంవీఐ(మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్) సంజీవరావు అన్నారు. శనివారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ రహదారి భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. గోవిందమ్మ, కళాశాల సిబ్బంది ఉన్నారు.

# మహా కుంభమేళాకు ఆర్టీసీ ప్రత్యేక బస్ సర్వీసులు

**టెక్కలి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**
టెక్కలి: ఉత్తరప్రదేశ్ లో జరుగుచున్న మహా కుంభమేళాకు (ప్రయాగ్ రాజ్) టెక్కలి, పలాస డిపోలలో నుండి కొత్త సూపర్ లగ్జరీ బస్సులతో ప్రత్యేక బస్ సర్వీసులను నడుపనున్నట్లు టెక్కలి డిపో మేనేజర్ ఎన్. శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సులు ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రం 03.00 గంటలకు బయలుదేరి నేరుగా ప్రయాగరాజ్ చేరుకొని, అచ్చట దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో త్రివేణి సంగమం, కాశీ విశ్వేశ్వర స్వామి జ్యోతిర్లింగం, కాశీ అన్నపూర్ణ, కాశీ విశాలాక్షి, బుద్ధుడు జ్ఞానోదయం పొందిన మహాభోధి ఆలయం, శ్రీ విష్ణు పాద ఆలయం, శ్రీ మంగళ గౌరీ శక్తిపీఠం, కోణార్క్ సూర్యనారాయణ స్వామి దేవాలయం, పూరి జగన్నాథ స్వామి దేవాలయం, భువనేశ్వర్ లింగరాజు స్వామి దేవాలయం లను దర్శనం చేసుకుని ఏడో రోజు సాయంకాలం టెక్కలి చేరుకోనున్నట్లు తెలిపారు. అల్పాహారం, భోజనం తో కలిపి మనిషి ఒక్కంటికి రాను పోను 9500/రూపాయల గా టిక్కెట్ వసూల్ చేయనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం ఈ ఫోన్ 9959225611,7382923311,7382923507 నంబర్లకు సంప్రదించగలరని కోరారు.



# ఇళ్ల స్థలాల మంజూరు కొరకు ఈనెల 13న కలెక్టరేట్ వద్ద సిపిఐ ధర్నా



**సీతంపేట, ఫిబ్రవరి 1మేజర్ న్యూస్**
పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ వద్ద ఈనెల 13వ తేదీన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మరియు సిపిఐ జిల్లా బాధ్యులు జి. ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి. మన్మథరావు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరుగుతుందని శనివారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్మథరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇల్లు స్థలం పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇల్లు స్థలాలు మంజూరైన గృహాలకు ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిపిఐ నాయకులు ప్రజలు భారీ స్థాయిలో పాల్గొనాలని తెలిపారు.

# వేతనదారులకు పూర్తి వేతనం వచ్చేటట్లు పని కల్పించాలి

**ఎంపీడీవో ఎస్ రామకృష్ణ**

**బాడంగి, ఫిబ్రవరి 1,మేజర్ న్యూస్:**
ప్రభుత్వం నిర్దేశించిన అత్యధికంగా ఒక వ్యక్తికి ఒక రోజుకి 300 రూపాయలు పూర్తి వేతనము వచ్చేటట్లు వేతనదారులందరికీ ఉపాధి హామీ



పథకంలో పని కల్పించాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శనివారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏపీవో విజయలక్ష్మి మరియుఉపాధి హామీ సాంకేతిక సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులుపనులు ను, పల్లె బంగారం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు క్షేత్రస్థాయిలో పనులు నాణ్యత తో కూడి ఉండాలని , వేతనదారులకు ఉపాధి హామీ పని దినాలను ఎక్కువగా ఫారం పాండ్స్ ,ఫిష్ పాండ్స్ , ట్రెంచేస్ కి కేటాయించాలని అలాగే అగ్రియల్లిఎన్డ్ పనులకే ప్రాధాన్యతను ఇవ్వాలని ఆయన సూచించారు.

# నిర్మలమ్మది ప్రజల బడ్జెట్

**- జనసేన నేత గురాన అయ్యాలు**

**విజయనగరం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**
ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని జనసేన నేత గురాన అయ్యాలు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి సముచిత స్థానం కల్పించారన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. జాతీయ సౌభాగ్యానికి ఈ బడ్జెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారు. మధ్య తరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్ ఈ బడ్జెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఉద్యోగ వర్గాలకు రూ. 12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని... ఇది చరిత్రాత్మక నిర్ణయమన్నారు. జలజీవన్ మిషన్ పథకాన్ని పొడిగించి ఏపీకి ప్రయోజనం కల్పించిందన్నారు.



# న్యాయం గెలుస్తుంది

## - ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు క్రిస్ గోపాలకృష్ణన్

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:

న్యాయం ఎప్పటికీ గెలుస్తుందని కర్ణాటక హైకోర్టు దర్యాప్తు విచారణను ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు సేనపతి క్రిస్ గోపాలకృష్ణన్,15 మందిపై బుక్ చేసిన ఎస్సీ/ఎస్టీ కేసులు యథాస్థత స్థితి గమనించాలని అన్నారు.జస్టిస్ ఎస్ ఆర్ కృష్ణ కుమార్ ఆదేశాలు ఇచ్చారన్నారు.మెమోరాండం ఆఫ్ ఫాక్ట్స్‌తో పాటు దాఖలు చేసిన దరఖాస్తులో పేర్కొన్న కారణాలను అంగీకరించడం, ఐఏ. నంబర్.1/2025 అనుమతించబడుతుందన్నారు. దీని ప్రకారం, అనెక్చర్-సిసి యొక్క అసలు/ధృవీకరించబడిన కాపీ యొక్క ఉత్పత్తి ప్రస్తుతానికి పంపిణీ చేయబడుతుంది" అని కోర్టు తెలిపింది.క్రిస్ గోపాలకృష్ణన్ మాట్లాడుతూ"నేను ఎప్పుడూ న్యాయంగా, ప్రతి ఒక్కరినీ వారి నేపథ్యంతో సంబంధం లేకుండా గౌరవంగా చూస్తాను. నాపై తప్పుడు ఆరోపణలు చేయడానికి అట్టడుగు వర్గాలను రక్షించడానికి ఉద్దేశించిన చట్టం దుర్వినియోగం చేయబడిందని నేను తీవ్రంగా బాధపడ్డానన్నారు.నేను 2022 నుండి కౌన్సిల్ ఛైర్మన్‌గా ఐఐ ఎస్సి తో సంబంధం కలిగి ఉన్నాను, అయితే ఆరోపించిన సంఘటనలు 2014 నాటివి. ఐఐ ఎస్సి సరసమైన, పారదర్శక పరిశోధనల కోసం స్పష్టమైన విధానాలను కలిగి ఉంది, ఇవి ఎగ్జిక్యూటివ్ మేనేజ్‌మెంట్ పరిధిలో ఉన్నాయి. నిన్న, కర్ణాటక యొక్క హైకోర్టు నాకు, ఇతరులపై ఎస్సీ/ఎస్టీ (అట్రాక్స్ నివారణ) చట్టం ప్రకారం తదుపరి చర్యలు కొనసాగుతూనే ఉన్నారు. ఈ విషయం కోర్టుల ముందు ఉన్నందున, తాను ను మరింత వ్యా ఖ్యానించను. న్యాయవ్యవస్థపై నాకు పూర్తి విశ్వాసం ఉంది న్యాయం ప్రబలంగా ఉంటుందని నమ్మకం అన్నారు.

# వీడివికెలు సేవా కార్యక్రమంలో ఆదర్శనీయం

## పీఓ యశ్వంత్‌కుమార్ రెడ్డి




సీతంపేట ఫిబ్రవరి 1మేజర్ న్యూస్

ఆర్ట్స్ సంస్థ సౌజన్యంతో పెదరామలో ఉన్న మన్యం సహజ వీడివికే సభ్యులు శ్రీకాకుళంలో జరగనున్న రథసప్తమి మహోత్సవ వేడుకలకు పదివేల రాగి లడ్డూలు మరియు పులిహోర పొట్లాలను తయారు చేసి ప్రసాదంగా ఇస్తున్నారు. వీటికి సంబంధించిన వాహనాన్ని ఐటిడిఏ పిఓ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి జెండా ఊపి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలోని వీడీవికే సభ్యులు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ డైరెక్టర్ సన్యాసిరావు, ఆర్ట్స్ ప్రతినిధులు శంకర్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను వేగవంతం చేయాలి

## ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



సీతంపేట ఫిబ్రవరి 1మేజర్ న్యూస్

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గిరిజన గ్రామాల్లో చేపడుతున్న రోడ్డు పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం కింద మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శించరాదని అన్నారు. అదే విధంగా పనుల్లో నాణ్యత లోపించకూడదని అన్నారు. పనుల ప్రారంభానికి ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే పరిష్కరించుకొని పనులు ప్రారంభించాలని సూచించారు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి మంజూరైన అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ రమాదేవి, పంచాయతీరాజ్ ఈఈ రవి, డీఈలు సింహాచలం, రాధారాణి, లోకనాథం మరియు ఏఈలు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసిన శ్రీరామా చారిటబుల్ ట్రస్ట్

లక్కవరపుకోట, ఫిబ్రవరి 1మేజర్ న్యూస్

లక్కవరపుకోట మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్. గంగుబూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ఉదయం బూట్లు పంపిణీ చేసింది. ఆ సంస్థ అధ్యక్షులు డాక్టర్ తెన్నేటి సుబ్బారావు, సెట్లర్ వడ్లమీని శేషావతారం, వ్యవస్థాపకులు, కోశాధికారి వేదుల సోమేశ్వరరావు ఆధ్వర్యంలో, సంస్థ




ప్రధాన కార్యదర్శి వేదుల మధురవాణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదకు 100 మంది విద్యార్థులకు గాను బూట్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శారద మాట్లాడుతూ శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ గత 20 ఏళ్లుగా జిల్లాలో విద్యార్థుల కోసం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. మధురవాణి మాట్లాడుతూ విశాఖపట్నం విజయనగరం శ్రీకాకుళం జిల్లాల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభాపాటవాలను వెలికి తీసి ప్రోత్సహించాలని లక్ష్యంతో శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ సేవలందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఏటా విద్యార్థులకు పోటీలు నిర్వహించి నగదు, మెమెంటోలు బహుకరించి ప్రోత్సహిస్తున్నామని అలాగే గ్రంథాలయాలకు విద్యాసంస్థలకు విలువైన పుస్తకాల సరఫరా చేస్తున్నామని తెలియజేశారు.

# సీతంపేట వై టి సిఫిబ్రవరి 5న జాబ్ మేళా

సీతంపేట ఫిబ్రవరి 1మేజర్ న్యూస్

సీతంపేట, ఐటిడిఎ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన సీతంపేట వైటీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ ఆపరేటర్, బ్రాంచ్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఉద్యోగాలకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉద్యోగాలకు పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన, 18 నుంచి 35 ఏళ్లలోపు గల యువతీ యువకులు అర్హులన్నారు. ఈ జాబ్ మేళాలో 6 కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. 6 కంపెనీల్లో 400 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు విశాఖపట్నం, గుంటూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.ఆసక్తి గల వారు వివరాలకు 9985210162 , 9154662567, 9515167024 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# గిరిజన సంస్కృతితో పర్యాటక అభివృద్ధి: కలెక్టర్

అరకులోయ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:

గిరిజన సంస్కృతితో కూడిన పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ వెల్లడించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు.జిల్లా కలెక్టర్ తల్లి షణ్ముగవల్లి పేరుతో



మొక్కలు నాటి ఈ ప్రాంగణాన్ని విళుదగల్ అని నామకరణం చేశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రా ఊటీగా పేరొందిన అందచందాల అరకులోయను సందర్శించే దేశ, విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తామన్నారు. గిరిజన సంస్కృతి,సంప్రదాయాలు,ఆచార, వ్యవహారాలకు ఎటువంటి భంగం కలగకుండా పర్యాటక సందర్శిత ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. అరకు పూల బొకేను ప్రకృతి ప్రేమికులకు పరిచయం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు.ఇందులో భాగంగా అరకు పూల బొకేల తయారీలో గిరిజన యువతకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు.బొకేల తయారీలో శిక్షణ ఇచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకుగాను అర్హులైన వారిని ఇప్పటికే ఎంపిక చేసినట్టు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్, పాడేరు సబ్ డిఎఫ్ఓ. ఉమామహేశ్వరి,పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రామం,స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో ఆదేశాలతో మేరకు ఆక్రమణలు తొలగింపు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :

టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి ఆదేశాల మేరకు మండలంలో నౌపడ వైయస్సార్ కాలనీలో ఆక్రమణలను శనివారం రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ సిబ్బంది



తొలగించారు. జెసిపి సహాయంతో తుప్పలన్నిటిని తొలగించి చదును చేశారు. ఇది ప్రభుత్వ భూమి అని బోర్డును ఏర్పాటు చేసి, ఎవరు




ఆక్రమణలు చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మంగులు పంచాయతీ కార్యదర్శి ఉమాపతి , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నేతాజీ వీధి సొగసు చూడతరమా...

## ఇళ్లలో వ్యాపార కార్యకలాపాలు

## గ్రామపంచాయతీ ఆదాయానికి గండి

నరసన్నపేట ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :

నరసన్నపేట పట్టణంలో అత్యంత రద్దీ కలిగిన వీధులలో నేతాజీ వీధి ఒకటి, మార్కెట్ కళాశాల రహదారి తర్వాత, అత్యధిక వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న వీధిగా ఈ వీధికి గుర్తింపు లభించింది. వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న భవనాలు అత్యధికంగా ఉండడం, బ్యాంకులు, ఆసుపత్రులు పాఠశాలలు, పలు వాణిజ్య సంస్థలు ఈ వీధిలో ఉన్నాయి. అయితే వీరికి కనీస అవసరమైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో రోడ్డుపైనే వాహనాలను నిలపడం వల్ల నిరంతరం ట్రాఫిక్ సమస్య పరిపాటిగా మారింది. దీనికి తోడు భవన నిర్మాణదారులు రహదారిపైనే బిల్డింగ్ మెటీరియల్ వేయడంతో వాహన రాకపోకలకు ప్రయాణికులకు,



విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రధాన రహదారి ముఖ ద్వారం నుండి నాయుడు వీధి వరకు ఉన్న నేతాజీ వీధి సిసి రహదారి పూర్తిగా చిద్రమైఉంది. వీధిలో వాణిజ్య సముదాయాలు నిర్వహిస్తూ గ్రామపంచాయతీకి ఇంటి పన్ను మాత్రమే చెల్లిస్తూ ఉండడం గమనార్హం. గృహ అవసరాలకు వినియోగించే విద్యుత్ మీటర్లు వినియోగిస్తూ వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

# వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ సెమీ ఫైనల్‌లో హైదరాబాద్ సూపర్ స్టార్స్

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:

వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ సెమీ ఫైనల్‌లో హైదరాబాద్ సూపర్ స్టార్స్ అడుగు పెట్టింది. ఈ ప్రారంభ ఎడిషన్‌లో చెన్నై సూపర్ చాంప్స్‌తో 2-3 తేడాతో ఓడిపోయినప్పటికీ హైదరాబాద్ సూపర్‌స్టార్స్ సెమీ ఫైనల్‌లో తమ స్థానాన్ని ఖాయం చేసుకుంది. అయితే, ఈ పోటీలో నిలవడానికి చెన్నైకి భారీ ఆధిక్యం అవసరం ఉంది. ఆ ఆధిక్యాన్ని అందుకోలేకపోయింది. దీంతో హైదరాబాద్‌కు సెమీ ఫైనల్స్ లైన్ ఖరారైంది. పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన బెంగళూరు జవాన్స్ సెమీఫైనల్‌లో హైదరాబాద్ సూపర్‌స్టార్స్‌తో పోటీ పడనుంది. మరో సెమీఫైనల్‌లో ముంబై పికిల్ పవర్, పుణే యునైటెడ్ తలపడనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌లు ఫిబ్రవరి 1న జరుగనున్నాయి. చెన్నై సూపర్ ఛాంప్స్ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ సూపర్‌స్టార్స్‌పై 3-2తో నాటకీయ విజయాన్ని సాధించింది. గౌరవప్రదంగా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో రాస్ విటాకర్ 21-17తో పురుషుల సింగిల్స్‌లో విజయం సాధించగా, ఆవా కవాటాయో, మదలినా గ్రిగోరియు 20-17 తేడాతో మహిళల డబుల్స్‌లో గెలిచారు. 2-0తో ముందంజలో ఉన్న హైదరాబాద్ టీమ్ ఒక దశలో క్లీన్ స్వీప్‌కి దగ్గరగా కనిపించింది. చెన్నై సూపర్ ఛాంప్స్ మళ్ళీ గట్టిపోటీ ఇచ్చింది. ఎటియెన్ బ్లాజ్కెవిక్జ్, టానర్ టోమస్సీ 32-5తో పురుషుల డబుల్స్‌లో అద్భుత విజయం సాధించారు. ఆ తర్వాత థాడ్డియా లాక్ 21-15తో మహిళల సింగిల్స్ గెలిచి మ్యాచ్‌ను డిసైడర్‌కు తీసుకెళ్లింది. చివరి మిక్సడ్ డబుల్స్‌లో బ్లాజ్కెవిక్జ్, సారా జేన్ లిమ్ జోడీ 11-10 తేడాతో ఉత్కంఠపూరిత విజయాన్ని నమోదు చేసి చెన్నైకి గెలుపును అందించారు. లీగ్ దశ ముగియడంతో సెమీఫైనల్‌లో హోరాహోరీ పోరుకు సిద్ధమయ్యాయి. అగ్రస్థానంలో ఉన్న బెంగళూరు జవాన్స్ హైదరాబాద్ సూపర్‌స్టార్స్‌తో తలపడనుండగా, ముంబై పికిల్ పవర్, పుణే యునైటెడ్ జట్ల మధ్య మరో ఆసక్తికర పోరు జరగనుంది.

# ఏఐ ఆధారిత ఈ జెడ్ బుకింగ్‌ను పరిచయం చేసిన ఎయిర్ ఇండియా

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:

ప్రపంచ విమానయాన సంస్థ అయిన ఎయిర్ ఇండియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఫీచర్ ఈ జెడ్ బుకింగ్‌ను ప్రారంభించిందని దీని ద్వారా వినియోగదారులు ఏఐ ఏజెంట్‌తో తమ వివరణాత్మక ప్రయాణ ప్రయాణ ప్రణాళికకు టెక్స్ట్ చేయడం లేదా మాట్లాడటం ద్వారా ప్రస్తుతం అందుబాటులో ఉన్న దానికంటే తక్కువ దశల్లో దాని వెబ్‌సైట్‌లో వారి రిజర్వేషన్‌ను పూర్తి చేయవచ్చుని మీడియా ప్రతినిధి తెలిపారు.ప్రస్తుతం ఎయిర్ ఇండియా లాయల్టీ ప్రోగ్రామ్ అయిన మహారాజా క్లబ్ సభ్యులకు ప్రత్యేకంగా అందుబాటులో ఉంది, ఈ ఆవిష్కరణ బహుళ స్క్రీన్‌లను నావిగేట్ చేయాల్సిన అవసరం లేకుండా ఎయిర్ ఇండియా వెబ్‌సైట్ఎయిర్ ఇండియా డాట్ కాం లో తమ టిక్కెట్‌ను బుక్ చేసుకోవడానికి సహాయపడుతుంది.తమ కస్టమర్లకు మెరుగైన మరియు సౌకర్యవంతమైన అనుభవాన్ని అందించడానికి ఎయిర్ ఇండియా చేస్తోన్న ప్రయత్నంలో మరొక ముందడుగు ఈ జెడ్ బుకింగ్."కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి మరియు వారికి సజావుగా, తెలివైన డిజిటల్ ఇంటర్‌ఫేస్‌ను అందించడానికి సాంకేతికతలను అభివృద్ధి చేయాలనే ప్రయత్నంలో, తీసుకువచ్చామని శాస్త్ర ప్రతినిధి చెప్పారు.

# కొట్యాడ బెహరా కాలేజీలో ఫాకల్టీ ఉద్యోగాలకు నేడే ఇంటర్ వ్యూస్

లక్కవరపుకోట, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:

మండలములోని కొట్యాడ గ్రామ కేంద్రంగా నడపబడుతున్న బెహరా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ లో వివిధ టెక్నికల్ నాట్ టెక్నికల్ ఫాకల్టీ ఉద్యోగాల నియామకానికి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు కళాశాల డైరెక్టర్ విజయ బెహరా శనివారం తెలిపారు ముఖ్యముగా పాలి టెక్నిక్ కాలేజీలో మెకానికల్ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్ కోర్సులను విద్యార్థులకి బోధించేందుకు ఇంజనీరింగ్ లో ఎం టెక్ బి టెక్ చేసిన వారు అర్హులని జూనియర్ కాలేజీ లో డిఫెన్స అకాడమీ లో ప్రిన్సిపాల్ అలాగే మేథమేటిక్స్ కెమిస్ట్రీ ఫిజిక్స్ లను బోధించేం దుకు లెక్చరర్స్ కావాల్సి ఉందని




2 ఫిబ్రవరి న కళాశాలలో ఇంటర్ వ్యూస్ని ఉదయం 9 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు ఆసక్తి గల అభ్యర్థులు ఇంటర్ వ్యూ కి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని ఆమె అన్నారు.

# విష్ణు చక్రంలో పూడికతీత పనులు





సంతబొమ్మాళి, ఫిబ్రవరి 1,మేజర్ న్యూస్:

మండలంలో విష్ణుచక్రం గ్రామంలో శనివారం పంచాయతీ సెక్రెటరీ అనిల్ ప్రభాస్ ఆధ్వర్యంలో పూడికతీత పనులు నిర్వహించారు. వీధులు శుభ్రం చేసి, మురుగు కాలువల పూడికతీత పనులు చేపట్టారు. అలాగే కాలువల్లో వీధుల్లో బ్లీచింగ్ చల్లారు. పంచాయతీ సెక్రెటరీ ప్రజలతో మాట్లాడుతూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.

# కన్నుల పండుగగా కుంకుమ పూజలు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 1,మేజర్ న్యూస్ :

మండలంలో నౌపడ గ్రామం లో నూతన భూలోకమ్మ తల్లి ఆలయ ప్రతిష్టలో భాగంగా రెండవ రోజు హోమం కార్యక్రమం, కుంకుమ పూజలు కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామం లోని ప్రజలు పెద్దఎత్తున అమ్మ వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దల్లి రాజు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కోరెడ్ల విజయ గౌరిని గెలిపించండి

కొత్తూరు ఫిబ్రవరి 01(మేజర్ న్యూస్):

ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరిని గెలి పించాలని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దండు ప్రకాశరావు కొత్తూరు మండల ఉపాధ్యాయులను విజ్ఞప్తి చేశారు. కొత్తూరు మండలంలో గల ఉన్నత పాఠశాలలను యుటియఫ్ నేతలు సందర్శించారు.ఎమ్మెల్సీ అభ్యర్థి విజయ గౌరికు మొదట ప్రాధాన్యత వేటువేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండలం లోని కడుము ,కురిగాం , మాతల, నివగాం పాఠశాలలో యుటియఫ్ నేతలు పర్యటించారు.



# హెూమియోపతి వైద్యులుగా నియమితమైన అనుజ్ఞ

**సారవకోట, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**
సారవకోట మండలం చీడిపూడి గ్రామం లో ఉన్న వైద్యశాలకు హెూమియోపతి వైద్యులుగా అనుజ్ఞ నియమితులైనారు హెూమియోపతి



వైద్యసేవలను వినియోగించుకోవాలని ఆమె ప్రజలకు కోరారు గత కొన్ని సంవత్సరంలుగా ఈ పోస్టు ఖాళీగా ఉండేది ప్రస్తుతం ఈ పోస్టును భర్తీ చేశారు.

# కేంద్ర బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్‌కు ఆశాజనకం..

**- టిడిపి పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి చిట్టిబాబు**

**నరసన్నపేట ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :**
కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత లభించిందని, కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ కు ఆశాజనకంగా ఉన్న బడ్జెట్ అని టిడిపి పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు అన్నారు.



ఈ బడ్జెట్లో ప్రత్యక్షంగా వేల కోట్ల రూపాయలు లబ్ధి కలిగిందని, పోలవరం నిర్మాణానికి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ పూర్వ వైభవానికి, ఎయిర్పోర్ట్ నిర్మాణాలకు అధిక ప్రాధాన్యతని ఇచ్చారని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, స్టార్ టాప్ కంపెనీల నిర్వహకులకు కేంద్రం ప్రోత్సహిస్తుందని బడ్జెట్లో పేర్కొనడంపై పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని చిట్టిబాబు అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని కార్యక్రమాన్ని 2028 వరకు కొనసాగించేందుకు బడ్జెట్లో ప్రతిపాదించడం పట్ల ప్రధానమంత్రి మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాంకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రానికి అధిక గుర్తింపు, లబ్ధి చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు చాకచక్యంగా వ్యవహరించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం సహకరించే విధంగా బడ్జెట్లో ప్రతిపాదనలు సిద్ధం చేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే భార్యను పరామర్శించిన రెడ్డి శాంతి



**కొత్తూరు ఫిబ్రవరి 01(మేజర్ న్యూస్)**
మాజీ ఎమ్మెల్యేతోట తులసీ దాసు నాయుడు సతీమణి స్వర్ణమ్మఅనారోగ్యం తో బాధపడుతున్నందున పాతపట్నంమాజీ ఎమ్మెల్యే రెడ్డిశాంతి శనివారం పరామర్శించారు. ఆమె ఆరోగ్యపరిస్థితులను అడిగితెలుసు కొన్నారు. అనారోగ్యం నుండి కోలుకోవాలని అన్నారు. తులసీ దాసు నాయుడు తనయుడు జిల్లా తోట గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నంద కుమార్ తో ఆమె మాట్లాడారు. కుటుంబ యోగ క్షేమాలు అడిగారు.

## రధసప్తమి రోజున పట్టాలమ్మ వారి దేవాలయంలో

# సామూహిక కాత్యాయనీ వ్రతములు శ్రీహరి శర్మ

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :**
ఫిబ్రవరి నెల 4 వతేది మంగళ వారం రోజున రధసప్తమి సందర్భంగా సంగం వీధిలో గల శ్రీ పట్టాలమ్మ వారి దేవాలయంలో సామూహిక శ్రీ కాత్యాయని వ్రతములు నిర్వహించబడును అని వేద పండితులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ తెలిపారు ఈ వ్రతం లో వివాహము య ఆలస్యము అవుతున్న కన్యలు, వివాహం జరిగి అన్యోన్యత లోపం కలిగిన స్త్రీలు, కుజదోషం ,రాహు కేతు దోషములు, సప్తమ రవి సంచార దోషం, ఏలినాటి శని అష్టమ శని వలన దంపతుల మధ్య విరోధం కలుగుతున్న వారు సౌభాగ్య సిద్ధి కోసం ఈ వ్రతం చేయడం శ్రేష్టము.అని కాత్యాయన వ్రతకల్పం చదివి అందులో ఉన్న నియమాలు పాటిస్తూ ప్రతి మంగళవారం పట్టాలమ్మ వారి ఆలయంలో జరుగు పూజలో పాల్గొనవఅలసినదిగా శ్రీ హరి శర్మ భక్తులకు విజ్ఞప్తి చేసారు.

# మెలియాపుట్టిలో ఫ్లెక్సీలను తొలగిస్తున్న అధికారులు

**మెలియాపుట్టి. ఫిబ్రవరి 01. మేజర్ న్యూస్ :**
ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మెలియాపుట్టి మండలంలో అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఉన్న వివిధ రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగిస్తున్నారు. వసుంధర గ్రామములో ఎంపీడీవో పి. నరసింహ ప్రసాద్ పర్యవేక్షణలో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగిస్తున్నారు. మెలియాపుట్టి, చాపర లో వీఆర్వో సోమేశ్వరరావు ,పంచాయతీ కార్యదర్శి సిహెచ్ .అప్పారావు దగ్గరుండి రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను తొలగించారు.. అన్ని గ్రామాలలో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను పంచాయతీ కార్యదర్శులు దగ్గరుండి తొలగించాలని ఎంపీడీవో అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించే అవకాశం లేదన్నారు.






# ప్రతి ఒక్కరికీ కాన్సర్ పై అవగాహన తప్పనిసరి

**- మానవత స్వచ్ఛంద సేవ సంస్థ - గాయత్రీ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన తరగతులు**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్**
కాన్సర్ పై అవగాహన తప్పనిసరని మానవత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్ష్యులు లైన్ పొన్నాడ.రవి కుమార్ శనివారం తెలిపారు. శ్రీకాకుళం గాయత్రి కాలేజ్ఆఫ్ సైన్స్ అండ్ మేనేజిమెంట్ కళాశాలలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థతో కలసి డిపార్ట్మెంట్ అఫ్ కెమిస్ట్రీ అండ్ ఐక్యూఏసి సంయుక్తంగా నిర్వహించిన కాన్సర్ పై అవగాహన కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు మానవత స్వచ్ఛంద సేవ సంస్థ వైద్య విభాగ చైర్పర్సన్ లైన్ డా. పైడి సింధూర మాట్లాడుతూ కాన్సర్ పై అవగాహన అందరికీ అవసరమని, ముఖ్యముగా విద్యార్థి దశ నుండే జాగ్రత్త వహించాలని, బలంగా వుండే ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, మత్తు పదార్ధాలకు దూరంగా ఉండటం చాలా ముఖ్యమని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ప్రతీ ఒక్కరు తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్లను వివరించారు. కాన్సర్ బారిన పడిన రోగులు కాన్సర్ అని తెలియక చివరి స్టేజిలో తెలుసుకోవటంతో ఏమి చెయ్యలేని పరిస్థితులలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. చిన్ననాటి నుండే కాన్సర్ పై అవగాహన చేసుకొని, అందుకు తగ్గ జాగ్రత్తలను పాటిస్తే కాన్సర్ సోకె అవకాశం ఉండదన్నారు. అనంతరం మానవత చైర్మన్ ప్రొఫెసర్ లైన్ డా. విష్ణు మూర్తి, అధ్యక్షులు పొన్నాడ రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాన్ని మానవత సంస్థ ద్వారా అవగాహన కల్పించిన గురజాడ విద్యా సంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు, ప్రిన్సిపాల్ డా. పులఖండం.శ్రీనివాస రావుకి ధన్యవాదాలని, కళాశాల కెమిస్ట్రీ విభాగ డిగ్రీ , పిజి విద్యార్థులకు అవగాహనా కల్పించటం ఆనందంగా ఉందని డా. పైడి సింధూర అందించిన సూచనలు, జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నరు. ఇందులో భాగంగా మానవత సేవ సంస్థ సభ్యులను గాయత్రీ కళాశాల యాజమాన్యం దుశ్శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్




ప్రిన్సిపాల్ కే.వి సత్యన్నారాయణ, కెమిస్ట్రీ విభాగాధిపతి ఎస్.మహేష్ బాబు, ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది, మానవత స్వచ్ఛంద సేవ సంస్థ కోశాధికారి సింగూరు ప్రవీణ్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ఉర్లం.శివతేజ, పొడుగు.చరణ్, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన బాలుడికి రైడ్ సైకిల్ బహుమతి: కలెక్టర్



**అరకులోయ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**
అరకు చలి పండుగ సందర్భంగా నిర్వహించిన సైక్లింగ్ లో పాల్గొని ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న గిరిజన బాలుడికి పాడేరు ఐటీడీఏ ద్వారా రైడ్ సైకిల్ బహుమతిగా ఇవ్వనున్నట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ తెలిపారు.అరకు చలి ఉత్సవ్ వేదికలో జిల్లా కలెక్టర్ శనివారం మాట్లాడుతూ గిరిజన బాలుడు అరకు బ్రాండ్ సైకిల్స్ గా తయారై రాష్ట్ర,జాతీయ స్థాయిలో నిర్వహించే సైక్లింగ్ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. బొర్రా నుంచి స్థానిక ప్రభుత్వం డిగ్రీ కళాశాల మైదానం వరకు సైక్లింగ్ పోటీలు నిర్వహించామన్నారు.గిరిజన ప్రాంతంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన సైకిల్ రైడ్ లో 20 మంది పాల్గొన్నట్టు ఆయన చెప్పారు.

సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న వారిలో మధ్యప్రదేశ్ కు చెందిన ఓపి అగర్వాల్ (66) మొదటి స్థానంలో నిలువగా, అల్లూరి జిల్లా,అరకులోయ మండలం,దండపాడు గ్రామానికి చెందిన పాంగి అజయ్(13) ద్వితీయ స్థానంలో నిలిచినట్టు ఆయన తెలిపారు. విశాఖపట్నం కు చెందిన ప్రియదర్శిని మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారని,ఈ విజేతలను అభినందిస్తూ సైక్లింగ్ లో గెలుపొందిన వారిని సాహస క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.అరకు చలి ఉత్సవాల ముగింపు రోజు సుంకరమెట్ట నుంచి గాలికొండ మలుపు రోడ్డు వరకు ట్రెక్కింగ్ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.అదేవిధంగా ఫోక్ సింగర్ మంగ్లీ సంగీత విభావరి ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ఊహించిన దానికంటే రెట్టింపుగా ప్రజలు పాల్గొంటున్నారని జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాదిహామీ పనులు నాణ్యతతో చేపట్టాలి

**రామభద్రపురం, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :**
ఉపాధి హామీ పథకం పనుల్లో వేతన దారులు నాణ్యత కు పెద్ద పేట వేయాలని ఏపీవో గొలగాని త్రినాధ రావు సూచించారు మండల పరిధిలో నాయుడు వలస గ్రామంలో శనివారం ఎస్సీ ఎస్టీ చన్నకారు రైతులు లో భూములకు గట్లు వేత కార్యక్రమం పరిశీలించారు ఈ సందర్భంగా




ఆయన కూలీలను ఉద్దేశించే మాట్లాడుతూ తు తూ మంత్రంగా పనులు చేపట్టడం వల్ల ఉపయోగం ఉండదని అన్నారు అలాగే కొలతలు పూర్తి చేసి విధంగా వేతనదారులు చర్యలు తీసుకోవాలని అన్నారు కొలతలు పూర్తి కాకపోతే రెండు పూటలు పనులు చేయాలని అన్నారు అనంతరం మస్టర్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# పాతపట్నంలో ఫ్లెక్సీల తొలగింపు





**పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 1:**
ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం పాతపట్నంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను తొలగించడంతో పాటు వైఎస్సార్, ఎర్రంనాయుడు విగ్రహాలకు ముసుగులు వేశారు.

## 2025-26 ఆర్థిక బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత లభించినందుకు

# ఎమ్మెల్యే కోళ్ల హర్షం

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :**
శనివారం నాడు పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-2 బడ్జెట్ లో ఏపీ కి ప్రత్యేక స్తానం లభించడం పై శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి హర్షం వ్యక్తం చేసారు ఈ సారి మధ్య తరగతి వారికి ప్రోత్సాహం కీలక రంగాలకు మద్దతు కలిగించేలా కేంద్రం బడ్జెట్ రూపొందించిందని ఆమె అన్నారు పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు సహా అనేక కేటాయింపులు చేసారని ?అన్నారు ఇప్పటికే గత బడ్జెట్ లో రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధికి కేంద్రం బడ్జెట్ లో నిధులు కేటాయించడం సంతోసంచదగిన విషయంగా ఆమె పేర్కొన్నారు అలాగే ఇవి కాకుండా, విశాఖ స్టీల్ ప్లాంట్?కి, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్, గ్రీన్ హైడ్రోజన్ హబ్?, బీపీసీఎల్ రిఫైనరీ, రైల్వే జోన్ సహా అనేక ప్రాజెక్ట్ లకు ఇప్పటికే చేయూతనిచ్చిందని అన్నారు ఈ బడ్జెట్ వలన ఎఫ్ఎంసీజీ, ఆటోమొబైల్, మరియు రియల్ ఎస్టేట్ వంటి రంగాలకు లబ్ది చేకూరుతుందన్నారు.పాత పన్ను విధానంతో పోల్చితే కొత్త విధానం చాలా సరళంగా ఉందన్నారు.12 లక్షల వరకు పన్ను రాయితీ ఇవ్వడం హర్శించదగిన విషయంగా ఆమె పేర్కొన్నారు పోలవరం రాజధాని నిర్మాణానికి, విశాఖ స్టీల్ ప్లాంట్ కు, విశాఖపట్నం పోర్టు కు ఏపీలో రోడ్లు,వంతెనల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం పట్ల మోడీ ప్రభుత్వ పెద్దలకు కృత్షతలు తెలిపారు.



# చాపర పీహెచ్సీ పరిశీలన

**మెలియాపుట్టి. ఫిబ్రవరి 01. మేజర్ న్యూస్**
చాపరా పిహెచ్సి ని మెలియాపుట్టి ఎంపీడీవో పీ .నరసింహ ప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను, పేషెంట్ల రిజిస్టర్ను పరిశీలించారు. మందుల వివరాలను డాక్టర్ కు అడిగి తెలుసుకున్నారు. రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే చాపర జిల్లా పరిషత్ హై స్కూల్ కు సర్వ శిక్ష అభియాన్ నిధులతో చేపడుతున్న కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయాన్ని సందర్శించారు.ఆయనతోపాటు గ్రామ సర్పంచ్ బోసి రామారావు పంచాయతీ కార్యదర్శి సిహెచ్ అప్పారావు తదితరులు ఉన్నారు.



# శిథిలమైన హెూమియోపతి వైద్యశాలలో సేవలు



**సారవకోట, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**
సారవకోట మండలం చీడిపూడి గ్రామంలో ఉన్న హెూమియోపతి వైద్యశాల శిధిలావస్థకు చేరుకుంది ప్రస్తుతము వైద్యులు సేవలు అందించే గది తలుపులు పాడైపోయినవి అమర్చిన తలుపులు కొంత భాగం బయటకు వచ్చింది ఆ గదిలో వైద్య సేవ నిమిత్తం ఉపయోగించడం లేదు మందులు పంపిణీ చేసే గదిలో వైద్యులు అనుజ్ఞ వైద్య సేవలు అందించి ఆమె మందులు పంపిణీ చేస్తున్నారు సిబ్బంది పోస్టులు భర్తీ చేయక ఈ సేవలు కూడా వైద్యులు అందిస్తున్నారు స్లాబు పెచ్చులు పెచ్చులుగా ఊడిపోయి ఉన్నాయి స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజలు గమనించి తగిన సౌకర్యాలు కోసం స్పందించిచొరవ చూపాలని కొత్త భవనం మంజూరు చేయడం గాని మరమ్మత్తులు చేయించి బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయండి

**ఉపాధ్యాయులకు సూచించిన ఎంఈవోలు**





**నరసన్నపేట ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :**
నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు నడగాం ప్రాథమికోన్నత పాఠశాలను, బొడ్డవానిపేట ప్రాథమిక పాఠశాలను, పేడాడ దాలినాయుడు గడ్డయ్యపేట పాఠశాలను శనివారం తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులను, మధ్యాహ్న పరిశీలించి పలు సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని, నాణ్యమైన విద్య విద్యార్థి భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని, పాఠశాలలలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పరిశీలనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ 55వ యాత్ర ఉత్సవాలు

**సారవకోట, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**
కిన్నెరవాడ గ్రామంలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం 55వ యాత్ర ఉత్సవాలు శనివారం నుండి నాలుగు రోజులు పాటు కొనసాగుతున్నాయి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు కొరపాక సిద్దయ్య స్వామి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు నేడు ఆదివారం



సత్సంగ మహాసభ కార్యక్రమం నిర్వహిస్తున్నారు పల ప్రాంతాల నుండి ఆధ్యాత్మిక గురువులు వచ్చి దైవ ప్ర ప్రవచనాలు ప ప్రసంగిస్తారు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు నాలుగో రోజు గ్రామంలో ఉన్న గ్రామ దేవత చెవిటి అమ్మ తల్లి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు వినోద కార్యక్రమాలు సాంఘిక సాంస్కృతిక నాటక రంగ కళా ప్రదర్శనలు ప్రదర్శిస్తున్నారు గ్రామమంతా విద్యుత్ అలంకరణలు ప్రదర్శిస్తున్నారు కార్యక్రమాలన్నీ సర్పంచు ఆలయ కమిటీ యూత్ సభ్యులు మాజీ సర్పంచ్ గ్రామం పెద్దలు ప్రజలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# రథసప్తమి రాష్ట్ర పండుగ కావడం జిల్లా ప్రజల అదృష్టం

- సామాన్య భక్తులకు దర్శనమయ్యేలా ఏర్పాట్లు - మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు నిర్వహణ
- లక్ష మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లు - రెండు, మూడు తేదీలలో సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్**

దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగ ప్రభుత్వం గుర్తించడం జిల్లా ప్రజల అదృష్టమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. అరసవిల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే శంకర్ విలేకరులతో శనివారం మాట్లాడారు. సామాన్య భక్తులు సైతం స్వామి వారిని సులువుగా దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. గతంలో సుమారు 5 కిలోమీటర్లు నడకదారిలో వెళ్లి స్వామి వారిని దర్శించుకునేందుకు అవస్థలు పడే వారిని, ప్రస్తుతం 500 కమీటర్లు నడిస్తే చాలు దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. కొన్ని వైపులా 200 మీటర్ల నుంచి కూడా స్వామివారిని దర్శించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ ఏడాది సుమారు లక్ష మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఆలయానికి మూడు వైపులా పార్కింగ్ ఏర్పాట్లు చేశామని రూ. 100 టికెట్లు, ఫ్రీ దర్శనం కూడా సులువుగా ఉండేలా చేసామన్నారు. ఒకవైపు 500 రూపాయలు టికెట్లు డోనర్ పాసులు కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. లోపలికి వెళ్లేసరికి ఫ్రీ దర్శనం భక్తులను దృష్టిలో ఉంచుకొని రెండు లైన్లు పెట్టామన్నారు. భక్తుల తాడుకుడిని దృష్టిలో ఉంచుకొని 200 బయో టాయిలెట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో తాగునీటి సదుపాయం,



40వేల మంది భక్తులకు సరిపోయేలా అన్నదాన కార్యక్రమాలు మూడు వైపులా సిద్ధం చేశామన్నారు. ట్రాఫిక్ సైతం ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగరాన్ని సుందరీకరణ చేశామని, రోడ్ల విస్తరణ, ఆక్రమణ తొలగింపు చేసినట్లు వివరించారు. రథసప్తమిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించడం ఎంతో ఆనందంగా ఉందని ఇది ఎప్పుడో జరగాల్సిన ప్రక్రియ అని శంకర్ తెలిపారు. రాష్ట్రంలోనే అతి పురాతనమైన సూర్యనారాయణ స్వామి దైవ క్షేత్రమని, మూడు రోజులపాటు రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 80 అడుగుల రోడ్డులో సామూహిక సూర్య నమస్కారాలు, తొమ్మిది గంటలకు హెలికాప్టర్ రైడ్ ఉంటుందన్నారు. 10 గంటలకు జిల్లా గ్రామీణ క్రీడా పోటీలు, రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. మధ్యాహ్నం అంగరంగ వైభవంగా శోభాయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు. సుమారు రెండున్నర గంటల పాటు సాగే ఈ శోభయాత్ర సికోలి జిల్లా చరిత్రలో గొప్ప అధ్యయంగా నిలిచిపోతుందన్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి సంస్కృత కార్యక్రమాలు, లేజర్ షో ఉంటుందన్నారు. మరుసటి రోజు వాలీబాల్ రాష్ట్ర స్థాయి ఫైనల్ పోటీలు, ఐదు గంటల నుంచి సంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమాలకు జబర్దస్త్ టీం సభ్యులు, గాయని మంగ్లీ పాల్గొంటారని వివరించారు. ఇక్కడ జిల్లాలోని సంప్రదాయ కళలు, కళాకారులకు, సంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వివరించారు. రాత్రి పది గంటల తర్వాత క్రాకర్స్ వెలుగుల్లో చిక్కోలు నగరం వెలిగిపోతుందని చెప్పారు. అనంతరం స్వామివారి దర్శనాలు ఉంటాయని పేర్కొన్నారు. రథసప్తమి పనులు చురుగ్గా సాగుతున్నాయని శనివారం రాత్రి నాటికి అన్ని పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే శంకర్ వివరించారు. స్థానికంగా ఉండే అరసవల్లి వాసులకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు దర్శనం అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## 97% శాతం పైబడి పింఛన్ పంపిణీ పూర్తి

**రామభద్రపురం, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్**

మండలంలో శనివారం 97% పైబడి పింఛన్ పంపిణీ పూర్తిచేసినట్లు మండల అభివృద్ధి అధికారి రత్నం తెలిపారు మండలంలో 22 గ్రామపంచాయతీలో సామాజిక పింఛన్ తో పాటు పిహెచ్సి పెన్షన్లు కూడా పంపిణీ చేసామని తెలిపారు సచివాలయ సిబ్బందితో పాటు ఇతర శాఖలు సిబ్బంది కూడా పింఛన్దారులు ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు ఈ పింఛన్ పంపిణీ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు మండల పరిధిలో గొల్లల పేట గ్రామంలో ఈ పెన్షన్ పంపిణీ లో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ చౌక్కాపు శ్రీరాములునాయుడు పంచాయతీ కార్యదర్శి పార్థసారథి పాల్గొన్నారు.

## పగడ్బందీగా పింఛన్లు పంపిణీ చేయాలి: కలెక్టర్



**అరకులోయ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**

జిల్లాలో పగడ్బందీగా పింఛన్లు పంపిణీ చేయాలని అధికారులను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు.అరకులోయ మండలం,పెదలబుడు మేజర్ పంచాయతీ,ఆర్.డుంబ్రిగుడ గ్రామంలో జిల్లా కలెక్టర్ స్వయంగా గిరిజన లబ్ధిదారులకు శనివారం పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వృద్ధులు, వితంతువులు,వికలాంగులకు ఇంటి వద్దనే పింఛన్లు అందజేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఒకటో తేదీ శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయం కల్లా 78% పింఛన్లు పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,23,361 మంది పింఛన్ల లబ్ధిదారులు ఉన్నారని,వీరికి ప్రభుత్వం పింఛన్ల కింద 51 కోట్ల 74 లక్షల2,500 విడుదల చేసిందని ఆయన వివరించారు.ఇప్పటివరకు లక్ష 15 వేల 342 మంది లబ్ధిదారులకు 48 కోట్ల 25 లక్షల 58వేల రూపాయలు పింఛన్ల కింద పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకుకుటుంబంలో పెద్దదిక్కుగా ఉండే భర్త చనిపోతే ఆ పింఛన్లను మృతుడి భార్యకు అందజేసి ఆదుకునే కార్యక్రమం చేపడుతున్నట్టు ఆయన చెప్పారు.కొన్ని కారణాల వల్ల పింఛన్లు అందుకో లేకపోయిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు మూడో నెలలో పింఛన్లు అందజేస్తామని, లబ్ధిదారులు ఈ విషయంపై చింతించాల్సిన అవసరం లేదని కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి కి ఉత్తమ సేవా పురస్కారం



**సారవకోట, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**

సారవకోట మండలం బద్రి పంచాయితీ కార్యదర్శి జి మురళి సేవలను గుర్తించి ఐటిడిఏ సీతంపేట పిఓ యశ్వంత్ కుమార్ రెడ్డి చేతులమీదుగా గణతంత్ర దినోత్సవం దినమున ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు ఈ ఈ సందర్భంగా ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ ఈఓపిఆర్డి ప్రభాకర్ రావు తోటి పంచాయతీ కార్యదర్శులు స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేశారు చేసిన సేవలు గుర్తింపునిస్తాయన్నారు.

## రెండో రోజు ఉత్సాహంగా చలి పండుగ

**అరకులోయ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**

అరకులోయలో చలి పేరిట నిర్వహిస్తున్న ఉత్సవాలు రెండో రోజు శనివారం ఉత్సాహంగా కొనసాగింది.అట్టహాసంగా శుక్రవారం ప్రారంభమైన అరకు చలి పండుగ కార్యకలాపాల్లో వేలాదిమంది పాల్గొంటున్నారు.ఊహించిన దానికంటే రెట్టింపుగా వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న ప్రజలతో ఉత్సవ్ వేదిక సందడిగా ఉంటోంది.వివిధ రాష్ట్రాల నుంచి అరకులోయకు వచ్చిన ఆదివాసులు, పర్యాటకులు,వ్యాపారులు, విద్యార్థులు పగలు ప్రకృతి అందాలను తిలకిస్తూ, రాత్రుళ్ళు గిరిజన కళాకారుల నృత్య ప్రదర్శనలు,సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బై పోతున్నారు.పద్మాపురం ఉద్యానవన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫ్లవర్ షో,ఉత్సవ్ వేదికలోని ఎగ్జిబిషన్, పలు రకాల వినోద భరితమైన కార్యక్రమాలు వీక్షకులను అల్లరిస్తున్నాయి.సినీ పరిశ్రమకు చెందిన కళాకారులతోపాటు ఆదివాసి కళాకారుల కార్యకలాపాలు చూపర్లను కట్టిపడేస్తున్నాయి. రెండో రోజు గిరిజన కళాకారుల నృత్య ప్రదర్శనలను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్, అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్,పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ కుటుంబ సభ్యులు, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తిలకించి ఆనందించారు.



## కూటమి ప్రభుత్వంలోనే పంచాయతీల అభివృద్ధి..

- జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్.

**నరసన్నపేట ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :**

అధికారం చేపట్టిన నాటి నుండి పంచాయతీ వ్యవస్థలో సమూల ప్రక్షాళన చేపట్టి, గ్రామ స్వరాజ్యాన్ని సాధించే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలోని పంచాయతీరాజ్ శాఖ, రూ. 104.25 కోట్ల వ్యయంతో కొత్తగా 417 గ్రామ పంచాయతీ కార్యాలయాలను, కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటుతో నిర్మాణం చేసేందుకు నిర్ణయం తీసుకుంది. వీటిలో 200 పంచాయతీలు ఇప్పటివరకు పంచాయతీ కార్యాలయాలు లేని షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారు. అలాగే పంచాయతీలలో వేగంగా గ్రామాల్లో సేవలు అందించేలా 1,422 నూతన కంప్యూటర్ల కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ. 46.137 కోట్ల నిధులు విడుదల చేసిన పంచాయతీరాజ్ శాఖ. మిగతా 60% నిధులు ప్రధాని నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గ్రామపంచాయతీల పరిపుష్టతకు కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల పట్ల నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో ఆనందాన్ని వ్యక్తం చేశారు.




## రెల్లివలస పీహెచ్సీ ని ఆకస్మికంగా పరిశీలించిన డిఎం అండ్ హెచ్ ఓ

**పూసపాటిరేగ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:**

మండలంలోని రెల్లివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ ఓ రమణ కుమారి శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఐ ఎల్ ఆర్, డీప్ ఫ్రీజర్ వంటి శీతలీకరణ పరికరాలను పరిశీలించి వాటి వినియోగాన్ని వైద్యాధికారులు భాగ్యరేఖ, రాజ్ కుమార్ లను అడిగి తెలుసుకున్నారు.



అతిసారం కేసులపై ఆరా తీశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను శత శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పీహెచ్సి వైద్య అధికారులకు దిశ నిర్దేశం చేశారు. తస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఫైర్ సేఫ్టీ నీవెక్కడ...?

### బహుళ అంతస్తుల నిర్మాణాలలో కనీస ప్రమాణాలు కరువు.

### ఫైర్ అనుమతులు ఉన్నా.. వాస్తవంగా అవిసున్నా..

**నరసన్నపేట ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట పట్టణంలో బహుళ అంతస్తుల నిర్మాణాల జోరుగా సాగుతున్నాయి. కనీస జాగ్రత్తలు పాటించని భవన నిర్మాణదారులు, భవన నిర్మాణానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయడంలో అధికారుల చేతివాటంతో కనీస మౌలిక వసతులు లేని నిర్మాణాలు శర వేగంగా సాగుతున్నాయి. బహులంతస్తుల నిర్మాణాలు గ్రామపంచాయతీ పరిమితులకు మించి నిర్మిస్తున్నారు. ఈ భవనాలలో కార్యకలాపాల నిర్వహిస్తున్న షాపింగ్ మాల్స్, ఆసుపత్రులు,పాఠశాలలు కళాశాలలు సినిమా థియేటర్లు ఫైర్ సేఫ్టీ పై ఎటువంటి జాగ్రత్తలు పాటించడం లేదు. ఇటీవల శ్రీకాకుళం పట్టణంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లో అగ్ని ప్రమాదానికి ప్రధాన కారణం ఫైర్ సేఫ్టీ నిర్వహణ సరిగా లేకపోవడమేనని ప్రాథమిక నివేదిక. జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారులు ఆ షాపింగ్ మాల్ నిర్మాణాలకు ఫైర్ సేఫ్టీ ఎన్ఓసిని పూర్తిగా రద్దుచేసి నోటీసులు అందజేశారు . అయితే నరసన్నపేటలో అటువంటి ప్రమాదం ఏదైనా సంభవిస్తే పరిస్థితి ఏమిటనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది . ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు కళాశాలలకు బ్యాంకులు నిర్వహణకు ఆస్పత్రి నిర్వహణకు సినిమా థియేటర్లు భవనాలకు ఫైర్ సేఫ్టీ లేకపోయినా ఉన్నట్లు భావించవలసి వలసిందే!. ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు మంజూరు చేసిన ఫైర్ అగ్నిమాపక



అధికారులు వీటిని పరిశీలించి మంజూరు చేశారా? అనేది ప్రశ్నార్థకం .. బహులాంతస్తుల చుట్టూ ఫైర్ ఇంజన్ తిరిగేలా నిర్మాణాలు చేపట్టాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఆదేశాలు పట్టణంలో ఎక్కడ అమలు కావడం లేదు. వేలాదిమంది విద్యార్థులు, కొనుగోలుదారులతో నిండి ఉన్న భవనాలు అనుకోని సంఘటన జరిగితే పరిస్థితి ఏంటన్నది ఊహకందని ప్రశ్న.. అగ్నిమాపక శాఖ అధికారులు తక్షణమే ఇటువంటి భవనాలపై చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## చిన్నారులకు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలి

### అగనంపూడి కె.ఎస్.ఎన్.రెడ్డి నగర్లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, ఫిబ్రవరి ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్**

చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గాజువాక మండలం అగనంపూడి కె.ఎస్.ఎన్. రెడ్డి నగర్ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం ఉదయం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహార ప్యాకెట్లు, పాలు, గుడ్లను పరిశీలించారు. పిల్లల హాజరు శాతాన్ని, ఉద్యోగుల హాజరు పట్టీలను పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. క్రమం తప్పకుండా చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ అక్కడి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కుశల ప్రశ్నలు వేశారు. ఆయన వెంట స్థానిక జడ్పీ, ప్రశాంతినగర్ సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పథకం ప్రకారమే చంద్రయ్య హత్య

-వివాహేతర సంబంధమే హత్యకు కారణం -10 మందిపై కేసు నమోదు -వివరాలు వెల్లడించిన డీఎస్పీ సిహెచ్ వివేకానంద

**ఆమదాలవలస, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్**

పథకం ప్రకారమే గురుగుబెల్లి చంద్రయ్యను హత్య చేశారని డీఎస్పీ సిహెచ్ వివేకానంద తెలియజేశారు. ఆమదావలస పట్టణ పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆమదాలవలస మండలం బొబ్బిలిపేట గ్రామానికి చెందిన గురుగుబెల్లి చంద్రయ్య హత్య కేసులో భార్య ప్రధాన సూత్రధారిగా దర్యాప్తులో తేలినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ హత్య కేసులో సూత్రధారులైన చంద్రయ్య భార్య ఈశ్వరమ్మ, చింతాడ బాలమురళీకృష్ణ, వంశీ, గణేష్, చరణ్ తేజ, ప్రవీణ్, శ్రీ వర్ధన్, ఉమామహేశ్వరరావు కృష్ణ, అరవిందును అదుపులో తీసుకొని విచారించగా బాలమురళీకృష్ణ తన స్నేహితులతో కలిసి పథకం ప్రకారమే 25వ తేదీ శనివారం రాత్రి ఆరున్నర, ఏడున్నర గంటల మధ్య ప్రాంతంలో బొబ్బిలిపేట నుండి ఆమదాలవలస వెళ్ళు రోడ్డు జగ్గువాని చెరువు వద్ద మాటువేసి కర్రలతో చంద్రయ్యను కొట్టి చంపినట్లు ఒప్పుకున్నారని డీఎస్పీ వివరించారు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం హత్య జరగటానికి ముందు రెండు రోజులు రెక్కి నిర్వహించారని తెలిపారు. దాబాల్లో మద్యం, బిర్యానీలు ఇచ్చి తన స్నేహితులను బాలమురళీకృష్ణ హత్యకు ప్రేరేపించాడని తెలిపారు. జగ్గువాని చెరువు వద్ద మొదటిరోజు హత మార్చేందుకు యత్నించగా ఆ మార్గంలో కొంతమంది ప్రయాణికులు రావడంతో ప్రయత్నాన్ని విరమించుకున్నట్లు వివరించారు. 25వ తేదీ శనివారం కళాశాల నుండి వచ్చే కుమార్తెను తీసుకువచ్చేందుకు చంద్రయ్య బయలుదేరారు. ఈ



సమాచారాన్ని భార్య బాలమురళీకి చేరవేసింది. ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం హంతకులు స్కూటీపై వెళ్తున్న చంద్రయ్యను తలపై బీరు బాటిల్ తో గాయపరిచారు. దీంతో స్కూటీ స్కిడ్ అయిన ఆనవాళ్లు గుర్తించారు. అక్కడి నుండి చంద్రయ్య తప్పించుకుని పరిగెత్తే సమయంలో ప్లాస్టిక్ గోనెసంచితో తలకు చుట్టి పక్కనే ఉన్న చెరువు గట్టు వద్దకు లాక్కుపోయారు. అదే సమయంలో ఒకే చోటుకు చేరుకున్న అందరూ కర్రలతో అతి కిరాతకంగా మోది చనిపోయారని తెలిసిన తర్వాత నిర్ధారించుకున్న తర్వాత ఆమె ప్రియుడు ఈశ్వరమ్మకు బంగారం చంపేసాం అంటూ సందేశాన్ని పంపారు. కేవలం వివాహేతర సంబంధం కారణంగానే బాలమురళి తన సన్నిహితులకు హతమార్చిన తర్వాత కొంత మొత్తంలో సుఫారీ అందజేస్తామని వారితో బేరం కుదుర్చుకొని హతమార్చినట్లు తెలిపారు. గత కొంతకాలంగా చంద్రయ్య భార్య ఈశ్వరమ్మ, బాలమురళీకృష్ణ వీరి ఇరువురి మధ్య వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుసుకున్న భర్త చంద్రయ్య ఆమెను కట్టడి చేశారని, దీంతో వీరు ప్రత్యేక ఫోన్ ద్వారా సంభాషణ చేస్తూ హత్యకు పథకం పన్నినట్లు తెలుస్తుంది. భర్తపై బాలమురళితో తనకు బకాయి పడ్డ నాలుగు లక్షల కోసం ప్రైవేట్ కేసు కూడా నమోదు చేశారు. వారి మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీల కారణంగా ఆమెతో సన్నిహితమై శారీరక సంబంధాన్ని పెంచుకున్నట్లు ధ్రువీకరించారు. హత్య సమయంలో నిందితులు ఒక మోటార్ బైకు, రెండు స్కూటీలు, ఒక కారు వినియోగించినట్లు పోలీసులు గుర్తించి వాటిని కూడా సీజ్ చేశారు. అలాగే హత్య సమయంలో వారికి ఖర్చు చేసిన మొత్తాన్ని బ్యాంకు లావాదేవీలు పరిశీలించి వాటిని కూడా సీజ్ చేశారు. ఈ హత్య కేసులో వినియోగించిన కర్రలు సామాగ్రిని పోలీసులు సీజ్ చేశారు. సిఐ సత్యనారాయణ ఎస్సైలు బాలరాజు, హైమావతి, ప్రవల్లిక, పోలీస్ సిబ్బంది అత్యంత చాకచక్యంగా కేసును దర్యాప్తు నిర్వహించి నిందితులను గుర్తించినందుకు అభినందనలు తెలియజేశారు. నిందితులను ఆముదాలవలస కోర్టులో హాజరు పరిచినట్లు వివరించారు.